నిగమ - ఆగమ సహిత
వేద విజ్ఞాన సర్వస్వము





వేదశాస్త్ర రహస్యోద్ఘాటక
విద్యావాచస్పతి, సమీక్షా చక్రవర్తి

పండిత మధుసూదన ఓఝా

(1866 - 1939)

భారతీయ వేద సంస్కృతీ - వైభవములకు సంబంధించిన పం. మధుసూదన ఓఝా వారి వేద విజ్ఞాన గ్రంథములలోని విషయముల సంక్షిప్త వివరణ

పం. మధుసూదన ఓఝా గారు (విద్యావాచస్పతి – వేద శాస్త్ర రహస్యోద్ఘాటక, సమిక్షా చక్రవర్తీ, జయపుర ఆస్థాన పండితులు) తమ వేద గ్రంథముల రచనను ప్రధానముగా నిగమ; ఆగమ అను రెండు విభాగములు గావించిరి. నిగమము (సూర్యవిద్య)కు సంబంధించి (i) బ్రహ్మవిజ్ఞాన్; (ii) యజ్ఞవిజ్ఞాన్; (iii) పురాణ సమిక్షా; (iv) ప్రకీర్ణక అను నాలుగు ఉప విభాగములు గావించిరి. ఆగమ (పృథివీ) విద్యకు సంబంధించి 120 గ్రంథములు రచించిరి. ఇందు నిగమములో బ్రహ్మ విజ్ఞాన ఉప విభాగమందు దివ్య విభూతికి చెందిన గ్రంథము జగద్గురు వైభవము.

నిగమ రహస్య

(1)

:: బ్రహ్మా విజ్ఞానము ::

(1) దివ్య విభూతి

1. జగద్గురు వైభవము :- ఈ గ్రంథము నందు పదిహేను వేల (15000) సంవత్సరముల పూర్వము లేదా ముందు నాటి మానవ జాతి యొక్కయు, వైదిక బ్రహ్మ యొక్క ఐతిహాసిక మరియు వైజ్ఞానిక రెండు విధముల వర్ణన కలదు. బ్రహ్మ ఎవరు? ఎక్కడ ఉండెను? ఎప్పుడు ఉండెను? ఇత్యాది విషయముల సవిస్తార వివేచన కలదు. ధృవ స్థానము నియతమయినది. అనగా అచలమయినది. కాని, ఆస్థానముపై నక్షత్రము మారుతూ ఉంటుంది. దానిని బట్టియే ఐతిహాసిక సమయము యొక్క సరియైన నిశ్చయము అగుచుండును అనునది చాలా చక్కగా వివరించబడినది. ప్రకరణాగతముగ పురాణముల

ఉత్పత్తి కూడా తెలుపబడినది. ఎన్నో ప్రాచీన ఐతిహాసిక మరియు భౌగోళిక విషయముల అపూర్వ గ్రంథము.

జగద్గురు శబ్దముచే మహా మహిమ మనుష్య రూప బ్రహ్మ యొక్క నిర్దేశము అయినది. ఆ బ్రహ్మ అగ్ని యొక్క అవతార రూపేణ గ్రంథము నందు వర్ణింపబడినది. పండిత మధుసూదన ఓఝా వారి సిద్ధాంతానుసారము దేవలోకము యొక్క సీమా (హద్దు) పృథివి పై ప్రాంగ్మేరు (పామేరు) వరకు కలదు. జగద్గురు వైభవ మూల నాయకులయిన ఆ సమయమునకు చెందిన బ్రహ్మ యనబడువాని నివాసస్థానము పామేరు సమీప స్థానము 'పుష్కర్' అనబడినది. దీనిని ప్రస్తుతము 'బలఖ్ బుఖారా' అందురు. జగద్గురు వైభవము బ్రహ్మ యొక్క జీవనమునకు చెందిన గ్రంథము. ఆ సమయమున ఇంద్ర నామముచే ప్రసిద్ధి చెంది ఉన్న వారు 'వైకుంఠ ఇంద్రుడు' అయి ఉండిరి. ఆ ఇంద్రుని తరపున భారతదేశమును శాసించునది అగ్ని. ఇంద్రుని ప్రతినిధిగా వ్యవహరించు చుండెను. ఇంద్రుడు, అగ్ని మొదలగు వారికి గల పరస్పర సంబంధము ఏమి? అన్నది పం. మధుసూదన ఓఝా గారు బ్రహ్మ విజ్ఞానాది గ్రంథము లందు స్పష్టముగా నిరూపించిరి. ఇదియే వేదము యొక్క ముఖ్య రహస్యము అయి ఉన్నది. బ్రహ్మ విష్ణువు యొక్క నాభి నుండి వెలువడే కమలము నుండి ఉత్పన్నము చెందెను. ఈ దృశ్యము ఇప్పటికి కూడా ఆకాశము నందు ప్రత్యక్షముగ దర్శించుటకు అవకాశము కలదు ధృవ అనబడు 13,000 సం॥ముల పూర్వము నక్షత్రము లందు కనపబడే స్థితి ననుసరించి, దాని పేరు బ్రహ్మ అయి ఉన్నది. దానిని ప్రస్తుతము 'A lyra' లేదా Vega (అభిజిత్) తారా అందురు. అదియే బ్రహ్మ మరియు హంస యొక్క తారగా ఏదయితే చెప్పబడుచున్నదో అదియే బ్రహ్మ యొక్క వాహనము 'హంస'గా పురాణము లందు ప్రసిద్ధి చెంది యున్నది. ధృవ స్థానములో హంస వాహన బ్రహ్మ విరాజమానమయి ఉండిన సమయము ప్రస్తుత జ్యోతిష గణితము ననుసరించి 13,000 సం॥ములు గడచి పోయినవి. సరిగా అదే సమయమున మనుష్య దేహధారీ ఒక బ్రహ్మ నామక పురుషుడు ప్రాఙ్మేరు (పామీరు) సమీపమున గల నేపాలు ఖాట్మాండ్ 'కాంతిపుర' నామక

నగరమందు విరాజమానమయి ఉండెను. ఈ బ్రహ్మాజీ సమయమున మానవ జాతి 'యామ' నామముతో ప్రసిద్ధి చెందినది. ఈ బ్రహ్మాజీ సమయమునందు ఈ జాతి 'మణిజా' నామముతో ప్రసిద్ధి గాంచినది. ఇది నాలుగు వర్ణములలో సాధ్య (బ్రాహ్మణ), మహారాజిక (క్షత్రియ), అభాస్వర (వైశ్య), తుషిత (శూద్ర) విభక్తమయినది.

దేవతలకు రాజు (అధిపతి) ఇంద్రుడు. వీరు పదునాల్గురు (14) కలరు. అందరి కన్నా ప్రథమముగా ఇంద్ర సింహాసనముపై కూర్చొన్న ఇంద్రుని నామము 'ధర్మము' రెండవది ధ్రుఘన, మూడవది సర్వాహరి, నాల్గు ముష్కవాన్, అయిదు 'వరూ', ఆరు 'స్వత్‌రూ' మరియు ఏడవ నామము వైకుంఠ, ఇంద్రుడు, బ్రహ్మాజీ సమయము నందు విరాజమానమయి ఉన్నది. ఋగ్వేదాది గ్రంథముల సంగ్రహము ఈ సమయమునందే జరిగినది. ఏ సమయమున బ్రహ్మ యొక్క తారా అభిజిత్ (A lyra – Vega) ధృవ స్థానముపై కలదో, ఆ సమయమునందు బ్రహ్మ యొక్క ఇచ్ఛానుసారము వేదముల యొక్క సంకలనము జరిగినది. అదియే ఈ జగద్గురు బ్రహ్మకు చెందిన వైభవము యొక్క వర్ణన ఈ గ్రంథము నందు కలదు.

అధ్యాత్మిక, ఆది దైవిక, ఆది భౌతిక ఈ ప్రకారముగ ఈశ్వరుని సృష్టి మూడు విధములుగ కలదు. ఈ వేద సంకలనము ఆది భౌతిక బ్రహ్మ సమయమునకు చెందినది. ఆది దైవిక, అధ్యాత్మిక వేదము అపౌరుషేయమయి ఉన్నది. అనాది అయినది. ఆ విషయముల పర్యాలోచన ఋషులు, మహర్షులు తమ సమయ మందు గావించిరి. ఈ కారణముచే ఈ గ్రంథముల సంకలన కర్త ఋషి మహర్షి అవశ్యము అయి ఉండిరి. కాని, ఏ అపౌరుషేయ విషయముల వర్ణన ఇందు ప్రాప్తించు చున్నదో, ఈ కారణముగ ఆయన కూడ అపౌరుషేయ అనబడుదురు. పౌరుషేయ, అపౌరుషేయముల నిర్ణయము ఈ గ్రంథము నందు చాలా చక్కగా గావించబడినది. శ్రీ జగద్గురు వైభవ గ్రంథము చదువుట యందు పం. మధుసూదన ఓఝా గారిచే లిఖించబడిన 'ఇంద్ర విజయము' గ్రంథము ఎంతో ఉపయోగకరమయినది.

పౌరాణిక సృష్టి ప్రసంగము :– బ్రహ్మ తనతో సమానమయిన విద్వాంసులు సనందన, సనక మరియు సనాతన అను వారిని మానస సంకల్ప మాత్రముచే ఉత్పన్నము గావించెను. వారు ఏ ప్రకారమయిన ప్రజాసృష్టిని చేయకుండానే ప్రతిసర్గ రూప మోక్ష భావము నందు స్థితులై యుండిరి. ఆకాశము మాదిరిగ శూన్య భావమందు సర్వత్ర విచరణశీలురై వ్యాపించి ఉండిరి. వీరు ఈవిధముగ వ్యతీతులయిన మీదట (తదుపరి) బ్రహ్మ మరల స్థానాభిమాని సృష్టి సాధక మానవులను ఉత్పన్నము గావించెను. స్థానాభిమానుల పేరు, స్థానాభిమాని శబ్ధము యొక్క తాత్పర్యము సీమాభావమును (సీమాభావమే) నిత్య సత్యమని భావించువారు. ఏవిధముగ ఆప (జలము), భూమి, వాయువు, అంతరిక్షము, దిశలు ఇవి అన్నియూ స్థానాభిమాని అయి ఉన్నవో మరియు విశేష స్థల రూపము నందే స్మరణ గావించబడుచున్నదో ఆవిధముగ (వాయు పురాణం 1 పాదము, 6 అధ్యాయము).

పైన పేర్కొనబడిన స్థానాభిమానుల వలన కూడ సృష్టి క్రమము ఎప్పుడయితే ముందుకు వృద్ధి చెందక ఆగిపోవుచున్నదో అప్పుడు, ఇచ్ఛుక (ఇఛ్ఛను : కోరికను) కలిగిన బ్రహ్మ తన ముఖము నుండి కొన్ని వేల మంది మిధున (స్త్రీ, పురుష జంటలను) ఉత్పన్నము గావించెను. అప్పటి నుండి ఆరంభమయి ఈ కల్పము నందు మిధునముచే ఉత్పత్తి క్రమము చెప్పబడుచున్నది. ముఖము నుండి ఉత్పన్నము చెందుటచే అది ముఖ్య సర్గముగ చెప్పబడుచున్నది.

ఏది శబ్ద – స్పర్శ – రూప – రస – గంధాది శుద్ధమై తమ తమ స్వరూపము నందు యుండుచున్నదో, పరస్పరము సమ్మిశ్రితము కాదో, ప్రత్యేకము విడిగ పంచ రూపము నందు తనకు తానే తన పరిచాయక రూప లక్షణ నిర్మితమయి ఉంటున్నదో, అది ప్రధమ సృష్టి యగుచున్నది. ఇదియే మానసీ సృష్టి అనబడుచున్నది.

తదనంతరము గంధర్వులతో ప్రారంభమయి పిశాచ యోని పర్యంతము మైధునీ సృష్టి అగుచున్నది. ఈ సృష్టికి చెందిన మధ్యగత బ్రాహ్మణాది మనుష్యులు, పశు, పక్షీ,

స్థావర (వృక్షలతాది) మరియు సరీ సృపములు (నేలపై ప్రాకునవి) జంతువులు సహితము మొత్తము సృష్టి అయినది.

కామనల యొక్క సమస్త ఆవిర్భావము ఎక్కడ నుండి జరుగుచున్నదో, అది (అక్కడ) అవ్యయ పురుషుని వికసిత రూపము కలదు. ఆ అవ్యయుడు సంపూర్ణ విశ్వమునకు మూల ఆత్మయై యుండెను.

అతి సూక్ష్మ పరమాణు అవస్థా ఏకాకీ అవస్థమై ఉన్నది. త్రస రేణు రూపము విశేష అవస్థా. అది భూతములను (జీవులను) భాసింపజేయు అవస్థ. త్రసరేణువును యంత్ర సహాయము లేనిదే కంటితో చూడలేము.

కుమారాగ్ని – చిత్రాగ్ని – పాశుకాగ్ని సహిత దశాక్షర విరాట్ సృష్టి :– సర్వ ప్రథమ అగ్ని కుమారాగ్నియే అయి ఉన్నది. దీని నుండియే అష్టమూర్తి, చిత్రాగ్ని యొక్క ఉత్పత్తి జరిగినది. అయిదు పాశములతో బంధింపబడియున్న పశుభావాపన్న జీవులందు ప్రవిష్టమయి, ఏ పాశుకాగ్ని కలదో దాని పేరు వైశ్వానరమయి ఉన్నది. ఈ ప్రకారము ఎనిమిది చిత్రాగ్నికి చెందిన రూపములు, తొమ్మిదవ కుమారాగ్ని, వీనితో కలిసి దశమ వైశ్వానరాగ్ని మొత్తము విరాట్ రూపము అయి ఉన్నది. వీని యందు ఒక కుమారాగ్ని ఎనిమిది చిత్రాగ్నులు, ఒక పాశుకాగ్ని, ఈవిధముగ దశాక్షర విరాట్ సృష్టి అగుచున్నది.

బ్రహ్మ వితాన రూప పంచమ ధర్మ సృష్టి :– ఆచరణము నందు ధారణ గావించబడి ఉన్న ధర్మము స్వరూప సత్తా యొక్క సంరక్షణము చేయుచుండును.

నాలుగు వీర్యములను (ధర్మములను) నియంత్రించు చతుర్వర్ణత :– బ్రహ్మణత్వము జ్ఞానమయము, స్వతః స్వస్థచిత్తము సౌమ్యము; శాంత ఆనందములు దాని యందు సదా ఉదితమయి యుండుచుండును. క్షత్ర వీర్యము క్రియాశీలత, ఉత్సాహమయ, సమృద్ధి రూప ఆనందమును ఉదయింపజేయు స్వరూపము కలదై యున్నది. శ్రీ అనగా లక్ష్మీమయ వీర్యముతో పరిపూర్ణమయినది వైశ్య వీర్యము.

శాంత బ్రహ్మ వీర్యము విశ్వమునకు హితకారకమయినది. బ్రాహ్మణునితో పాటు అయిదుగురు దేవతలు నివసించు చుందురు. వారు అగ్ని, సోమ, సవితా, బృహస్పతి మరియు సరస్వతి.

ఏ దేవత అందరు దేవతల కంటె శ్రేష్ఠమయి సర్వోపరి విరాజమానమయి ఉన్నదో మరియు ఏ దేవత కర్మరతమయి ఉన్న బ్రహ్మకు ముందు ఇరువురు (2) నడుచు చుందురో అనగా బ్రహ్మ యొక్క శాసనమునందు ఉండుచుందురో, ఆ దేవతలు లేకుండా విశ్వము నందు ఏ ధామము ప్రకాశించదు. కాని, స్థూల భావము నందు ఆ దేవగణము ద్యులోకమునందు గాని మరియు ఈ పార్థివ సంసారము నందు గాని యుండరు. పరోక్షభావమే దేవతల యొక్క లక్షణమయి ఉన్నది. గోపథ శృతి వచనానుసారము బ్రహ్మ యొక్క జన్మ పుష్కర పురము నందు అయినది. ఆ పుష్కరము జంబూనదీ సమీపమున కలదు. దానిని విధర్మిలు 'బుఖారా' అను పేరును ఇచ్చిరి. పుష్కర శబ్దము యొక్క అర్థము అసురుల పురములను విదీర్ణము గావించునది అని తెల్పబడినది. ఆద్య బ్రహ్మ (మొదటి బ్రహ్మ) యొక్క జన్మ మరియు గృహము (నివాసము) కూడ పుష్కర మందే నిర్దేశింపబడినది. ఆయన సంపూర్ణ విద్యలకు ఆధారభూతమయిన బ్రహ్మవిద్య యొక్క ఉపదేశము తన జ్యేష్ఠ పుత్రుడయిన 'అధర్వా'కు యిచ్చి యుండెను. ఆ విద్యను అధర్వా 'అంగిరా'కు ఉపదేశము గావించెను. 'అంగిరా' బ్రహ్మవిద్యను తత్త్వ భావముతో గ్రహించగలిగే 'భారద్వాజు'నకు ఇచ్చెను. ఈ పర – అవర తత్త్వ గర్భిత బ్రహ్మవిద్యా పరంపరకు మూలము ఆదిబ్రహ్మయే అయి ఉండెను.

కాంతిమతీ నామక పురమునందు బ్రహ్మ యొక్క శాసన సభా :– బ్రహ్మకు చెందిన ప్రాగ్జ్యోతిష పుర నామక మహానగరము యొక్క అంతర్గత మందు కాంతిమతీ నామముగల స్థలము నందు తాత్పర్యానుసారము (వరాహ పురాణము అ. 75) దేనినయితే 'మనోవతీ' యనెడి వారో దాని యందు సర్వ ప్రథమముగ బ్రహ్మ ఒక ధర్మ సంస్థ గావించి దానిని అందరు లోకపాలురుతో నియమ బద్ధము గావించెను. దాని యందు ధర్మ చర్చ అయిన తరువాత నిశ్చిత వ్యవస్థను బ్రహ్మ స్వయముగా ఆదేశించు చుండెను.

రాజ భావము భోజము మరియు మహాభోజము అనబడు ఈ రెండు రూపములందు విభక్తము చెందినది. ఎవరయితే చక్రవర్తి అయి అనగా చక్రముతో సమానముగ పృధివిపై శాసనము చేయుదురో, వారిని సార్వభౌమ సమ్రాట్ అందురు. స్వరాట్ పదము ఇంద్ర మరియు మహేంద్ర ఈ రెండు రూపము లందు విభక్తమయినది. విరాట్ పదము బ్రహ్మ మరియు విష్ణువు కొరకు నియతమయి రెండుగా విభజింపబడినది.

గ్రంథకర్త పం. మధుసూదన ఓఝా గారు దేవాసుర ఖ్యాతి, మాధవ ఖ్యాతి, రాఘవ ఖ్యాతి, పౌరువ ఖ్యాతి మరియు అబుమ ఖ్యాతి నామక అయిదు (5) ఖ్యాతి గ్రంథములను లిఖించియుండిరి.

త్రిలోకములకు ఆరాధనీయమయిన సర్వజగద్గురు ఈ బ్రహ్మ చరణము లందు ఇంద్ర, మహేంద్రాది స్వరాట్ కూడ శిరము ఉంచి ప్రణామము చేయు చుందురు.

ఏ దేవతా, అసుర, ఇంద్ర, మహేంద్రాది అనేక మంది సమ్రాట్ చరణ వందన గావించు చుందురో, ఎందుచేతననగా ఇంద్రాదులను స్వరాట్ అని పిలిచెదరు. అటువంటి స్వరాట్‌లను కూడ వారి అధికృత స్థానముల నుండి విచ్యుతిగావించే అటువంటి సర్వతంత్ర స్వతంత్ర ఆ బ్రహ్మతో ఎవరు వ్యతిరేకించి ప్రతిస్పర్ధ గావించ గలుగుదురు? – అనగా ఉండరు. లేరు అని తాత్పర్యము.

జీవ మరియు ఈశ్వర సంబంధ భేదముతో అధ్యాత్మిక బ్రహ్మ భేదము :- బ్రహ్మ అందరకూ స్వామి అయి, సృష్టి రచనాప్రసంగము నందు ఆరు ప్రకారములుగ విభక్తము చెందెను. జీవ, ఈశ్వర భేదముతో అధ్యాత్మిక బ్రహ్మకు రెండు భేదములు. దేవతా స్వరూప దివ్య బ్రహ్మకు రెండు భేదములు మరియు నర రూప బ్రహ్మకు రెండు భేదములు. ఇవి అన్నియూ సమాన రూపముతో సమ్మిళిత భావముచే మొత్తము విశ్వ సృష్టి నంతటినీ చేయుచున్నవి.

అక్షధ్రువ మరియు తారాధ్రువ భేదముచే ఆదిదైవిక బ్రహ్మకు రెండు భేదములు. వాని యందు అక్షధ్రువ పృధ్వీధృవముల మధ్యమందు నివసించు చుండును.

పరమేష్ఠీ మండలము అనగా 'జనః' లోకముతో సంబద్ధమయిన సముద్రము (క్షీర సాగరము నందు) గతిమానమయిన నాగరాజు ఋషి కథనానుసారము మండలాకార సూర్యునికి ఇరవై ఎనిమిది పరావర్తన స్వరూప ఆవృత్తి యగుచున్నది. ఇదియే సూర్యుని యొక్క నక్షత్ర భోగముగా చెప్పబడుచున్నది.

నారద ఋషి ద్వారా సర్వ ప్రధమ అన్వేషణ ద్వారా ప్రాదుర్భూతమయిన సరస్వాన్ సముద్ర క్షీర సాగరమునందు నాగరాజు యొక్క నివాసము కలదు. అనంత నాగ నామముతో అది ఖ్యాతి (ప్రసిద్ధి) చెందినది. దాని స్వరూపము వాయుమయము. ఆ నాగరాజుపై విష్ణువు కలడు. ఆ సూర్యుడే విష్ణువు అయి ఉన్నాడు. (ద్వాదశాదిత్యు లందు విష్ణువు యొక్క గణన కూడ కలదు. నారాయణుని ధ్యానము సూర్యమండల మధ్యమందు గావింపవచ్చును.)

ఆ విష్ణు స్కంభము యజ్ఞ స్వరూపము అయి ఉన్నది. అనగా యజ్ఞము యొక్క మూలాధారము స్వయముగ యజ్ఞ రూపమే అయి ఉన్నది. 'విష్ణుర్వైయజ్ఞః'. ఈయనయే సూర్యుడు, నారాయణుడు, సర్వ సమర్థుడు. విష్ణువు నాభియందు ఏ కమలము కలదో అది భూమండల రూపము అయి ఉన్నది. ఆ పద్మము నందు సుషుమ్నా (ఇడా మరియు పింగలా) యందు మధ్యమందు ఉండే నాడీ ఏదయితే ఉన్నదో అది సూర్యుని విశేష కిరణము లందు ఒకటి అయి ఉన్నది. అన్ని దిశల యందు ఈ పృథివీ రూప కమలము లేదా పద్మము యొక్క దళములు వికసించి యున్నవి.

పృథివీ మధ్యస్థ గర్భమందు ఏ భూమి యొక్క సూత్రము (ఇరుసు) ఉన్నదో, దానిని అక్షము అందురు. అది అగ్ని. అనగా పార్థివ అగ్ని భూమధ్య అక్షముపై ఉంటూ సర్వ వ్యాపకము అగుచున్నది. అది అక్ష నామముతో పిలువబడుచున్నది. అచ్చటనే

బ్రహ్మ ప్రతిష్ఠితుడయి యుండు చుండును. సుమేరు నందు ఆ అక్షము యొక్క ప్రాదుర్భావము అగుచూ ఆకాశీయ ధృవ బిందువుతో సంబద్ధము లేదా సంసక్తము కలిగియున్నది.

యజ్ఞము నందు వేదీ పై అగ్ని స్థాపన చేయబడుచున్నది. ఆ క్రమము ఏ విధముగా యివ్వబడినది అనగా – సర్వ యజ్ఞ రూప ప్రక్రియ యందు పృధివియే వేది అయి ఉన్నది. మూడు అగ్నులు ఆహవనీయ, గార్హపత్య, పార్థివాగ్ని పేరులతో పిలువబడుచున్నవి. ఆహవనీయ అగ్నిని సామశృతి ద్వారా సూర్య మండలము నుండి ఆహ్వానించ వచ్చును. అందుచే ఆ అగ్ని ఆహవనీయ అనబడుచున్నది. సర్జనాత్మక యజ్ఞ ఆహుతి ఈ ఆహవనీయ మధ్య మందు యివ్వబడుచున్నది. యజ్ఞము యొక్క ఉచ్ఛిష్ట అంశముతో అనగా అగ్ని ద్వారా అస్వీకృతమయి ఇటు అటు పడిన అవశిష్ట అంశముతో పృధివీ గర్భమునందు అనంత ప్రకారములయిన సృష్టి రాత్రి పగలు అగుచున్నది. యజ్ఞోచ్ఛిష్టమే ఇందుకు కారణము అగుచున్నది.

ఈ ఆహవనీయ అగ్నికి పశ్చిమ భాగమునందు గార్హపత్య నామక అగ్ని కలదు. రాత్రి ఆరంభము నందు ఆ అగ్ని నాలుగు వైపులా ప్రకాశించుచూ (మండుచూ) కనపడగలదు. దిగంత భాగములందు తదనంతరము గ్రహ – నక్షత్రములతో సంబద్ధము కలిగి ఉన్నది. శుష్క (ఎండిన) కాష్ఠము లందు (పుల్లలు – కొయ్యలు) దాగి ఉన్న అగ్ని మంధనముచే మండుచున్నది. దీనిని పార్థివాగ్ని అందురు. ఇది ఆహవనీయము కన్నా భిన్నము అయినది. ఇవియే గాక పృధివీ అంతరాళము నందు అక్షాగ్నిచే బహిర్భూతమయిన ఆ పార్థివ అగ్ని ఏదయితే కలదో, అది ధిష్ణ్యాగ్ని అనబడుచున్నది. పృధివికి చెందిన ఆత్మ అక్షాగ్ని కాగా, ఈ ధిష్ణ్య అగ్ని అక్షము నుండి బహిర్భూతమయిన కారణముచే అనాత్మయము అయి ఉన్నది. ఈ సంసారము నందు ఎన్ని రకముల రోగ రూప వికారములు కలవో, అవి అన్నియూ ధిష్ణ్యాగ్ని నుండి ఉత్పన్నము చెందినవే, వీని నివారణ కొరకై అక్షాగ్ని రూప అమృతాగ్ని నుండి సముద్భూతమయిన నూట ఏడు (107) ఔషధముల సంకేతము కలదు.

ఆహావనీయ, గార్హపత్య, పార్థివ – ఈ మూడు అగ్నుల కంటె వేరుగా – నిత్య జ్యోతి స్వరూపమయిన మరియొక అగ్ని సదా దీప్త మానమగుచున్నది. (అది విశుద్ధజ్ఞానాగ్నియై ఉన్నది) అది బ్రహ్మలోకముతో పరిసేవితమయి అన్నింటికీ మూల ఆత్మ అయి ఉన్నది. పృధివీ సంబంధ మొత్తము వేదము ఆ నిత్య అగ్ని నుండియే ప్రాదుర్భవించు చున్నది.

ఈ పృధివిపై ప్రతిష్ఠిత మయిన మొత్తము జగత్తు ఈ బ్రహ్మాగ్ని యొక్క వికసిత రూపమయి ఉన్నది. ఆ బ్రహ్మయే వేద – ధర్మ – ప్రజా మరియు లోకములనబడు ఈ నాలుగు రూపములందు సృష్టి నంతటినీ ఎల్లప్పుడూ సర్జన గావించు చుండును. (చేయుచుండును)

స్వర్గీయ ధృవ అంతరాళమునందు ఉండే తారా (నక్షత్ర) రూప ధృవ ప్రదేశము :–
ప్రాచీన యుగము నందు వేద విజ్ఞాన వేత్తలు ఏ వైజ్ఞానిక అర్థములను (తత్త్వములను) అవగాహన చేసుకొని, దర్శించిరో, వానిని చిరకాలము వరకు స్థిరత కొరకై తారా సమూహము నందు ఆ తత్త్వములను వ్యవస్థితము గావించిరి. ఆది భౌతిక మానవ బ్రహ్మకు ఋత్విక్ రూప బ్రహ్మ వరణ స్థాపన యొక్క కృత్రిమతా :– ఇక్కడ కృత్రిమము అనగా తాత్పర్యము మానవ కృతిచే అని.

సోమయాగము నందు యజ్ఞమునకు చెందిన సముచిత విధానముతో అగ్ని యందు హవనము గావించే హవిష్య పదార్థము శీఘ్రమే ధర్మ – లోక, మరియు దివ్య శరీర సంపాదనము ఏ ప్రకారము గావించు చున్నదో ఆ విషయము, గ్రంథకారులు ఏమను చుండిరనగా నేను 'యజ్ఞ మధుసూదన' నామక నా యజ్ఞ విద్యా పరిచాయక గ్రంథము నందు పూర్ణముగా ప్రదర్శించి యుంటిని అని.

ప్రాఙ్మేరు (పామీరు) నందు ఉండే ఆది కవి బ్రహ్మ ప్రకృతి సిద్ధ స్వయం ప్రాదుర్భూతమయ్యెను.

నర రూప బ్రహ్మ సుమేరు రూప పద్మము నందు స్థితమై అష్ట దిక్పాల రూప దేవులను శాసించు చుండెను. పృధివికి చెందిన అంతరాళ అక్షాగ్ని రూప బ్రహ్మ నరరూప బ్రహ్మ యొక్క ప్రాణ ప్రదాయక మయ్యెను. అనగా అక్షాగ్ని నుండి నరబ్రహ్మ ప్రాదుర్భూతమయ్యెను.

దివ్యబ్రహ్మ యొక్క నరబ్రహ్మ రూప అవతారము :-

దివ్య తేజము మానవ శరీరము నందు ప్రవేశించుట అవతారముగ చెప్పబడుచున్నది. దేవతా సంబంధమయిన తేజము ఒకప్పుడు గర్భ అవస్థయందు, ఒకసారి జన్మ కాలమునందు, లేదా ఒకప్పుడు జన్మము అయి పోయిన అనంతరము కూడ శరీరమందు ఆవిష్టమయి (ఆవహించి) యుండును.

దేవతల యందు ఒక దేవత బ్రహ్మ వీర్యము కలిగి ఉన్నది. ఒక దేవత క్షత్రవీర్యము కలిగి ఉన్నది. వాని యందు కూడ ప్రత్యేక వ్యక్తి యందు అన్యాన్య (భిన్నమయిన) ప్రకారములయిన శక్తులు లక్షితమయి ఉంటాయి. ఒకటి మరొక దాని నుండి అన్యధా (ఇతర) భావము నందు సత్తాను గ్రహించు చున్నది.

మహాపురుషులు ఉత్పత్తికి కారణమయిన బ్రహ్మ తేజము లేదా క్షత్ర తేజము రెండింటి యందు ఏదో ఒకటి మొదటి నుండియు ఆత్మ యందు అతి మాత్రముగా (హెచ్చుగా) నివిష్టమయి (ప్రవేశించి) ఉండుట వలన అప్పుడు తాను మహాపురుషుడగును.

-: ఐతిహాసిక సృష్టి విభాగము :-

సూర్యుని పరీక్షించుటకు బ్రహ్మ యొక్క విధానము (ప్రకారము):- మొత్తము విశ్వము నందలి ప్రాణులు అన్నిటి యొక్క ధనము (ఖజానా) సూర్యుడు అని బ్రహ్మ అనుభవించెను. బాహ్య అఖిల (సమస్త) విశ్వము నందలి ప్రాణుల యొక్క ఆవిర్భావము సూర్య స్థానము నుండియే అగుచున్నది. జగత్ నందు అధ్యాత్మభావమున ఆ సూర్యుడు ఉండుట లేదా? నిశ్చయముగ ప్రాణుల యొక్క ధనము సూర్యుని అధికారము నందు కలదు. కావున,

సూర్యుడు సర్వథా ఆరాధనీయము. ఆయనను ఆరాధన గావించుట ఉచితము అయి ఉన్నది.

అమృతానందమయ బ్రహ్మయే అన్ని బ్రహ్మాండములకు మూలాధారము. ఈవిషయము బ్రహ్మ ద్వారా వేద రూపమునందు రచింపబడినది. అనగా ఇదియే సృష్టి మూలము. ఈ తత్త్వ జ్ఞానమును కలిగించే తాత్త్విక గ్రంథమునకు వేదనామము యివ్వబడినది.

సూర్యమండలము (లోకము) నందు దేవతల యొక్క సంచరణము ఏ ప్రకారము అగుచున్నదో, ఆవిధముగా సూర్యునిచే అనుప్రాణిత ఆ దేవతలకు ఈ జగత్తు నందు ఏ ప్రకారము వికాసము జరుగుచున్నదో, మరియు ఏ ప్రకారము ఈ దేవతలకు అమృతమయ బ్రహ్మ యొక్క ఆశ్రయము ప్రాప్తించుచున్నదో. ఈ సంపూర్ణ విజ్ఞానమును బ్రహ్మ వేదము లందు సంకలితము గావించెను. బ్రహ్మ ఈ ప్రకారము నాలుగు లక్షల మంత్రములను ఒక చోట కూర్చి అనగా గ్రంథనము గావించి వేద గ్రంథమును నిర్మించెను. వైకుంఠ నామక దేవేంద్రుని ఆజ్ఞచే సురక్షితము గావించబడిన, ఆ శ్లోకములు మరియు గాథలు నేడు మనకు ప్రాప్తించుచున్నవి. స్వర్గశాసక దేవేంద్రుని ద్వారా సంగృహీతమయిన వేదముల (విల్మ) సార రూప ప్రకృతి వేద గ్రంథము.

మంత్రముల విషయ విభాగము – అశ్వినీ కుమారుల జీవన చరితకు సంబంధించి (ఋక్‌వేదము) రెండు మంత్రములు మూలసహితముగ వివరింపబడినవి.

ప్రథమ మంత్రము హిమేనాగ్ని యొక్క అర్థము. హే అశ్వినీ కుమారులారా! అసురుల ద్వారా అత్రి మహర్షి కారాగారమునందు తలక్రిందులు గావించబడి, క్రింద తుషాగ్నిని మండించి ఆ దీప్త అగ్నిచే ఆయనను (అత్రి) దగ్ధము గావించుచున్నపుడు తమరే ఆ కష్ట నివారణమును గావించిరి మరియు దాహదగ్ధ (దగ్ధము, ఇక్కడ దేహ అంటే ద+ఇహ = ఇహాన్ని, ద అంటే ఇచ్చేది. దీన్ని దగ్ధము చేయుట అంటే దక్కేది

పరము). అర్థ (సగము) మూర్ఛిత ఆ అత్రి మహార్షికి, పితృలోకమునకు చెందిన ఊర్జ దేనియందు కలదో, అటువంటి బలాధానము గావించి తత్కాలము పుష్టిని చేకూర్చే క్షీరదానము గావించిరి. ఆ ఘోర అంధకార మయ కారాగార మందు తమరు శిష్య గణములందరి సహితముగ క్రిందికి ముఖముతో పై నుంచి వ్రేలాడుతున్న ఋషి అత్రిని ఆ ఘోర కష్టము నుండి సుఖ పూర్వకముగ ఉద్ధరించిరి. మరియు ఆ అత్రిని తమరు ఇరువురు (అశ్వినీ కుమారులు) సకుశలముగ ఇంటికి చేర్చిరి – ఇది మంత్ర భావము.

రెండవ మంత్రము నందు కూడ పైన పేర్కొనబడిన అర్థమే మరొక విధముగ చెప్పబడినది. రాహువు ద్వారా గ్రసితమయిన సూర్యుని విడిపించిన కారణముగ అత్రి పంచమ నిషాదగణ సహితము నాలుగు వర్ణములు ఏవయితే పంచజనమని చెప్పబడుచున్నవో, అవి అన్నియూ పూజ నీయ మయినవి. కావున, మంత్రము నందు అత్రికు 'పాంచజన్య' అని చెప్పబడినది.

సూర్యుని రాహుగ్రస్తము నుండి విడిపించిన కారణముగ అసురులు అత్రి మహర్షిని బంధించి కారాగారము నందు ఉంచిరి. అశ్వినీ కుమారులు అసురులను, అసుర మాయలను విధ్వంసము గావించి అత్రి మహర్షిని విడిపించిరి.

యజ్ఞము యొక్క స్వరూపము – యజ్ఞ సాధన – యజ్ఞ ఫలము మొదలగు యజ్ఞ సంబంధ విషయములు:–

నాలుగు వేదములు ఏ యజ్ఞము యొక్క కొమ్ములు అయి ఉన్నవో, సవనము దేని పాదములు అయి ఉండెనో, ప్రవర్గ్యము (సోమయాగాంగ అనుష్ఠానము) మరియు బ్రహ్మోదనము ఏ రెండు మస్తకములు అయి ఉన్నవో, వేదముతో పాటు ఛందస్సు దేని హస్తము అయిఉన్నదో, మూడు స్థానములతో అది బద్ధమయి ఉన్నది. మంత్ర భాగముచే, నియమ ప్రతిపాదక కల్పశాస్త్రముచే మరియు వేదములకు చెందిన వాని వాని విజ్ఞానార్థములను ద్యోతకము గావించు బ్రాహ్మణ గ్రంథములచే యజ్ఞము యొక్క

స్వరూపము కలదు. (ఇక్కడ స్పష్టమగునది ఏమనగా నాలుగు వేదములు, మూడు సవనములు, ప్రవర్గ్య – బ్రహ్మౌదనములు, సప్త ఛంద జ్ఞానము, మంత్రముల యొక్క స్వరతః – వర్ణతః ఉచిత ప్రయోగము, యజ్ఞ నియామక కల్ప శాస్త్రము యొక్క పరిచయము మరియు ఆయా వేదములు, ఆయా బ్రాహ్మణగ్రంథములకు చెందిన విజ్ఞాన భావ సంబంధ పూర్ణ జ్ఞానము కలిగిన మీదనే (తదుపరియే), ఆచార్య యజ్ఞ స్వరూపము యొక్క పూర్ణతను పొందవచ్చును. అటువంటి యజ్ఞమే ఫలదాయకము అగుచున్నది.

ఆధ్యాత్మిక, ఆది దైవిక – ఆది భౌతిక ఈ మూడు రూపములందు విభక్తమయిన విజ్ఞాన విషయము– మనుష్యుల మానసిక విచారణ దేవతలకు తెలుసును. మంత్రాత్మక శతపథ బ్రాహ్మణ వచన తాత్పర్యము ఏమనగా, మనుష్యుడు మనసుచే దేనిని సంకల్పించునో అది వాయువు దగ్గరకు చేరును. వాయువు దానిని దేవతలకు తెలియజేయును. (ఏవిధముగా అనగా మనుష్యుని మనసు ఏవిధంగా ఉంటే ఆవిధముగా).

లోక ఘటనా మరియు విజ్ఞానము యొక్క సముచ్ఛయము :- ప్రాణ రూప వైజ్ఞానిక దేవతా గణము సూర్యాగ్నితో సంబంధము కలిగి మండలమునకు లోపల మరియు బయట అగ్నికి ముందు ముందు సంచరించుచుందురు.

లోకవృత్త – విజ్ఞాన మరియు యజ్ఞముల సముచ్ఛయము – హేమాద్రి వ్రత ప్రమాణము – హిమవాన్, హేమకూట, నిషధ, మేరు, రోహిత, మాల్యవాన్, సూర్యకాంతి. ఇవి హిమాలయముల విభాగముగ తెల్పబడినవి.

పృథివీ – అంతరిక్ష – సూర్య లోకముల త్రిలోకీవ్యవస్థ భూమిపై కూడ కలదు. (ఉండెడిది). పామీరుకు ఉత్తరముగ నాక దేశము. దానికి ఉత్తరమున గల అమరావతి స్వర్గము అని చెప్పబడినది. మధ్య అంతరిక్ష స్థానము హిమాలయములు. క్రింద దక్షిణమున క్రిందికి భారతదేశము. క్రింద దక్షిణమునకు చెందిన భారతీయులు పూర్వ కాలమునందు అమరావతి వెళ్ళుచుండెడివారు. దశరథుడు, అర్జునుడు, పాండవాదులు క్రింద ఉన్న

భూమి నుండి హిమాలయములకు చేరుకొనిరి. వానిని దాటి పామేరునకు ఉత్తరమున నాక దేశములోనికి వెళ్ళి, అక్కడ నుండి స్వర్గమునకు చెందిన అమరావతికి చేరుకొను చుండెడివారు.

విజ్ఞాన భావము యొక్క స్పష్టీకరణము – జీవాత్మా ఎప్పుడు శరీరము నుండి ఉత్క్రమణము చెందునో (వెళ్ళిపోవునో) అప్పుడు రెండు మార్గములు తెల్పబడినవి. ఒకటి పితృయానము, మరొకటి దేవయానము. విధిపూర్వకముగ యజ్ఞమును గావించు సత్య నిష్ఠులయిన వారి ఆత్మ దేవయాన మార్గము నుండి పైకి వెళ్ళుచో దాని వైజ్ఞానిక నిదర్శనము మంత్రము నందు ఇవ్వబడినది. ఏమనగా పైకి వెళ్ళి అది అగ్ని నుండి వేరయి (విడిపోయి) వాయువులోనికి వచ్చు చున్నది. మరల ఇంకనూ పైకి వెళ్ళి ఆదిత్యునందు చేరగా దానికి విద్యుత్తు యొక్క సహకారము లభించు చున్నది. ఆ విద్యుత్తు యొక్క సహాయముతో అది బ్రహ్మ మార్గము లోనికి చేరిపోయి, బ్రహ్మలో లీనము అగుచున్నది. దానినే 'నసపునరావర్తతే' అందురు.

బ్రహ్మ – విద్యా – వేద శబ్దముల ఏకార్థత మరియు అనేకార్థతా –

వేదము యొక్క స్వరూప వివరణ 'శుక్ల త్రిసత్య' నామక అన్యగ్రంథము నందు విస్తారముగ నిరూపించబడినది. మానవ బ్రహ్మ ద్వారా ప్రణీత మయిన వేద గ్రంథమునకు కూడ పౌరుషేయ – అపౌరుషేయ వ్యవస్థా. బ్రహ్మ భావమును సాక్షాత్తు అనుభవించి మనుష్యుడు కూడ బ్రహ్మమయము గావచ్చును.

అన్య ప్రకారముగ పౌరుషేయ – అపౌరుషేయముల విచారణ:–

వాక్ పరా – పశ్యంత – మధ్యమా – వైఖరీ అని నాలుగు విధములుగ నిరూపించబడినది. వానిలో సర్వ ప్రథమ 'పరా' నిత్య అపౌరుషేయ అమృతాత్మికా వాక్ అయిఉన్నది.

నాద రూపమునందు వ్యాపించి ఉన్న అవ్యక్త వాణీపై ఆధారపడియే వ్యక్తి వాణి ఉద్భవించు చున్నది. అవ్యక్తము యొక్క వ్యక్తీకరణమే వ్యాకరణము అని చెప్పబడినది. ఒక్కొక్క నాదముతో సంబద్ధమయిన తద్రూప వాక్ మూలాధారము నుండి లేచి విరాజిల్లుచు 'పరా' నామముతో తెల్పబడుచున్నది. నాదము అతి సూక్ష్మభావము నందు ఉండునది. దానిని నిరూపించుట అతి కఠినము. నిత్యాపరా నుండి ముందుకు వికసించే అనిత్రమయీ 'పశ్యంత' అనబడుచున్నది. అది హృదయమునందు ఉద్భవించునది. దీని దర్శనము కేవలము యోగియే సమాధి భావము నందు పొందగలుగును. ఆ పశ్యంతయే బుద్ధియే భావము లోనికి వెళ్ళి మాట్లాడే ఇచ్ఛాదశలోనికి వస్తుంది. అప్పుడు 'మధ్యమావక్' పేరుతో పిలువబడుచున్నది. తదనంతరము అదియే ఎప్పుడు ముఖము లోనికి వస్తుందో, అప్పుడు తాల ఓష్ఠముల (దంతాలు – దవడలు మొదలగు వాని) వ్యాపారముతో బయటకు వచ్చే 'వైఖరీ వాణీ' అని చెప్పబడుచున్నది.

పరావాక్ అపౌరుషేయా (ఈశ్వరీయము) అయి ఉన్నది. అది త్రిలోకము లందు వ్యాపించి ఉండునది. అది ఈశ్వరుడు అనబడే అమృతమయీ పురుషునందు అమృతమయ నిత్య స్వరూపముతో విరాజమానమయి సదా ఉంటూ ఉంటుంది. దీనికి అన్యమయిన మూడు వాక్కుల కక్షలు (విభాగములు) పురుష ప్రయత్న సాపేక్షములయినవి. కావున, అవి మూడును మానవ కృతము, పౌరుషేయమని ఈ లోకము నందు చెప్పబడుచున్నది.

మనస్సు కాయాస్థిత (శరీరము నందుండే) అగ్నిపై ఆఘాతము కలుగజేయుచున్నది. అగ్ని జాగరణముతో పాటు నాభిస్థానము నుండి లేపబడిన వాయువు, ఏదయితే శరీరాగ్నితో సంఘర్షణ చెంది మేల్కొన్నదో, అది ప్రవాహిత మగుచూ ఉరః స్థల (వక్షస్థలము), కంఠము, మరియు మస్తకము (శిరస్సు) వరకూ సంచరణ చెందుతూ ఉన్నది.

ఆత్మ ప్రేరణచే మనసు నందు జాగృతమయిన ఇచ్ఛాశక్తికి వశీభూతమై ఏ వాయు సంబంధీ ప్రయత్నము కలదో, అది పురుషునిదే అయి ఉన్నది. అది ముఖము

నందు కావచ్చును లేదా మొత్తము శరీరము నందు లోపల అంతటా కావచ్చును. ఆ వర్ణ రూప తరంగ భావము శ్రోత్రముపైకి వచ్చు చున్నది. కావున ప్రజ్ఞా రూపాది (బుద్ధి) శబ్ద రూప ధారణ గావించి ఉన్నది. కాని పురుష ప్రయత్న సాధ్యమయి అది మానవుని ద్వారానే ప్రకటితమగుచున్నది.

అధ ప్రజా సృష్టి

మనుష్య శరీరధారీ బ్రహ్మ అనుసంధానాత్మక సమాధిభావముచే మొట్టమొదట సూర్యుని అన్వీక్షణ గావించగా, బ్రహ్మ సూర్యుని మయూఖ కిరణములను మూడు రూపములందు విభక్తమగుచూ ఎంతో గూఢతతో దర్శించెను. బ్రహ్మ దర్శించినది కొన్ని కిరణములు జ్యోతిని ఇచ్చునవి కొన్ని గౌ (విద్యుత్ శక్తి) ని ఇచ్చునవి కాగా కొన్ని కిరణములు ఆయువుతో సంబంధము కలిగి ఉన్నవి (జ్యోతి – గౌ – ఆయు). జ్యోతి రూప మయూఖములు (కిరణములు) నుండి ఋషిగణము, పితృగణము, దేవగణము, మనుష్య గణము, గంధర్వ గణముల యొక్క వికాసము అగుచున్నది. ఈ మయూఖ విజ్ఞానమును బ్రహ్మ చూసి, అవధానము లోనికి తీసుకొనెను. ఆ అయిదు గణములు జ్యోతిర్మయ మయూఖములతో సంబంధము కలిగి ఉన్నవి.

దశభాగములందు విభక్తమయిన ఋషి నికాయముల (పరిషత్) కు క్షర సృష్టి ప్రక్రియ యందు ప్రధాన ఉత్పాదకత :-

ఋషులు అనంత ప్రకారములయిననూ, వారిలో నుండి పన్నెండు మంది ఋషులు వేదము నందు ప్రసిద్ధముగ వినబడుచుండిరి. వారు – భృగు, అంగిరా, అగస్త్య, మరీచి, అత్రి, క్రతు, దక్ష, పులాహ, పులస్త్య, విశ్వకర్మా, వశిష్ఠ మరియు విశ్వామిత్ర. వీరు అందరూ సృష్టి రచన గావించుట యందు సమర్థులుగా భావించబడిరి.

ఋషి మొదలగువారి (ఋషిత్వ) రూప స్వరూప పరీక్షార్ధ నిర్మిత బ్రహ్మ పరిషదుల భేదము, ముఖ్య బ్రహ్మాతిరిక్త అవర - బ్రహ్మల యొక్క స్థానము :-

భారత సంబంధీ బ్రహ్మ పరిషదులు బాల్హీక (బుఖారా), పుష్కర (ఆది పుష్కర), బ్రహ్మావర్త, యవన ప్రాంత, పౌలహాఖండ మరియు సరస్వతీ తటముల మీద యుండెడివి.

ఋషుల యొక్క ఋషిత్వ ప్రాప్తి కొరకై పరీక్ష (పరీక్షించే యోగ్యతా భావించబడినది - వారు బృహస్పతి, గోతము, కణ్వపూర్వాః అను వారితో తాత్పర్యము ప్రాధమిక మయినది. తదనంతరము పది మంది ప్రచేతాగణములు, నారద, పర్వతాది అనంత ఋషులు పరీక్ష బ్రహ్మ గావించు చుండెను.

మూడు రూపములందు విభక్తమయిన అగ్ని మరియు రెండు రూపములందు విభక్తమయిన సోమములకు లోకపాల రూప దేవభావము నందు ప్రతిష్ఠా.

బృహస్పతికి రెండు స్వరూపములు కలవు :- 1. వాచస్పతి; 2. బ్రహ్మణస్పతి. బ్రహ్మణస్పతియే విద్యుత్ స్థానీయము అయి ఉన్నది. ఈ విద్యుత్ రూపీ బ్రహ్మణస్పతికు గణ దేవతా విశ్వేదేవ అయి ఉండెను. గోపథ బ్రాహ్మణము నందు ఈ వ్యాఖ్యానము కలదు. గంధర్వులు మొదలగు వారు దేవయోనికి - నాగ మొదలగునవి తిర్యక్ (పశు) యోనికి, దేవయోని యొక్క పరిగణన - గంధర్వ - విద్యాధర (సిద్ధజన) - యక్ష - రాక్షస - పిశాచ - మయ - గుహ్యక - యక్ష సమాన అర్ధదేవ కుబేర సేవక. అప్సరసలు. ఈ సృష్టి కల్పనా దేవయోని మయమై ఉన్నది.

అపవాద రూప విశేషతచే ఎనిమిది నాగులు కూడ దేవగణము నందు చేర్చబడినవి. సుపర్ణ (గరుడ) జాతికి చెందిన అసంఖ్య పక్షులు కూడ దేవగణము నందు అనుప్రవిష్టమయి ఉన్నవి. దేనిపై ప్రకృతి యొక్క సామాన్య నియమము వర్తించదో - వాని కొరకు 'తేజస్వినాంనదోషాయ' అనగా తేజస్వి అయిన మీదట (పిదప) లోక సిద్ధ దోషములు పడవు లేదా వర్తించవు అన్నది వ్యాసోక్తి అయి ఉన్నది.

దేవ – అసుర – పితర – గంధర్వ – మనుష్య ఈ అయిదు ప్రకారములు సంచారీ దేవతలయి ఉండిరి. కొందరు అనమస్త్య ఆకాశ మాత్రము నందు ఉండని వారు మరియు కొందరు నభస్య ఆకాశము నందే నివసించువారు అయి ఉండిరి. (సంచాషి ఫేర్ బదల్ రూప్‌తా).

గంధర్వ ప్రాణము – మనుష్య ప్రాణమే స్థూల శరీరము నుండి బయటకు వస్తూ వాయువు నందు (అనగా అంతరిక్షము నందు) యాతనా శరీర ధారణ గావించి గంధర్వ ప్రాణముగ చెప్పబడుచున్నది. చంద్ర మండలము నుండి క్రిందకు క్రిందకే దీని గతి కలదు. వాయుమయ శరీరముతో వాయువు నందే ఇక్కడ అక్కడ భ్రమించుచూ ఉంటుంది.

ప్రాణముల ద్రష్టలకు కూడ ప్రాణము యొక్క సమానతచే విశిష్ట విద్వానుల మహర్షితా మరియు భృగు మొదలగు స్వరూపతా :–

'మహర్షికులవైభవ' నామక గ్రంథము నందు శ్రీ సమీక్షా చక్రవర్తి మధుసూదన ఓఝా గారు ఋషి శబ్ధమునకు నాలుగు రూపములందు ప్రవృత్తి (అర్థము) తెలియజేసిరి. అసత్, ప్రాణ రూపము అన్నిటి కన్నా మొదటి ఋషి, రెండవది జ్యోతి లక్షణము తారా రూప ఋషి, మూడవది ద్రష్టా మానవ ఋషి, నాల్గవది వక్తా ఋషి.

బ్రహ్మ యొక్క ఔరస – ఓంకార నామక జ్యేష్ఠ పుత్రుడు గొప్ప మిలనసార (కలిసిపోయే), నమ్ర – స్వభావీ, వీర మరియు పరమ చతురుడు.

ఋషుల నుండి సముత్పన్నము చెందిన పితర శ్రేణిభేదముల నుండి అతిరిక్తముగ ఏడు అవాంతర భేదములు.

సోమసద్ – బర్హిషద్ – అగ్నిష్వాత్త – హవిర్భుజ – ఆజ్యపాయీ – సోమపాయీ మరియు సుకాలీ ఈ ఏడు పితృగణములు తెల్పబడినవి. దేవయోని మరియు మనుష్య యోనుల మధ్య యందు ఉండే ప్రాణుల కొరకు 'తిర్యగ్' యోనులని వ్యవహారము.

తిర్యగ్ యోని యందు నాగ మొదలయిన సర్పజాతులు ఎంత శక్తి సంపన్నమయినవి అనగా జనులకు ఉపాస్యము, ఆరాధ్యమయినవి. దేవతల రాజు ఇంద్రుడు కాగా అసురుల రాజును కూడా అసురేంద్ర అనెడివారు. ఇరువురూ స్వరాట్ అయి ఉండిరి.

మనుష్య బ్రహ్మ దివ్య బ్రహ్మ యొక్క ప్రేరిత శక్తిచే లోక వ్యవస్థను మార్చి వేసెను.

సూర్య ప్రకాశము కలిగిన స్థలము లోకము, సూర్య ప్రకాశముచే శూన్యమయినది అలోకము.

ప్రకృతి సిద్ధ లోకముల నియత వ్యవస్థ మూడు ప్రకారములుగ చెప్పబడినది. 1. సూర్యునితో సంబంధముగల లోకము, 2. అగ్ని సంబంధ లోకము, 3. మానస లోకము. బ్రహ్మ మహాప్రభావశాలీ వ్యక్తిత్వమునకు స్వామీ (అధిపతి) అయి ఉండెను. వాని యందు సూర్య మరియు అగ్ని సమాన తేజము పరిపూర్ణముగ కలదు. ఆ ప్రాకృతిక పైన తెల్పబడిన సౌర, ఆగ్నేయి మరియు మానసీ లోక వ్యస్థలతో సమానముగ విడి విడి లోకముల వ్యవస్థా యొక్క విస్తారము చేయు చుండెను.

సౌరీ (సూర్యుని యొక్క) లోక వ్యవస్థా

సూర్యుడు తన ప్రదీప్త మండలము నుండి వెలువడే ప్రకాశమయీ కిరణములతో ఎంత ఆకాశమును భాసింప చేయునో (ప్రకాశింప జేయునో) అది ఊర్ధ్వ లోకము అయి ఉన్నది. సమంతాత్ పదముచే పైన క్రింద నాలుగు వైపులా అని అభిప్రాయము. ఈ కారణముచేతనే సూర్య ప్రకాశయుక్తమును ఉచ్ఛలోకము అందురు. ఎక్కడ సూర్యరశ్మల యొక్క ప్రసరణము ఉండదో దానిని తమస (అంధకార) అందురు. అదియే అలోక భావము మరియు ఈ రెండింటికి చెందిన సంధి రూపము ఏ దిక్ ప్రదేశము కలదో అది లోకము కూడ అయి ఉన్నది మరియు అలోకము కూడ అయి ఉన్నది. రెండు శబ్ధముల వ్యవహారము దిక్ ప్రదేశము నందు అనుగతమయి ఉన్నది.

దేవతల దృష్టితో విచారించినచో – భూః, భువః, స్వః, మహః, జనః, తపః, మరియు సత్యం ఈ ఏడు లోకములు భావించబడుచున్నవి. వీని అన్నిటికి పరముగా 'పరోరజా' అవస్థా కలదు. పరోరజా అన్వర్థ సంజ్ఞా అయి ఉన్నది. అనగా రజోభావము యొక్క క్రియాభావము అక్కడ లేదు. దానిని ఆచార్యులు 'అలోక' అందురు. అలోకమయినప్పటికినీ లోక భావము నందు పరిగణించబడుచున్నది. కారణము – ఆ పరోరజా ఆనందమయము. సూర్య – చంద్ర – అగ్ని మొదలయిన జ్యోతులు అన్నింటికీ కూడ అది జ్యోతి ప్రధానము గావించునది. ఈ ఆనందమయ పరోరజా స్థితి లోనికి ఏ జీవి వెళ్ళగలదో దానికి 'ముక్తి' చెప్పబడుచున్నది.

త్రిమూలా కర్మ త్రిలోకి

పరమేష్ఠీ మండలము యొక్క నీలివర్ణమే రామ – కృష్ణుల వర్ణము అయి ఉన్నది. నీలి కమల సమాన రామ, నీలమణి శ్రీ కృష్ణ ఈ నీలమునకు చెందిన శ్యామ శబ్దముతో వ్యవహరింపబడు చుండిరి. నీలి వర్ణమే సృష్టి సాధకమని భావించబడుచున్నది. కాలికా (కాళికా) కూడ 'నీలాష్మద్రుతి' అయి ఉన్నది.

సృష్టి యొక్క కర్త కూర్మ ప్రాణము అయి ఉన్నది. దీనిని కశ్యప అని, ప్రజాపతి అని అందురు. ఇదియే అన్నిటినీ రక్షించునది. భూమికి చెందిన ఒక్కొక్క బిందు ప్రదేశము మీద ఈ కూర్మాకార ప్రాణము పైన చెప్పబడిన దధి – మధు – ఘృత రూపతన రసములను పృధివిపై ఆ ప్రకారమే, మాత యొక్క గర్భము నందు పితా వీర్యమును ఉంచినట్లు, ధారణ గావించి ఉంచుచున్నది. ఈ కారణముచే ద్యౌ ను సృష్టి యొక్క పితా అనియు, భూమిని మాతా అనియు అందురు.

ఈ భూమికి చెందిన అసంఖ్య పిండములు కూడ అన్నియూ కశ్యపకు చెందినవే.

సాహస్త్రీ (సహస్ర) త్రిలోకి

వస్తు పిండము సామ త్రిలోకి లేదా ఏక పిండ త్రిలోకి అనునది నామ భేద మాత్రము అయి ఉన్నది. స్వజ్యోతి, పరజ్యోతి మరియు రూప జ్యోతి అనునవి మూడు ప్రకారములయిన పిండములు మరియు వీనిని దేవతా మరియు భూతగణములు ఉత్పన్నము గావించు చున్నవి. అవి వానికి లోకములని చెప్పబడుచున్నవి.

విజ్ఞాన విద్యుత్ నామక శ్రీ విద్యావాచస్పతి పం. మధుసూదన ఓఝా గారి విజ్ఞాన పరిభాషా బోధక లఘుగ్రంథమునందు ఇంద్ర ప్రాణముచే ప్రేరితమయిన విష్ణు ప్రాణము యొక్క మూడు విక్రమములు ఉల్లేఖము ఏమనగా "విష్ణుస్త్రీన్ స్తోమాన్ విక్రమతే, త్రివృతం – పంచదశ ఏక వింశతి చేతి త్రయస్తోమాస్త్రయో అగ్నయో అమృతాః సంపద్యన్తే".

మేరు మూల త్రిలోకి

భృగువు చెప్పుచుండెను – పుణ్యమయ గుణములతో నిండిన హిమాలయములకు ఉత్తర పార్శ్వమందు అతి పుణ్యమయ, పూర్ణముగ పవిత్రముగావించే, శాశ్వత ఆనందమును ప్రాప్తింపజేయు, అందరి కామనీయ ఆ పరలోకము కలదు.

అభిజిత్ నక్షత్ర పరిక్రమ చేయు సూర్యుని గతి అభిజిత్ నుండి దూరముగా చలించు నన్న మతము.

హంసపై ఆరూఢమయి ఉన్న బ్రహ్మ అభిజిత్ నక్షత్రమునకు ప్రధాన దేవత.

సూర్యునకు అభిజిత్ నక్షత్రము నుండి దూరముగా గమనము అనుదానికి విరోధీ మతము.

ఋషులు పృథివీ మధ్యగత అక్షాగ్నిను నాక రూప ఖస్వస్తిక అనిరి మరియు ధ్రువమును విష్ణుపదము అనిరి.

వ్యోమము (ఆకాశము) నందు తారామయ అనంత నామక నాగ రూపము భాసించు చున్నది. దీని వృష్ఠ భాగము నందు కదంబ నామక యజ్ఞము యొక్క ఆత్మా విష్ణు (ఏదయితే వేవేష్ఠిత మగుచున్నదో (ఆవరణము – వేష్ఠనము) ఈ వ్యుత్పత్తిని అనుసరించి మొత్తము జగత్తు నంతటినీ వేష్ఠనము గావించు చున్నది.

పామీరు శబ్దసమాలోచన

ప్రాక్ శబ్ధము గతకాలమును సూచించునది లేదా ద్యోతకము చేయునది. తదనుసారము పూర్వగత యుగము నందు ఇక్కడ మేరు నామముతో ప్రసిద్ధి చెందినది. ఇప్పుడు మనము దీనిని ప్రాగ్మేరు అందురు. తుర్క (తురుష్క) రాజ్యానంతరము ఆ ప్రదేశము ఆధునిక కాలము నందు పామీరు నామముతో వ్యవహరించబడుచున్నది. ప్రాగ్ మేరు (పామీరు) నందు దేవపురీ నుండి పడిన (ఏర్పడిన) బ్రహ్మ పురము.

దేవతలకు సర్వమాన్య వరిష్ఠమయిన మానవ బ్రహ్మ ప్రాగ్మేరుకు చెందిన ఉచ్ఛతమ ప్రదేశమున నివసించు చుండెను. అక్కడ మనోవత నామక సభను ప్రకల్పించెను. దాని యందు బ్రహ్మ యొక్క మహావిమానము విరాజమానమయి ఉండెడిది. అక్కడ జ్యోతిష్మతీ పేరుతో ఇంద్ర సభా, తేజస్వతీ అగ్ని యొక్క సభా, సుంసయమా అనుపేరుతో యమరాజు యొక్క సభ, నిల్లని ప్రాంగణమునకు చెందిన నిరుతి (మృత్యు) యొక్క సభా, అప్ అనగా జలమునకు అధిపతి వరుణుని శోభావతీ నామక సభా, వాయువు యొక్క గంధవతీ కలవు.

సోమ (చంద్రుని) మహోదయా, మరియు ఈశానకు చెందిన యశోవత నామక సభ పూర్వ యుగమునందు ఉండెడివి. ఈ ప్రకారము లోక పాలుర సభ ప్రకల్పితమయి యున్నది. ఆ బ్రహ్మ పురము నందు ఆ సమయమున ఆయా సభల యందు మహావిమానములు శోభాయమానమయి ఉండెడివి.

ప్రాగ్ మేరుపై గంగ అవతరణ

పరమేష్ఠీ లోకము (జనః లేదా గోలోకము) నుండి రస రూప అప్ (జల అంభస్) సమూహామునకు సూర్యుని బ్రహ్మాండము నందు అవతరణ క్రమముతో మేరు లోనికి వచ్చి – అటు పిమ్మట చతుర్గంగ భావము.

ఆకాశ సముద్రమని ఏదయితే చెప్పబడుచున్నదో – దానిచే ఆకాశముతో సంబంధమును కలిగి ఉండే ఆకాశగామినీ గంగా ప్రాదూర్భూతమయినది. మరియు అది ఇంద్రుని (జ్ఞానము) గజము (జగము) ద్వారా అనగా జగత్తులోనికి వచ్చే జ్ఞానము ద్వారా సదా (ఎల్లప్పుడు) చలించునది, గమనము చెందునది అగుచున్నది. "గం గచ్ఛతీతిగంగా" అని గంగా శబ్దమునకు నిర్వచనము.

పరమేష్ఠీ మండలము నుండి వికసితమయి ప్రవృత్తమగుచూ ఆ అప్ (జల) సమూహరాశి ధ్రువ బిందు రూప విష్ణు పదమునందు ప్రవేశించుచున్నది. అదియే మరల వ్యోమకేశ రూప భగవాన్ రుద్రుని కేశపాశములందు ప్రవేశించి అక్కడ నుండి భూమిపై మేరు స్థానము నందు పడుచున్నది.

విష్ణు పదీత్వ, త్రిస్రోతత్వ మరియు సముద్ర గామినీ ఇవియే గంగ యొక్క లక్షణములు. ఈ ముఖ్య గంగా మూలతః నాలుగు రూపములందు నాలుగు పేరులతో సీతా, అలకనందా, చక్షు మరియు భద్రా (ఇవియే చతుర్గంగ అనబడుచున్నవి) వ్యవహరింపబడుచున్నవి.

పూర్వ సముద్రగామినీ సీతా (గంగా)

సీతా యొక్క ప్రవాహము చైనా దేశము నందు కలదు. అక్కడ అది హ్వాంగహూ, యాంగసీ మరియు మేకాంగ నామములతో తెలియబడుచున్నది.

ఉత్తర వాహినీ భద్రా (గంగా)

భద్రాయే భద్రసోమా అనబడుచున్నది. ఇది కూడా మూడు పాయలుగా (చీలికలుగా) ఉత్తర సముద్రములోనికి ప్రవేశించుచున్నది. ఆధునిక కాలము నందు 'ఓవీ', 'లీనా' మరియు 'ఇనీసే' పేరులతో తెలియబడుచున్నవి.

యక్షు - పశ్చిమ వాహినీ గంగా

భువనకోశమును తెలిసినవారు ఈ యక్షునే 'జంబూ' పేరుతో పిలిచెదరు. ఇది గంధమాదన పర్వతము నుండి వెలువడుచున్నది.

అలకనందా దక్షిణ వాహినీ (గంగా)

ఈ గంగకు ఏడు సహాయక నదులు కలవు. వీనిలో ఎడమ భాగము నందు వసోర్ధారా – సరస్వతీ – విష్ణు పాతాళీ – గరుడ – నందా మరియు కర్ణ నామములతో సహాయక నదులు కలవు. భగీరథ నిర్మిత దక్షిణ మార్గము నందు మందాకినీ ప్రవహించుచున్నది. దీనికి సర్వాధిక మహాత్మ్యము కలదు.

ఈ గంగలతో సంబంధము కలిగి 'ఎనిమిది ప్రయాగలు' కలవు. (ఎక్కడ యజ్ఞము చేయుట వలన ప్రకృష్ట ఫలము లభించునో ఆ స్థలమునకు ప్రయాగ సంజ్ఞ (గుర్తు) కలదు. ఆ ప్రయాగల పేర్లు కేశవ, విష్ణు, పాతాల, గరుడ, నంద, కర్ణ, రుద్ర మరియు దేవ ప్రయాగలు. క్రమముగా గంగలతో పాటు ప్రయాగల పేర్లు ఈవిధముగా కలవు. (1) భాగీరథీ – దేవ ప్రయాగ; (2) మందాకినీ – రుద్ర ప్రయాగ; (3) కర్ణగంగా – కర్ణ ప్రయాగ ; (4) నంద గంగా – నంద ప్రయాగ; (5) గరుడ గంగా – గరుడ ప్రయాగ; (6) పాతాళగంగ – పాతాల ప్రయాగ; (7) విష్ణు గంగా – విష్ణు ప్రయాగ; (8) సరస్వతీ గంగా – కేశవ ప్రయాగ.

భాగీరథీ గంగతో పాటు ఆకాశీయ స్వర్గమునందు బ్రహ్మణస్పతి యొక్క సంచరణ.

సూర్యునకు పైన బ్రహ్మణస్పతి ఆధిపత్యము నందు సోమము విరాజమానమయి ఉన్నది. ఆ సోమము విద్యుత్ రూపము అయి ఉన్నది. ఆ సోమ కిరణముల ద్రవిత రూపమే ఈ భగీరథీ గంగా అయి ఉన్నది. హిమాలయములందు గంగోత్రి ఆలయము ప్రక్కన గల భాగీరథీ నది యందు స్నానమాచరించుటకు సిద్ధము కాగా (నాకు, ఆచార్య వాసుదేవ) అక్కడి నీళ్ళు ఎలక్ట్రిక్ విద్యుత్ షాకు కొట్టినవి. నీటిలోనికి దిగలేక పోయితిని)

ప్రాణి మాత్రముల గాత్రమునందు బ్రహ్మణస్పతి నామక ప్రాణాత్మక విద్యుత్ రూప సోమము సూర్యుని ద్వారా సంచరితమగుచున్నది.

భూమిగత బిందు సరోవరము దాని ఆధునిక ప్రచారము కాంచన బాలక నామక సరోవరము కలదు. ఆ సరోవరము విష్ణు పదము నుండి ప్రచలిత అంబస్సు రూప జల సమూహము. విష్ణు పదము నుండి భగవాన్ రుద్రుని జటల యందు నిలిచి, అక్కడ నుండి పృధివి మీదకు పతితమగుచున్నది. ఆ అంబస్సుతో ఈ సరోవరము ఏర్పడు చున్నది.

అది బిందు సరోవరము. దాని నుండి భాగీరథీ గంగా అవతరించు చున్నది. అత్యంత సూక్ష్మబిందువులచే సరోవరము యొక్క ఉద్భవము అగుటచే దానిని బిందు సరోవరము అందురు. దీని నుండి వెలువడే అన్ని సరితల యొక్క జలము అమృత రసమయము, మేధాశక్తిని పెంచునది అత్యంత పవిత్రము అగుచున్నది.

బిందు సరోవరము యొక్క ముఖ్య జలము ఏదయితే కలదో, అది అలౌకికమయినది, అతి పుణ్యతమమయినది. అది కర్మబంధనములను వృద్ధిగావించే హృదయ గ్రంథులను మోచనము గావించే (విడిపించే) శక్తి కలిగి ఉన్నది.

ఆది గంగకు సప్తస్రోతతా
(మొదటి గంగకు ఏడు ప్రవాహములు)

భాగీరథీ గంగా తన అమృతమయ రసమును ఏడు ప్రవాహములుగా ఆదానము గావించి ఉన్నది. నళినీ, హ్లాదినీ మరియు పావనీ – ఇవి పూర్వ దిక్కునకు ప్రవహించే మూడు నదులు ప్రస్తుతము ఐరావతీ మరియు బ్రహ్మపుత్ర పేరులతో తెలియబడుచున్నవి. సీతా, చక్షు, మరియు సింధు నదులు పశ్చిమము వైపునకు ప్రవహించునవి. చక్షు నదియే సీతా, జంబూ నదులుగా ప్రవహిస్తూ ఆ తటము నందు నివసించే జనులకు త్రాగుటకు యోగ్యమగుచున్నది. ఆ జల ప్రభావముతో ప్రజల శరీరము నందు ఎప్పుడూ స్వేదము (చెమట) రాదు. దుర్గంధము ఉండదు. ఎప్పుడూ వృద్ధావస్థ ఉండదు. ఇంద్రియముల బలము క్షీణించదు. ఆ జలమును త్రాగడం వలన మనుష్యుల మనస్సు పూర్ణ ఆనందముతో స్వస్థముగా (ఆరోగ్యముగా) ఉంటుంది.

సింధూ యొక్క రెండు శాఖలు కలిసి ఇంధూ నదిగా ప్రసిద్ధి చెందెను. అది మానస సరోవరము నుండి పశ్చిమ వైపునకు పామీరు నుండి దక్షిణము వైపునకు వెళ్ళుచున్నది.

సప్త కుల పర్వతములు

మేరు పర్వతము ఏడు రూపములు కలది. అవి మహాకుల పర్వత, ఖండ పర్వత, కుల పర్వత, శాఖా పర్వత, పాద పర్వత, స్థూప పర్వత మరియు భూతల పర్వతములు.

స్థూపాది ఉదాహరణములు – శ్వేత పర్వత కైలాసము మరియు హిమాలయము లందు గౌరీ శంకర పర్వతము మొదలగునవి. ఎనిమిది దిశలందు విస్తరించిన వర్షముల ద్వారా ఎనిమిది పద్మ పత్రములు – ఇక్కడ వర్షము అనగా భారత వర్షము వంటివి.

ప్రకారాంతరముగ నాలుగు పద్మ పత్రములు

ఇలావృత వర్షమునకు చెందిన సీమా పర్వతము – ఉచ్ఛశిఖరము యొక్క మేరు హిమాలయము, శృంగీ మాల్యవాన్, గంధమాదన, హేమ కూట, ఋషభ, నీల మరియు శ్వేత అనబడు తొమ్మిది పర్వతములు. మేరు మండలాకారము. దాని మధ్య యందు కర్ణికా కలదు. అది బ్రహ్మ యొక్క సదనము.

ఇతిలోక సృష్టి ప్రకరణమ్

అథ ధర్మ సృష్టి – ధర్మమును నశింపజేసినచో అనగా ఆచరించనిచో అది జీవుని చంపివేయును. మనుష్యుడు తన ధర్మమును చంపివేసినచో, ఆ ధర్మము అతని మనుష్యతను చంపివేయును. "ధర్మ ఏవ హతోహన్తి, ధర్మో రక్షతి రక్షితః"

2. మహర్షికుల వైభవము :– విద్యా వాచస్పతి పం. మధుసూదన ఓఝూ వారి ద్వారా ప్రణీతమయిన "మహర్షికుల వైభవమ్" నామక మహత్త్వపూర్ణ గ్రంథము ముఖ్యముగ ఋషి తత్త్వమును నిరూపించుచున్నది. ఈ గ్రంథము నందు కశ్యప, వసిష్ఠాది ఏ ఋషుల యొక్క వివేచన కలదో, వారు ఋషి ప్రాణ నామముతో వ్యవహరింపబడుచుండిరా లేక శరీర ధారీ మనుష్యులా లేదా ఇంకేమైనా ఇతర అర్థములలో కూడ ఋషి నామము యొక్క ప్రయోగము జరిగినదా మొదలగు విషయముల ఐతిహాసిక మరియు వైజ్ఞానిక విస్పష్టీకరణ జరిగినది.

మొట్టమొదట మహర్షికుల వైభవము యొక్క ప్రకాశనము 1956 ఆంగ్ల సం॥ము నందు అయినది. దీని సంపాదనకత్వము మ.మ.పం. గిరిధర శర్మా చతుర్వేదీజీ గారు గావించిరి. వారి ద్వారానే ఈ గ్రంథము యొక్క సంస్కృత వ్యాఖ్య కూడ ఇవ్వబడినది. దానితో పాటు పం. దేవదత్త చతుర్వేదీ గారి హిందీ వ్యాఖ్య కూడ కలదు. ఈ గ్రంథ సంస్కరణము 'ఋషి శబ్దస్య చతుష్టయీప్రవృత్తిః అసల్లక్షణా, రోచనా లక్షణా, ద్రష్టృ లక్షణా, వక్తృ లక్షణా చేతి' ఈ పాఠముతో ప్రారంభమగుచున్నది.

రెండవ సారి గ్రంథ ప్రకాశనము 1961 ఆంగ్ల సంllము నందు జరిగినది. దీని సంపాదకత్వము పం. ప్రద్యుమ్న ఓఝా గారి ద్వారా గావించబడినది.

ఈ గ్రంథ సంస్కరణము "కశ్యపాత్ సకలం జగదిత్యాహుః" పాఠముతో ప్రారంభమగుచున్నది. గ్రంథము నందలి విషయములను తెలియజేయుటకు పం. ప్రద్యుమ్న ఓఝా గారే హిందీలో సారాంశమును వ్రాసి యుండిరి.

మూల గ్రంథము నందు ఋషి నిర్వచనము వశిష్ఠ ప్రాణము యొక్క అంతర్గతముగ లిఖించబడినది.

గ్రంథము యొక్క నామమును బట్టి స్పష్టముగా తెలియునది ఏమనగా మహర్షుల కులము యొక్క వైభవము వర్ణించబడినది.

విషయ సూచీ :– 1. కశ్యప; 2. వశిష్ఠ; 3. అగస్త్య; 4. భృగు అంగిరా; 5. అత్రి

పం. గిరిధరశర్మా చతుర్వేదీ గారి సంపాదకత్వము నంద ప్రకాశితమయిన మహర్షికులవైభవ గ్రంథము యొక్క విషయ సూచీ ఇంకా వివరణాత్మకముగ కలదు.

3. స్వర్గ సందేశ్ :– ఈ గ్రంథము నందు (1) భౌమ స్వర్గము; (2) దివ్య స్వర్గము; (3) పితృ స్వర్గము; (4) దేవ స్వర్గము – ఈ నాలుగు ప్రకారముల స్వర్గముల వివరణ స్పష్ట శాస్త్రీయ ప్రమాణములతో తెలియజేయబడినది. పుస్తకము ఎంతో సార గర్భితమయినది. జగద్గురు వైభవము ఇంద్ర విజయము మరియు స్వర్గ సందేశము ఈ మూడు గ్రంథముల వలన ప్రాచీన సమయము యొక్క దిగ్దర్శనము కలుగును. ఏ విషయము లుప్త ప్రాయము అయినదో దానిని ఎంతో సుస్పష్టము గావించెను.

4. ఇంద్ర విజయము :– ఈ గ్రంథము నందు (1) భారత పరిచయము (భౌగోళిక రహస్యమ్), (2) ఆర్యా దాసీయః (దస్యూపద్రవాభిజ్ఞానమ్), (3) విజ్ఞాన భవనమ్ (సూర్య సదనాభి జ్ఞానమ్), (4) దస్యు నిగ్రహః (దస్యు సంహార యుద్ధము), (5) విజయాభినందనః (యుద్ధశాంతి మహోత్సవః) – ఈ అయిదు ప్రకరణములు ఇవ్వబడినవి.

వీనిలో మరల అనేక ప్రసంగములు కలవు. భౌమ, దివ్య, శరీర ఈ త్రైలోక్యముల వివేచన, 'భారత వర్ష' మరియు 'హిందుస్థాన్' అనబడు రెండు నామముల వివరణ, పూర్వకాలము నాటి భారత వర్షము యొక్క సీమా (హద్దు), నదీ, పర్వతాదుల ప్రాచీన నామము మరియు స్థానము, భారత వర్షము యొక్క ప్రాకృత విద్యా, బుద్ధి, మరియు సమృద్ధివర్ణన మరియు లంకా ద్వీపము. మాలయ ద్వీపము లంక యొక్క ఒక అంశము అయి ఉండుట మరియు సింహాల ద్వీపము లంక కాదు అనెడి ఇత్యాది విషయములు అనేక ప్రమాణములతో సిద్ధము గావించబడినవి. ఆర్యులు బయట నుండి వచ్చిరి యనెడి ఈ కల్పనను కూడ యుక్తి ప్రమాణములతో నిర్మూల సిద్ధిగావించబడినది. దేవ యుగము నాటి ఆర్యులు మరియు దస్యుల ద్వాదశ (12) సంగ్రామములు కూడ వర్ణింపబడినవి. మరియు అనేక ప్రకారములయిన దివ్య శస్త్రములు మరియు ఔషధుల యొక్క విజ్ఞానము తెల్పబడినది. వైదిక ఇతిహాసము మరియు భూగోళము యొక్క అత్యంత విమర్శనాత్మక వివరణ కలదు. హిరణ్యగర్భనామక ఒక రంగుల చిత్రమును ఇచ్చి దానితో ఈ విషయమును ఎంతో సుస్పష్టముగ తెలియజేసిరి.

ఈ పుస్తక భూమికా మహా మహోపాధ్యాయ పం. శ్రీ గిరిధర శర్మాచతుర్వేదీ గారు లిఖించి, గ్రంథ విషయములను ఎంతో విస్పష్టముగావించి గ్రంథమును ఎంతో ఉపయోగకరమయినదిగా తయారు చేసిరి.

గురు ప్రవర శ్రీ శ్రీ విద్యావాచస్పతి పం. మధుసూదనజీ ఓఝూ గారు ఏ వేద విషయములకు సంబంధించి శతాధిక గ్రంథములను రచన గావించిరో, ఆ గ్రంథములను నాలుగు భాగములందు విభక్తము చేసిరి 1. యజ్ఞ, 2. విజ్ఞాన, 3. ఇతిహాస, 4. ప్రకీర్ణక. ప్రకీర్ణక విషయమందు వేదాంగ ధర్మశాస్త్రాది అనేక విషయముల సమావేశము కలదు. విజ్ఞానేతివృత్త వాదము నందు అయిదు ఉపాఖ్యానములు కలవు. వానిలో మూడవది ఈ 'ఇంద్రవిజయము' గ్రంథము దీనికి గల మరొక పేరు "భారత వర్షీయార్యోపాఖ్యానము".

గ్రంథ ఆరంభము నందు మూడు ప్రకారముల త్రిలోకీ యొక్క నిరూపణ కలదు. దివ్య, శారీర మరియు భౌమ. భౌమ త్రిలోకీయందు కూడ పృధ్వీ, అంతరిక్ష, దివ నామక మూడు భాగములు కలవు. దక్షిణ సముద్రమందు హిమాలయముల వరకూ పృధివీ లోకము అల్తాయిా పర్వతము నుండి ఉత్తర సముద్రము వరకు దివ్య లోకము. హిమాలయములు మరియు అల్తాయిా పర్వతముల మధ్య భాగము అంతరిక్షము. వీనికి అధిపతి అగ్ని, వాయు మరియు ఇంద్ర నామములతో ప్రసిద్ధి చెందిరి. ఈ త్రిలోకీను ప్రస్తుతము 'ఏసియా' అందురు. ఇది ఈశ్వర లేదా ఈశ సంబంధము కలిగినదై ఈశయా, ఆసియా అని రూపాంతరముగ పిలువబడుచున్నది.

స్వర్గము రెండు ప్రకారములుగ కలదు. ఒకటి సూర్య మండల రూప ద్యులోక స్వర్గము అనబడుచున్నది. రెండవది భౌమ స్వర్గము. ఈ రెండింటి యందు దేవతలు కూడ రెండు ప్రకారములుగ ఉందురు.

హిందుస్థాన్ శబ్దముతో ఏ దేశము ప్రస్తుతము పిలువబడుచున్నదో అది భారత యొక్క ఒక చిన్న అంశము అయి ఉన్నది. భారత వర్షమునకు చెందిన సింధుస్థాన్ (హిందుస్థాన్) మరియు పారస్థాన్ (పార్సీ) నామక రెండు విభాగముల విస్తృత వర్ణణ గావించబడినది. వీని యందు వైజ్ఞానిక ఇంద్ర, వరుణ మరియు మనుష్య శరీరధారీ ఇంద్ర, వరుణులు ఇరువురి యొక్క విస్తృత వివేచన కలదు.

జంబూ ద్వీపమునకు చెందిన ఎనిమిది ఉప విభాగముల భౌగోళిక వివరణ ఇవ్వబడినది.

వర్ణభేదములతో విద్యల భేదము కూడ నిరూపించబడినది.

ఈ పృథివీ మండలముపై దేవ, మనుష్య మరియు దేవవిరోధి అదేవుల ముగ్గురి దేశ విభాగము కలదు. అదేవులందు నాలుగు విభాగములు కలవు. దానవ, దైత్య, దస్యు మరియు పణి.

భారతకు చెందిన కొన్ని అద్భుత వైజ్ఞానిక శిల్పములు కూడ మంత్ర ప్రమాణములతో చూపబడినవి.

విజ్ఞాన భవన నామక మూడవ ప్రకరణము కలదు. వితస్తా మరియు సింధు నదుల మధ్య సరస్వతీ నామక నది కలదు. దీని ఒడ్డుపై సరస్వతీ పురము కలదు. ఈ సరస్వతీ పురము నందు వశిష్ఠాది ఋషులు ఒక విజ్ఞాన భవనము నిర్మించి, అందు ఒక సూర్యుని స్థాపించిరి.

చతుర్ధ ప్రకరణము 'దస్యు నిగ్రహ' మను పేరు కలది. ఇంద్రుడు ఎక్కడెక్కడ నివసించెనో, భోజనాది ప్రబంధము (ఏర్పాటు) ఏవిధముగా గావించబడినదో, ఏ ఏ విధముగా యుద్ధము గావించెను మొదలగు అనేక విషయములు దస్యులను సంహరించిన విధము వర్ణింపబడినవి.

విజయాభినందనము అయిదవ ప్రకరణము. వైదిక మంత్రము అనేక భావ గర్భితములు అయి ఉన్నవి.

దస్యులు వైజ్ఞానిక సూర్యుని అపహరించి, సిరియాదేశము నందు 'బాలబఖ' నామక భవనము నందు స్థాపించిరి. అనంతరము ఆర్యులు మరల కాశ్మీరు దేశము నందు సూర్యుని స్థాపించిరి. అది ప్రస్తుతము కూడ మార్తండ్ (మటన) పేరుతో ప్రసిద్ధి చెందినది. ఇంద్ర ద్వీపము ఐంద్రమన్ అండమాన్ అయినది.

నాగద్వీపః :- పురాయుగమున నాగవంశానికి చెందిన క్షత్రియుల సార్వభౌమ అధికారముగల నాగేశ్వర అని ప్రసిద్ధి చెందిన ద్వీపము మ్లేచ్ఛభాషాయుల అపభ్రంశమున నికోబార్ అయినది. గంధర్వ దేశము గాంధార దేశములు 'ఆఫ్ఘనిస్థాన్' గా ప్రసిద్ధి చెందినది.

విశ్వావసు ప్రభృతులు ప్రసిద్ధి చెందిన గంధర్వ రాజులు. వారి అధీనములో ఉన్న గాంధర్వ ద్వీప సంఘము (సమూహము) 'ఫిలిప్పిన్' శబ్దముతో దీవులుగా పిలువబడుచున్నది.

అసుర రాజుల లోకపాలుడయిన వరుణుని అధీనములో ఉన్న ద్వీపము అపభ్రంశముగ బోనియా అని పిలువబడుచున్నది. కసేరు మాన్, గభస్థిమాన్ దీవులు.

సింహళ ద్వీపమే తామ్రపర్ణి ద్వీపము. కుమారికా అనబడే భారతయోపద్వీప సంఘమును మ్లేచ్ఛ భాషములు 'ఇండియన్ ఆర్కిపెలాగో' అందురు.

గాంధార - మద్ర - పారద - పహ్లవ, కాంభోజ - శక - యవనాది దేశములన్నియు పౌరాణిక భువన కోశానుసారము భారత వర్షము నందలి అవాంతర దేశములు.

కామభోజా యధేచ్ఛా భోగ ప్రవణాః కాంభోజాః కాంభోజా అయ్యెను. అదియే 'కంబోడియా' గా ప్రసిద్ధి చెందినది.

శక్తాః శకః అయినది.

పణిస్థానము అపభ్రంశముచే ఫిలిస్థాన శబ్దముగ తదుపరి ప్రసిద్ధిచెందినది పణి జాతి వారు వాణిజ్య ప్రధాన అసురతతో యవనులుగ భారతీయ క్షత్రియుల మధ్య భేదము కలిగించిరి. యవన శబ్ధము గ్రీకు జాతికి చెందినది.

హైలేయాసుర జాతియే గ్రీకు నామము కలిగే గ్రీసు శబ్దము యవన శబ్దములతో వ్యవహరింపబడెను.

నయపాల చీనాంతరాల భూటాన్ దేశము మద్ర దేశము. ఐరావతీ చంద్ర భాగ ప్రాంతము మద్ర దేశము. రావణ కుంభకర్ణుల సోదరి శూర్పణక కైలడియా ప్రదేశానికి చెందిన కాలకేయులతో వివాహ సంబంధము కలిగి ఉన్నట్లు రామాయణములో

వ్యాఖ్యాతమై ఉన్నది. తతోపి (అందునా) పశ్చిమమమునకు చెందిన యహూదియా ప్రదేశము 'యవనా' అయినది.

ఉప ద్వీప ప్రసంగ ః

జంబూ ద్వీపము యొక్క అష్ట ఉపద్వీప భేదములు.

(1) ఆవర్తనః – వర్తానియా (ఇంగ్లేండ్ – స్కాట్‌లాండ్ – ఐర్లేండ్ ద్వీపములు)

(2) నార్మణక్ = నార్వే । స్వేదన్ ।

(3) మందర – హరిణో = నోవియా – జేమూల్యా

(4) పాంచజన్యః – జపాన్ = ద్వీప సంఘః (సాంఘాలియన్ – జేసో – నీఫన్ – సికోక – క్యూసూ – ఈ అయిదు పాంచజన్యము.

(5) చంద్ర శుక్లః = ఫిలిప్పయిన్ – ద్వీప సంఘము. చంద్రుడు గంధర్వ రాజు. శుక్లత్వమును కలిగి యుండుటచే చంద్ర శుక్లః అయ్యెను.

(6) స్వర్ణప్రస్థ = బోర్నియా – జావా ద్వీప సంఘము – సుమాత్రా, సింగపూర్, పీనాంగ, నికోబార్, ఐంద్రమన్.

(7) సింహళ ద్వీపము = సిలోన్ అని ప్రసిద్ధి చెందినది.

(8) లంకా ద్వీపము – లంకా దీవులు, మాల్దీవులు అని రెండుగా విభక్తమయి నష్ట ప్రాయమయినవి.

సింహళద్వీపమునకు పశ్చిమముగ అతి దూరముగ లక్ష – లక్క దీవులు గలవు.

భారతీయ భాషా ప్రసంగము

దైవీ, బ్రాహ్మీ భేదముతో భారతీయ భాషలు ద్వైవిధ్యము కలిగి ఉన్నవి.

భారతీయ ధర్మ స్వరూపము

యోధృతః సన్ ధారయతే స ధర్మః । స్వరూప సంపాదకో గుణో ధర్మః ।

ప్రజా సంరక్షణే దీక్షగా గ్రహించిన రాజు ధర్మ సంరక్షకుడుగా యుండెను.

ధర్మము రెండు విధములు – ప్రాకృతము, సంస్కృతము. ద్విజులు, విప్రులు, దేవులు, బ్రహ్మ అని నాలుగు కక్షలు (వర్గములు) గా బ్రహ్మ యుండెను.

విద్యా ప్రసంగః

మానసా – దైవిక – యాజ్ఞిక – భౌతిక భేదములతో విద్య నాలుగు విధములు.

నిగమ విద్యా విభాగః ॥	ఆగమ విద్యా విభాగః ॥
18	120
4 వేదాః = ఋగ్యజుః సామ అధర్వణ శృతయః	18 సంహితాః ఇతిహాసాదయో నానా ప్రకీర్ణ విషయాః ।
4 ఉపవేదాః = ఆయుర్వేద ధనుర్వేద గాంధర్వ వేద అర్థవేదాః ।	14సిద్ధాంతాః రసాయనాదయో వైజ్ఞానిక విద్యాః ।
6 వేదాంగములు = శిక్షాఛందో వ్యాకరణ నిరుక్త జ్యోతి కల్పాః ।	6 కల్పములు ఆన్నాయాః ఊ, పూ, ద, ప, ఉ, అ
4 ఉత్తరాంగాని = ఇతిహాస పురాణ న్యాయ మీమాంసాయోగాః ।	10యామళములు వృష్టి విజ్ఞానాది నైమిత్తిక విజ్ఞానాని ।
	8డామరములు–అభిచారాః సనివర్తనాః।
	64తంత్రాణి–మణి మంత్రౌషధయః ।
18	**120**

ఆత్మబల - ప్రదర్శినీ - తాలికా (పట్టిక)

1. మానస బలములు పదహారు మనః సంయమనమునకు చెందిన యోగబలసిద్ధులు ఎనిమిది

1. అణిమా
2. మహిమా
3. గరిమా
4. లఘిమా
5. ప్రాప్తిః
6. ప్రాకమ్యమము
7. ఈశిత్వము
8. వశిత్వము

2. ఇంద్రియ సంయమాద్ దివ్య దృష్టి సిద్ధయో అష్టే (ఎనిమిది)

9. అతీతానాగత జ్ఞాన జన్మాంతర జ్ఞానమ్
10. దూర పరోక్ష జ్ఞానమ్
11. సర్వభూతరూత జ్ఞానమ్
12. మనో విజ్ఞానమ్
13. భూగర్భ జ్ఞానమ్:
14. భువన జ్ఞానమ్
15. ఓషధీ ప్రభావ జ్ఞానమ్
16. తారా జ్యోతిః ప్రభావ జ్ఞానమ్

2. ధీంద్రియ (బుద్ధీంద్రియ) బలములు పదహారు హృదయ సంయమాత్ తపోబల సిద్ధులు ఎనిమిది

1. దేవసాక్షాత్కార ఛాయా పురుష సిద్ధిః
2. బలగా (కృస్యాభిధానా)
3. ఆత్మోత్క్రమ సాక్షాత్కారః
4. మృత పురుష సాక్షాత్కారః
5. విశ్వరూప దర్శనమ్ (విరాట్ రూప దర్శనమ్)
6. మాయా వ్యామోహనమ్
7. ఉపశృతి విద్యా
8. సంస్కారోపధానీ

2. ప్రాణ సంయమాద్-దేవబల సిద్ధులు ఎనిమిది

9. కాయ వ్యూహః।
10. పరకాయ ప్రవేశః।
11. ప్రాణ హారిణే।
12. మృత సంజీవినీ దైవీ శక్తిః।
13. స్థాణు సంజీవినీ।
14. ఛాయా నిగ్రహణీ।
15. ఆకృతి పరివర్తినీ।
16. లింగ పరివర్తినీ।

3. యాజ్ఞిక కర్మేంద్రియ బలములు(16)
నైగమియా మంత్ర బలసిద్ధులు (8)

1. సర్పా కర్షిణీ
2. అగ్నిజలస్తంభినీ ।
3. అక్షయ కరిణీ
4. నిగ్రహానుగ్రహణీ
5. పుత్ర సంజననీ పుత్రాష్ఠిః
6. ప్రావృషేణ్యా జలవర్షిణీ
7. అపోన పుత్రయమ్
8. మధువిద్యా

3. ఆగమీయ మంత్రబల సిద్ధులు (8)

9. మారణమ్
10. మోహనమ్
11. ఉచ్ఛాటనమ్
12. వశీకరణమ్
13. విద్వేషణమ్
14. స్తంభనమ్
15. ఆకర్షణమ్
16. సంరక్షణమ్

4. భూత బలములు (16)
మహౌషధి బల సిద్ధులు (8)

1. మృత సంజీవినీ గుటికా
2. సంజీవన కరణీ
3. విశల్య కరణీ
4. సావర్ణ్య కరణీ
5. సంధాన కరణీ
6. అరిష్ట భషజ్యా
7. డింభ ప్రసవినీ
8. బలాతిబలే

4. యంత్రబల సిద్ధులు (8)

9. దివ్య విమానం త్రి చక్రం రధాకారమ్
10 పుష్పక విమానం హంసరమో బద్వ్యష్ణః
11. సోమ విమానం నగరాకారమ్
12. సూత విమానం నౌకాకారమ్
13. హర్యశ్వ విమానం హయ యుగ్మాకారమ్
14. ప్లవ విమానం పక్ష్యాకారమ్
15. అమృతగవీ విశ్వరూపా
16. శిలాసంతరిణీ సంతరణ శిలా

అష్టసిద్ధులు (ఎనిమిదింటికి) అణిమ, మహిమా, లఘిమ, గరిమ మొదలగునవానికి సంబంధించిన జ్ఞానము గురువుగారు బ్రహ్మశ్రీ పం. చల్లా కృష్ణమూర్తి శాస్త్రీ గారి 'గీతా విజ్ఞానము' తెలుగు అనువాద గ్రంథము నందు మాదిరి ఉదాహరణలతో వివరింపబడినది.

ఇంద్రియ సంయమాద్ దివ్య దృష్టి సిద్ధయో అష్టౌ యథా –

అతీతానాగతజ్ఞానమ్ = భూత భవిష్యద్ జ్ఞానమ్ చిరకాలాతీత విషయములను ప్రత్యక్ష విద్య మానముగ గ్రహించడము. వశిష్ఠుడు దిలీపరాజుకు ఇవ్వబడిన కామగవి శాపమును దర్శించెను. వాల్మీకి ముని పరోక్షముగ రామ చరితము సర్వమును యథాతథముగ దర్శించెను. పాంతజల యోగ సూత్రములచే "ధర్మ లక్షణావస్థాపరిణామత్ర సంయమాదతీతానాగత జ్ఞానమ్" పేర్కొనబడినవి.

సంస్కార సాక్షాత్కారణాత్ పూర్వ జాతి జ్ఞానమ్ = మహాభారత యుద్ధము నందు ప్రవృత్తులయిన కర్ణ, దుర్యోధనాదుల జన్మాంతర అసుర యోనిత్వమును వేదవ్యాసుడు దర్శించి, ఆదిపర్వము నందు వర్ణించెను. శుకదేవుని పూర్వ జన్మము శుక పక్షిత్వము, శివ గౌరీ సంవాద శ్రోత్రుత్వము (వినుటయు) వర్ణింపబడినది.

అథ భవిష్యద్ జ్ఞానమ్ అనాగత జ్ఞానమ్ = సంబలగ్రామము నందు కల్కి భవిష్యత్తును భారతీయులు దర్శించిరి. పురాణములందు భవిష్యత్ రాజ వంశములు ప్రదర్శింపబడినవి. శూద్రులు బ్రాహ్మణాచారులుగను, బ్రాహ్మణులు శూద్ర వృత్తుల తోను సంచరించు కలి లక్షణములు భవిష్యత్ పురాణమందు ప్రదర్శింపబడినవి. కాలజ్ఞానముతో విద్యయాత్మనులు (ఆత్మ విద్యను కలిగి ఉన్నవారు) ఇతరుల మృత్యు కాలమును తెలుసుకొందురు. కాలజ్ఞానోపాయ భేదముచే ఛాయా పురుష సిద్ధి కాగలదు.

దూరాతిక్రాంత దర్శనమ్ శ్రవణమ్. దూర పరోక్ష దర్శనమ్=సంజయుడు హస్తినాపురము నందుండి వేద వ్యాసదత్త దివ్య దృష్టి ప్రభావముతో దూర దేశమయిన కురుక్షేత్రము నందు జరుగుచున్న యుద్ధమును యథాతథముగా దర్శించి ధృతరాష్ట్రునుకు వినిపించెను. శ్రీకృష్ణుడు ద్వారక యందుండియే ద్రౌపదికి దుశ్శాసనుడు గావించుచున్న వస్త్రాపహారణమును దర్శించెను.

భూగర్భ జ్ఞానమ్ :-మహౌషద సంస్కృత చక్షుషా అధోముఖముల గురించి తెలుసుకొనుట వలన భూతలాధస్థ (భూమిలోపల) పది అడుగులు పర్యంతము గల విషయములను సాక్షాత్కరించుకొనవచ్చును. దివ్యాంజన ప్రాధాన్యతతో దైవీ దృష్టిని గ్రహించి విషయములను సమావేశము గావించుకొనవచ్చును.

భువన జ్ఞానము:-సప్తలోక సంగ్రహశ్లోకము కలదు. పుణ్య దేశములలో నివసించుటవలన మృత్యు భయము ఉండదు.

ఆకృతి పరివర్తినీ :- విష్ణువు వరాహముగ, మోహినీగా మారిపోవడం.

లింగపరివర్తినీ :- శివుడు ఉమావనము ప్రవేశించుట సుద్యుమ్న రాజు స్త్రీత్వమును పొందెను.

నైగమీయ మంత్రబల సిద్ధులు ఎనిమిది

1. సర్పాకర్షిణీ :- జనమేజయ సర్పయాగము
2. అగ్ని స్తంభనీ విద్యా :- మంత్రముచే అగ్ని శీతలీకరణమగును. అటువంటి అగ్నిలో ప్రవేశించిన పురుషుడు దగ్ధము కాడు.

అష్టమణుల

1. ఇంద్రమణి; 2. జంగిడమణి; 3. ప్రతిసరమణి; 4. వరణ మణి; 5. దర్భమణి; 6. ఔదుంబర మణి; 7. శతవార మణి; 8. అస్తృత మణి.

నవ నిథయః

"మహాపద్మశ్చ పద్మశ్చ శంఖో మకర కచ్చపౌ ।
ముకుందకుంద నీలాశ్చ సర్వశ్చ నిథయోనవ" ॥

నిథి విశేషా అష్టామణః

ఆపశ్యతి ప్రతిపశ్యతి పరాపశ్యతి పశ్యతి ।
దివమంతరిక్షమాద్ భూమిం సర్వం తద్దేవిపశ్యతి ॥

దివ్యాస్త్ర తాలికా (పట్టిక)

దైవాస్త్రాణి - 16	యానాస్త్రాణి-16	భౌతాస్త్రాణి - 16	కర్మాస్త్రాణి - 16
1. బ్రహ్మ శిరోస్త్రమ్	17. స్కాంధాస్త్రమ్	33. మకరాస్త్రమ్	49. ఉన్మాదాస్త్రమ్
2. బ్రహ్మాస్త్రమ్	18. ప్రమథాస్త్రమ్	34. సాపర్ణాస్త్రమ్	50. స్తంభనాస్త్రమ్
3. పాశుపతాస్త్రమ్	19. వైనాయకాస్త్రమ్	35. భారుండాస్త్రమ్	51. కంపనాస్త్రమ్
4. వైష్ణవాస్త్రమ్	20. కూష్మాండాస్త్రమ్	36. ఉలూకాస్త్రమ్	52. జృంభణాస్త్రమ్
5. వారుణాస్త్రమ్	21. గణాస్త్రమ్	37. గాలణాస్త్రమ్	53. జంభకాస్త్రమ్
6. నారాయణాస్త్రమ్	22. గాంధర్వాస్త్రమ్	38. పాషాణాస్త్రమ్	54. మూర్ఛనాస్త్రమ్
7. ఐంద్రాస్త్రమ్	23. రాక్షసాస్త్రమ్	39. కాలకూటాస్త్రమ్	55. నిర్మాలనాస్త్రమ్
8. ప్రాజాపత్యాస్త్రమ్	24. పైశాచాస్త్రమ్	40. చక్రాస్త్రమ్	56. ఉత్పాతాస్త్రమ్
9. ఆగ్నేయాస్త్రమ్	25. భౌతాస్త్రమ్	41. ఐషీకాస్త్రమ్	57. ప్రస్వాపనాస్త్రమ్
10. వాయవ్యాస్త్రమ్	26. వైతాలాస్త్రమ్	42. బాలాస్త్రమ్	58. జ్వరాస్త్రమ్
11. కౌవేరాస్త్రమ్	27. శరభాస్త్రమ్	43. అతిబలాస్త్రమ్	59. భ్రామకాస్త్రమ్
12. పార్జన్యాస్త్రమ్	28. తార్ క్ష్యస్త్రమ్	44. ఔదుంబరాస్త్రమ్	60. అచేతనాస్త్రమ్
13. త్వష్టాస్త్రమ్	29. శావరాస్త్రమ్	45. రాజసాస్త్రమ్	61. మోహనాస్త్రమ్
14. కాలాస్త్రామ్	30. పైరవాస్త్రమ్	46. హైమనాస్త్రమ్	62. వైద్యుతాస్త్రమ్
15. యామ్యాస్త్రమ్	31. మాంతంగాస్త్రమ్	47. గుహ్యాస్త్రమ్	63. తిమిరాస్త్రమ్
16. దానవాస్త్రమ్	32. నాగాస్త్రమ్	48. శౌరాస్త్రమ్	64. తామసాస్త్రమ్

రామాయణోక్త ఏబది (50) దివ్యాస్త్రముల పట్టిక

1. 1. దండ చక్రమ్	7. 1. పినాకాస్త్రమ్	12. గాంధర్వాస్త్రమ్
2. ధర్మ చక్రమ్	2. నారాయణాస్త్రమ్	గాంధర్వదయితమ్
3. కాల చక్రమ్	3. ఆగ్నేయాస్త్ర	మానవమ్
4. విష్ణు చక్రమ్	శిఖరమగ్ని దయితమ్	13. పిశాచాస్త్రమ్
5. ఐంద్ర చక్రమ్	4. వాయవ్యాస్త్రమ్	పిశాచాదయితమ్
2. 1. ధర్మపాశః	5. హయగ్రీవాస్త్రమ్	మోహనమ్
2. కాల పాశః	6. క్రౌంచాస్త్రమ్	14. తామసమ్
3. వారుణపాశః	8. 1. విద్యాధరాస్త్రమ్	15. సౌమనమ్
3. 1. శుష్కాస్త్రశనిః	నందమసిరత్నమ్	16. సంవర్తమ్
2. ఆర్ద్రాస్త్ర శనిః	2. గాంధర్వాస్త్రమ్	17. మౌసలమ్
4. 1. మోదకీగదా	మోహానమ్	18. సత్యాస్త్రమ్
2. శిఖరోగరా	3. ప్రస్వాపనమ్	19. మాయాస్త్రమ్
5. 1. కంకాలముసల శక్తిః	4. ప్రశమనమ్	20. సౌరాస్త్రం
2. కాయాలకింకణీ శక్తిః	5. సౌమ్యమ్	తేజ, ప్రభం, పర
6. 1. వజ్రాస్త్రమ్	6. వర్షణమ్	తేజోపకర్షణమ్
2. శైవాస్త్రమ్	7. శోషణమ్	21. సౌపాస్త్రమ్
3. శూలవతాస్త్రమ్	8. సంతాపనమ్	శిశిరమ్
4. బ్రహ్మశిరోస్త్రమ్	9. విలాపనమ్	22. త్వష్టాస్త్రమ్
5. ఐషీ కాస్త్రమ్	10.మాదనమ్	దారుణమ్
6. బ్రహ్మాస్త్రమ్	11.కందర్పాస్త్రమ్	మగాస్త్రమ్
	కందర్పదయితమ్	దారుణమ్
		శీతేషు – మానదమ్

ఏబది దివ్యాస్త్ర సంహారములు (50)

1.	సత్యవాన్	18.	స్వనాభః	35.	ప్రిత్యః
2.	సత్యకీర్తిః	19.	జ్యోతిషమ్	36.	సౌమనసః
3.	ధృష్టః	20.	శకునమ్	37.	విధూతః
4.	రమసః ప్రతీహార తరః	21.	నైరాస్యః	38.	మకరః
5.	అపరాన్ముఖమ్	22.	విమలః	39.	పరవీరః
6.	అవాన్ముఖమ్	23.	యోగధరః	40.	రతిః
7.	లక్ష్యః	24.	వినిద్రః	41.	ధనమ్
8.	అలక్ష్యః	25.	దైత్యః	42.	ధాన్యమ్
9.	ధృడనాభః	26.	ప్రదమతః	43.	కామరూపః
10.	సుమనః	27.	శుచిబాహుః	44.	కామరూపోః
11.	దశాక్షః	28.	మహాబాహుః	45.	మోహాః
12.	శతవక్త్రః	29.	నిష్కలిః	46.	ఆవరణమ్
13.	దశశీర్షః	30.	విరూచిః	47.	జృంభకః
14.	శతోదరః	31.	సార్చిమాలీ	48.	సర్పనాధః
15.	పద్మనాభః	32.	ధృతిమాలీ	49.	పంధానః
16.	మహానాభః	33.	వృత్తిమాన్	50.	వరుణః
17.	దుందునాభః	34.	రుచిరః		

అష్టాదశాస్త్ర (18) భాషానామ తాలికా (పట్టికా)

సంఖ్య	సంస్కృతం	పర్యాయము	హిందీ	విశేషః
1.	ఖడ్గః సచర్మా	కృపణః ఋష్టిః అసిః, కరవాలము	తర్వార్–ఖాండా	
2.	ధనుఃసశరమ్	చాపః, ధన్వః	ధనుష్–కమాన్	
3.	పరిఘః కాలదండః	పరిఘతినః	లాఠీ	లోహ్‌బద్ధోహస్త
4.	పట్టిశమ్	–	శేల	ప్రమాణ లగుడః
5.	తోమరః	సర్వలా	గుగ్గాజ్	(చేతి ప్రమాణ లోహ
6.	కున్తః	ప్రాసః	భాలా, భల్లమ్	దండము కర్ర)
7.	ఖేటః	ఈలో కరవాలీ	కటారీ గుప్తీ	
8.	గదా	–	గుర్జ	
9.	పరశుః	పరశ్వధః స్వధితాం కుటార్	ఫరసా కుఠార కుల్హాడీ	
10.	చక్రమ్	–	చక్ర	
11.	శూలమ్	–	శూల	
12.	శక్తిః	–	వర్ఛీ	
13.	ముద్గరః కూటముద్గరః	కాసః	ముగధర	సౌతతి మహారాష్ట్ర భాషా
14.	పాశః	ధనఃద్రఘణః	ఫాంసే	
15.	హాల ముసలమ్	–	హాలముసల	
16.	బింది పాలః	సృగః	గోప్యాటేలవాంస	రాయిని విసిరే త్రాడుతో చేయబడిన యంత్రం
17.	చురికా	శస్త్రీ, అసిపుత్ర	ఛురీ ఛురా	
18.	శతఘ్నీభుషుండా	–	తోప–బందూక్	

ఇతి క్షాత్ర వీర్యాఖ్యానమ్

అథార్యదాసీయ ద్వితీయ ప్రసంగము

విశ్వామిత్రో జాహ్నవీ ప్రాంత క్లుప్తాం రాజస్థానే స్వేకృతాం యజ్ఞశాలామ్ ।
త్యక్త్వాఽరణ్యే స్వాశ్రమం కల్పయిత్వా యజ్ఞం పూర్వసామ్రేనక్లుప్తమ్ ॥

దేవాసుర ద్వాదశ మహాసంగ్రామములు

1 2 3 3 4
ఆడీబక, కోలాహల, హోలాహల, జలధి మందనాన్యేవమ్ ।
5 6 7 8 9 10
త్రైపుర, మాంధక, తారక, వార్త్ర, ధ్వజ యుద్ధ, బలిబందాః ॥
11 12
హైరణ్యాక్ష, నృసింహావేతీ ద్వాదశ పురాయుగే జాతాః ।
దేవాసుర సంగ్రామా ఇతరేప్యభవన్నితః క్షుధా॥

నారద సుపాంచరాత్రే పంచవిధం జ్ఞాన మాఖ్యాతమ్ ।
నిర్విషయం యజ్జ్ఞానం పరతత్వం బ్రహ్మ తచ్ఛుద్వమ్ ॥

సోమోచ్ఛేదకాసుర ప్రతియోధార్థం గంధర్వ వినియోగః

గంధర్వాస్తే పూర్వమాసన్ హిమాద్రీద్రౌణ్యావాసా నృత్యగీతానురక్తాః ।
తేషాం వృత్తిం తాం నివత్రార్థ యోద్ధుం వృత్తిం తేషాం కల్పయామాసదేవః ॥

క్షుద్ర గంధర్వులు8	ప్రాథేయ గంధర్వులు 10 30 000 000	మానేయ గంధర్వులు 16 60000000	దివ్య గంధర్వులు 11
1. హాహాః	1. సిద్ధః	1. భీమః	1. అంగారిః
2. హూహూః	2. పూర్ణః	2. భీమసేనః	2. అంభారిః
3. హంసః	3. బర్హి	3. ఉగ్రసేనః	3. అభ్రాజః
4. గోమాయుః	4. పూర్ణాయుః	4. కలి ః	4. మూర్ధన్వాన్
5. నందీ	5. బ్రహ్మచారీ	5. పర్జన్యః	5. కృధుః
6. తుంబురః	6. రతిగుణాః	6. గోపతిః	6. సూర్యవర్చాః
7. చిత్రసేనః	7. సుపర్ణః	7. ప్రయుతః	7. కృశానుః
8. విశ్వావసుః	8. భానుః	8. ధృతరాష్ట్రః	8. హస్తః
	9. చంద్రః	9. సూర్యవర్చాః	9. సుహస్తః
	10. విశ్వావసు	10. వరుణః	10. స్వాన్చీ
		11. సుపర్ణః	11. విశ్వావసుః
		12. అర్కపర్ణః	
		13. వశీ	
		14. శాలి శిరాః	
		15. నారదః	
		16. చిత్ర రథః	

సోమరస గుణ ప్రకాశకావేదమంత్రాః

బుద్ధిః శౌర్య సమృద్ధీ బలమారోగ్యం మహత్వమభయత్వమ్ ।
రిపుదమనక్షమతా సుఖదీర్ఘాయుష్టవే జయశ్చ సోమేన ॥
ఇంద్ర భవనే ప్రత్యహం త్రింశతః సోమ సరసాముపయోగః ।
వల్లీ – ప్రతాన రూపాక్షు పరూపా వా భవేచ్ఛ సోమ విదా ॥
సోమ రసోఽ యం పీతో దివ్యం దృష్టిం మనోగతాం కురుతే ।
భూతం భవ్యం చార్ధం దూర పరోక్షం చ దర్శయతి ॥
అధ విజ్ఞాన భవనం తృతీయః ప్రసంగః ।
పురాయాగే దివ్యప్రాణ పరీక్షణార్థం విజ్ఞాన శాలా నిర్మాణమ్
అధ దస్యు నిగ్రహోశ్చతుర్థః ప్రక్రమః ॥
భారతీయార్యరాష్ట్ర వైదేశికానార్య దాసానామాక్రమణమ్ ।
దస్యూనాముపద్రావకాణాం పునరాక్రమణమ్ ।

ఇంద్రస్యాతిథ్య పరిచర్యా ।

బుభురథ విభ్వావాజః పూషావైతస్య దేవరాజస్య ।
సహభోజనే నియుక్తాః పర్వత హర్యశ్వపూర్వకాశ్చాన్యే ॥
ఇంద్రస్య పాన భోజన సమయే తత్ర చ మరుద్గణః సర్వః ।
పిబతి చ సోమ మపూపం భుంక్తే చానుగ్రహోదైంద్రాత్ ॥
సర్వేషాం సోఽ ధ్యక్షో విశ్వామిత్రో మహార్షిరింద్రం తమ్ ।
ఆమంత్ర్య సూక్త వాకైర్మ దువాకై శ్చోపచరతి స్మ ॥

వీరపాన ప్రమహే విశ్వామిత్ర కృతోదస్యువధాభ్యర్థనా సూక్త పాఠః ।

పంచాశత సహస్ర దస్య నిగ్రహణమ్ ।

పూర్వైమ్లేచ్ఛా ఆహురేకే 'పతాన' స్యాపభ్రంశాత్తం పటానేతి శబ్దమ్ ।
కిన్త్వేకస్యాసీత్పతానత్వమిష్టం నైతీ సర్వై తస్య వంశే ప్రసూతాః ॥
అథేంద్ర విజయాభినందనం పంచమః ప్రక్రమః ప్రారభ్యతే ।

(1) విజ్ఞాన శాలాయాం భారతీయార్యైః కృతః కృతజ్ఞతాసూచకో విజయ మహోత్సవః
సారస్వతే సూర్య సదనే విజయాభినందన మహోత్సవః ప్రమహాఖ్యః ।

వర్షాగిరాణామాత్మ సమర్పణమ్ ।

ఇంద్ర విజయాభినందనే వర్షాగిరాణాం కృత్సహయోగేనాత్మ సమర్పణం సూక్తమ్।
సారస్వత్యాఖ్య బ్రహ్మీ సూర్య ప్రతి నిధేనాబ్రాహ్మీ సూర్య ప్రతిష్ఠాపనా ।
బ్రహ్మకుండ సమీపస్థా చిత్రాదిత్యస్య మధ్యతః ।
ప్రతిష్ఠా సాగరే చిత్రా నదీ చిత్ర పదోచ్యతే ॥

గ్రంధ సంపూర్తిః ॥

ఇతి మధుసూన విద్యావాచస్పతి ప్రణీతస్య బ్రహ్మ విజ్ఞాన శాస్త్ర సంబంధినో విజ్ఞానేతివృత్త వాదస్య ద్వితీయ పర్వణి భారతవర్షీ యార్యోపాఖ్యానే ఇంద్రవిజయాభినందనం నామ పంచమః ప్రసంగః సంపూర్ణః ।

మధుసూదన కృత ఆర్య విజయకావ్యం సంపూర్ణమ్ ॥

2. ఉక్థ వైరాజికము

1. సదసద్వాదము :– ఈ గ్రంథము నందు సత్ (రసము), అసత్ (బలము) మరియు సదసత్ (రసబలములు). ఈ మూడు తత్త్వములు సృష్టికి మూలాధారముగ భావించబడి వాని వైజ్ఞానిక వివేచన గావించబడినది. మరియు ప్రసంగవశమున జాగ్రథ, స్వప్న, సుషుప్తి, మోహ, మూర్ఛా, మృత్యు మరియు మోక్షము ఈ ప్రకారము జీవాత్మకు చెందిన ఏడు (7) అవస్థల వర్ణన కలదు.

2. వ్యోమవాదము :– ఆకాశమే సృష్టి యొక్క ప్రభవ, ప్రతిష్ఠా మరియు ప్రలయ స్థానము అయి ఉన్నది. దీని వివేచన కలదు.

3. అపరవాదము :– కాల, స్వభావ, నియతి, యదృచ్ఛా, భూతయోని మరియు పురుష ఈ ఏడు తత్త్వముల పారస్పరిక సంయోగముతో విశ్వము యొక్క ఉత్పత్తి సమర్థన గావించబడినది.

4. ఆవరణ వాదము :– వయ, వయున మరియు వయోనాధ నామక మూడు తత్త్వములచే సృష్టి ఉత్పత్తి తెల్పబడినది. వస్తు ఉపాదాన రూప ప్రాణమును వయ అనియు, వస్తువును 'వయనమ్' అనియు, మరియు పరిచ్ఛేదమును వయోనాదము అందురు. ఈ మూడు తత్త్వముల దార్శనిక వివేచన గావించబడినది.

5. అంభోవాదము :– జలమునకు జగత్తు యొక్క ఉత్పత్తి మరియు ప్రళయ కారణము చెప్పబడి, జలము యొక్క ఘన, తరళ మరియు విరళ అవస్థలను తెలియజేసి, దాని మూలకారణత సిద్ధము గావించబడినది.

6. అహోరాత్ర వాదము :– ప్రకాశము (అహస్సు) మరియు తమస్సు (రాత్రి) ఈ రెండు తత్త్వముల జ్ఞాన, అజ్ఞానాది 10 (పది) భేదములు మరియు వాని నుండి సృష్టి ఉత్పత్తి వర్ణన కలదు. ప్రసంగ వశముగ సూర్య, పృధ్వీ స్థిరత్వ, చలత్వముల వేదానుకూల విమర్శ చేయబడినది మరియు మూలాత్మా, హంసాత్మా, శివాత్మా ఈ మూడు భేదములలో

విభక్తమయిన మూడు ఆత్మల సువిశధ నిరూపణ కలదు.

7. సంశయ తదుచ్ఛేద వాదము :- సృష్టి విషయము నందు ఎన్ని మత భేదములు ఉన్నవో, వాని నిరూపణ చేసి, నిరాకరణ గావించబడినది. పరమేశ్వర, ఈశ్వర, జీవ, ఆత్మా, సుఖ, దుఃఖ, జన్మ, మృత్యు, ఉపాసనా, మోక్షాది అనేక దురూహ విషయముల నిరూపణ చేసి వైజ్ఞానిక రీతితో సమాధానము ఇవ్వబడినది. ఈ గ్రంథము యదార్థముగ బ్రహ్మ విజ్ఞాన విషయముల సంశయములను తొలగించే ఉత్తమ వివేచన పూర్ణము, ఎంతో ఉపయోగకరము అయినది.

8. రజోవాదము.

9. అమృతమృత్యువాదము.

10. దైవ వాదము.

1. విజ్ఞానోపక్రమాధికారః షట్ పర్వాప్రథమః కాండ :-

1. మూలోపనిషత్ = బ్రహ్మ కర్మోపనిషత్ (2)
2. కృష్ణోపనిషత్ = కృష్ణ త్రిసత్యోపనిషత్ (3)
3. పూర్ణోపనిషత్ = పూర్ణ ద్విసత్యోపనిషత్ (2)
4. ప్రత్యయోపనిషత్ = ప్రత్యయైక సత్యోపనిషత్ (1)
5. పురుషోపనిషత్ = ప్రాణైక సత్యోపనిషత్ (1)
6. యజ్ఞోపనిషత్ = యజ్ఞైక సత్యోపనిషత్ (1)

2. సంశయాధికారో ద్విపర్వా మధ్యమః కాండ :-

7. సంశయోపనిషత్ = సందిగ్ధ సర్వోపనిషత్ (×)
8. మిథ్యోపనిషత్ = సర్వాసత్యోపనిషత్ (o)

3. సంశయోచ్ఛేదాధికారో ద్విపర్వా ఉత్తమః కాండ :-

9. విశిష్టోపనిషత్ = విశిష్ట త్రిసత్యోపనిషత్ (3)
10. ఈశ్వరోపనిషత్ = ఈశ్వరైక సత్యోపనిషత్ (1)

అథప్రథమకాండ సూచీ - శ్లోకములు

1. తత్రాదౌ మూలోపనిషత్ ప్రథమం పర్వ 18

1. ఆభూ-అభ్వ అనునవి జగత్తునకు రెండు మూలములు
2. ఆనందః చేతనా - సత్తా అనునవి ఆభూ రూపములు
   కర్మ-రూప-నామ అనునవి అభ్వరూపములు.
3. ఆనంద - చేతనా - సత్తానాం నిరుక్తయః
4. అభ్వత్రయ నిరుక్తిః
5. అభ్వత్రయాభుత్రయాభ్యా కభావ్యమ్
6. అభ్వైవైకంవా, అభ్వమేవైకంవా, ఉభయం వేతి మతత్రయ విభాగః

2. అథ కృష్ణ త్రిసత్యోపనిషత్ చతుఃఖండా ద్వితీయం పర్వ

1. ప్రథమ సచ్చిదానంద ఖండము నందు పదునెనిమిది సూత్రములు
2. ద్వితీయ జీవేశ్వర ఖండము నందు నాలుగు సూత్రములు
3. తృతీయ దుఃఖ ప్రతిపత్తి ఖండమందు పంతోమ్మిది (19) సూత్రములు
4. చతుర్థె ఉపాసనా ఖండే పంచ సూత్రాణి (5)

3. అథ పూర్ణ ద్విసత్యోపనిషత్ త్ర్యయధికార తృతీయ పర్వము ప్రారంభము

1. ప్రథమ బ్రహ్మ కర్మాధికారము నందు తొమ్మిది సూత్రములు (9)
2. ద్వితీయ బ్రహ్మ కర్మణ సంబంధాధి కారే చత్వారింశ (40) సూత్రములు
3. తృతీయే బ్రహ్మ కర్మాబ్రాం సృష్టిక్రమాధికారే త్రయోదశ (13) సూత్రములు

అథప్రత్యయైక సత్యోపనిషత్ చతుర్ధ పర్వము పది సూత్రములు

అథ ప్రాణైక సత్యోపనిషత్ పంచమ పర్వము పదమూడు (13) సూత్రములు.

అథయజ్ఞైక సత్యోపనిషత్ – ఎనిమిది సూత్రములు.

తత్రప్రాణోర్గన్నానామన్యోన్య పరిగ్రహస్య యజ్ఞత్వం.

వాజసనేయానామ్ (9 నుంచి 23 సూత్రములు)

అథమధ్యమకాండ పర్వసూచీ

అథసందిగ్ధ సర్పోపనిషత్ – పదిహేను (15) సూత్రములు

అథ అసత్యోపనిషత్ – పదమూడు (13) సూత్రములు

అథ ఉత్తమకాండ విషయసూచీ

విశిష్టత్రి సత్యోపనిషది

సర్వాసత్యవాద ప్రతివాదస్య ప్రథమఖండస్య విషయాః

1. నాస్తికత్వ ప్రతివాదము - అయిదు సూత్రములు (5) 1 - 5
2. ఆత్మనాస్తిత్వ ప్రతివాదము - 6-10 సూత్రములు
3. ప్రేత్యభావ నాస్తిత్వ ప్రతివాదము - 11-17 సూత్రములు
4. సాంపరాయిక మాగనాస్తిత్వ ప్రతివాదము (18-29) సూత్రములు
5. పరలోక నాసిత్వప్రతివాదము (30 - 39) సూత్రములు

అప్రామాణ్యవాద ప్రతివాదస్య ద్వితీయఖండ విషయములు

1. జ్ఞాన ప్రామాణ్యసిద్ధి
2. ప్రత్యక్ష ప్రామాణ్య స్థాపనమ్
3. మనః ప్రామాణ్య సిద్ధి

అథ జీవ జగత్ సంశయవాద ప్రతివాదస్య తృతీయ ఖండస్య విషయాః

1. జీవసిద్ధివాదము - (1-7) సూత్రములు
2. జగత్‌సిద్ధివాదము - (8-10) సూత్రములు
3. నానాత్వైకత్వవాదము - (11-17) సూత్రములు
4. జ్ఞాన సిద్ధి వాదము (18-22) సూత్రములు

అథేశ్వర - జగత్ - సంశయవాద - ప్రతివాదస్య చతుర్థ ఖండస్య విషయాః

1. ఈశ్వర సిద్ధివాదము (1-3) సూత్రములు
2. ప్రశ్నోద్ధారవాదము (4-5) సూత్రములు
3. సాధర్మ్య వైధర్మ్య వాదము (6-19) సూత్రములు

అథ పరిశిష్టవాదస్య పంచమ ఖండస్య విషయాః

1. జ్ఞాన విషయోర్భేదా భేదవాదః (1–3) సూత్రములు
2. జ్ఞాన సత్తయో రంగాంగీవాదః (4–6) సూత్రములు
3. ఈశ్వర జీవ జగతాం ద్వైతా ద్వైతవాదః (7–8) సూత్రములు
4. ఉపాసనావాదః (9–18) సూత్రములు

అథ ఈశ్వరైక సత్యోపనిషది విషయాః (1–5) సూత్రములు

సంశయతదుచ్ఛేద వాద విషయాను క్రమణికాసంపూర్ణా !

దశవాద రహస్యము :- ప్రస్తుతము షడ్ దర్శనములు ఏవిధముగా ఉన్నవో, అదే విధముగ వైదిక కాలము నందు దశవాదము ప్రచలితమయి ఉండెను. ఆ దశవాదములను సంక్షేపము నందు వివరణ ఇచ్చి దాని రహస్యము తెల్పబడినది. దాని వలన దశవాదముల విషయసారము తెలియగలదు.

(3) ఆర్యహృదయ సర్వస్వము

(గీతా విజ్ఞాన భాష్యము)

1. ప్రథమ రహస్య కాండ :- గీతాచార్య శ్రీకృష్ణ, గీతా నామ రహస్యము, శాస్త్ర రహస్యము మరియు విషయ రహస్యము. వీని వైజ్ఞానిక వివేచన గావించబడినది. భగవద్ గీతా మరియు ఉపనిషద్ ఈ మూడు శబ్దముల (విస్తృత) రోచక వ్యాఖ్య కలదు. గీత యొక్క ఉపదేశము మౌలికమయినది అని నిర్దేశించబడినది. గీతను ఉపనిషద్ అని ఎందుకు అందురు? దీని పై ప్రకాశనము గావించబడినది. గీతా విజ్ఞాన శాస్త్రము అను దాని ఉపపాదన కలదు. ఆత్మ ఏ వస్తువు అయి ఉన్నది? ఆనందమయ ఆత్మ యందు శోకము ఎందుకు కలుగుచున్నది? జీవుడు బ్రహ్మ రూపము ఏవిధముగా అగును? ఈవిషయముల వైజ్ఞానిక వివేచన గావించి గీత యొక్క ముఖ్య ప్రతిపాద్యము బుద్ధి యోగము అయి ఉన్నది. అనుదాని స్వరూప ప్రదర్శన గావించబడినది. జావావాలీ యందు ఏ 70 శ్లోకముల గీత లభించినదో దాని పాఠ ప్రదర్శన మరియు దానిపై ఆలోచనా గావించబడినది. వైశేషిక, సాంఖ్య మరియు వేదాంత విషయ విభాగము ఎంతో చక్కని ప్రక్రియతో వ్రాయబడినది. ఆత్మకు సంబంధించిన 18 భేదములు మనో రంజకముగ నిరూపించబడినవి. షట్ (ఖ) కర్మ ఏమీ? అనునది చక్కగా తెల్పబడినది. ఇంకా ఎన్నో గహన విషయముల అద్భుత వివేచన మరియు ప్రతిపాదన కలదు. మ.మ.పం. గిరిధర శర్మా చతుర్వేదీ గారిచే వ్రాయబడిన హిందీ భాషా భూమికా యందు సవిస్తారముగ ఇవ్వబడినది.

2. ద్వితీయ మూలకాండ :- విషయ ప్రవేశము కొరకు ప్రథమము నందు సంస్కార శబ్దము యొక్క రహస్యమయ వివేచన కలదు. ప్రథమ కాండోక్త బుద్ధియోగము యొక్క స్వరూపము మరల విశేషముగ ప్రదర్శించబడినది. మరియు బుద్ధి యోగమునకు చెందిన నాలుగు లక్షణములు గీత యందు ఎక్కడెక్కడ వచ్చినవో వానిపై సంక్షిప్త సంకేతము కలదు. రాజర్షి విద్యా, సిద్ధ విద్యా, రాజ విద్యా మరియు ఆర్ష విద్యా వీని నామాంతరము

వైరాగ్య యోగము, జ్ఞాన యోగము, భక్తి యోగము, మరియు కర్మ యోగము ఈ నాలుగు విద్యల సంకేతము గావించి, భగవంతునకు ఏ విద్యపై (రాజర్షి విద్యా) విశేషమయిన ప్రీతి కలదో నిర్దేశించబడినది. ఏ ఏ విద్యలందు ఎన్ని ఉపనిషత్తులు కలవు, ఏ ఏ ఉపనిషత్తులందు ఎన్ని ఉపదేశములున్నవి, మరియు ఏ ఏ ఉపనిషత్తులందు ఎన్ని శ్లోకములు కలవు, వీని పట్టిక ఇవ్వబడినది. దీని భూమికా మ.మ.పం. గిరిధర శర్మా చతుర్వేదీ గారు సంక్షిప్తముగా వ్రాసిరి.

3. తృతీయ ఆచార్యకాండ :- ఈ గ్రంథము నందు గీతా చార్య భగవాన్ కృష్ణుని నిరూపణ కలదు. ఈ కాండ యందు 9 ప్రకరణములు ఉన్నవి. వానిలో మూడు ప్రకారముల కృష్ణుడు వాని యందు అయిదు విధముల మహాపురుష లక్షణము తెల్పబడి వాని యందు జగద్గురుత్వము నాలుగు ప్రకారముల కృష్ణునితో నిర్దేశించబడినది. నవ (తొమ్మిది) కృష్ణ భేదముల నిరూపణ చేయుచూ, నిర్గుణ గుణాతీతుని కృష్ణుడు అని ఎందుకు పిలిచెదరు? అనుదాని అద్భుత ఉపపత్తి చేయబడినది. అదేవిధముగ కృష్ణునందు అచ్యుత భగవత్త్వము తృతీయ లక్షణము యొక్క సమన్వయము చూపుచూ, ప్రత్యేకముగా ఆత్మ యొక్క పదహారు (16) కళలు నిరూపించబడినవి. ఈశ్వర మరియు జీవుని అంశాంశీభావము అయిదు ప్రకారములుగ ఉపపత్తి చూపబడినది మరియు అయిదింటి యందు ఉపనిషత్తుల ప్రమాణము ఇవ్వబడినది. మూడు విధముల జీవులందు దంశ, మశక, క్రిమి మొదలగు అస్థిరహిత ఆగతిక జీవుల స్వరూపము సంక్షేపముగ చూపబడి సాంసారిక జీవుల నిరూపణ రహస్యమయము చేయబడినది. యజ్ఞము నందలి ఆహుతి యొక్క ఎంతో రహస్యమయ వర్ణన కలదు. భీష్మ, వ్యాస మరియు నారదాది ఆ సమయమునకు చెందిన నేతలు కృష్ణుని యందు మహాలక్షణములను చూసి వానిని పరమాత్మగ తెల్పిరి యనెడి విషయము ప్రతిపాదించబడినది. పరమేష్ఠీ మండలాధిష్ఠాత దివ్య విష్ణువు మరియు మానుషావతార భగవాన్ కృష్ణునకు పూర్ణ సమానత కలదు అని తెల్పి, విష్ణు మరియు కృష్ణునకు కృష్ణ (నలుపు) వర్ణము ఎందుకు ఉన్నది, దీని అద్భుత

రహస్యము ప్రదర్శింపబడినది. ఈ కాండము నందు ఎన్నో అద్భుత మరియు మహత్వ విషయములు కలవు. వానిని సంక్షేపముగా ఇక్కడ వివరణ ఇచ్చినప్పటికినీ ఎంతో విస్తారముకాగలదు. ఈ కారణముగ కొంత దిగ్దర్శనము చేయబడినది.

ఈ కాండకు మ.మ.పం. శ్రీ గిరిధర్ శర్మాచతుర్వేదీజీ ప్రారంభము నందు హిందీ భాషలో భూమికాను వ్రాసి పూర్తి వివరణ ఇచ్చిరి. తదుపరి సంపూర్ణ గ్రంథ సారాంశము కూడ విశద రూపముతో హిందీ భాషయందు వ్రాసిరి.

4. చతుర్థ హృదయకాంద :- గీత యందలి 24 ఉపనిషత్తులు మరియు 160 ఉపదేశములు ద్వితీయ మూలకాండ యందు తెల్పబడినవి, ఏవయితే కలవో, వానినే ఈ చతుర్థ హృదయకాండము నందు వ్రాయడం ప్రారంభించిరి. కాని, పైన తెల్పబడిన 24 ఉపనిషత్తులందు ఒక ఉపనిషత్తు మరియు దాని యందు గల ఉపదేశములు వరకు పూర్తి అయినవి మరియు కొన్ని కూడ ఇవ్వబడినవి. ఇంతేగాక, చివరలో 'సత్యకృష్ణ రహస్యము' యొక్క పూర్తి వ్యాఖ్య ఎంతో ఉత్తమ ప్రకారముగ ఇవ్వబడినది. దీని భూమికా మ.మ.పం. గిరిధర శర్మా చతుర్వేదీజీ హిందీ భాషయందు రచించిరి.

గీతా మూల విజ్ఞాన భాష్యమ్

రాజర్షి విద్యాయామ్

జ్ఞాన యోగి నో2అనుశోకానౌచిత్యోపనిషత్

ప్రథమోపనిషత్ (సప్తోపదేశీ)

గీతా విషయ సంబంధమున కర్మ - భక్తి - జ్ఞాన యోగములకు అధిక మహాత్వము ఇవ్వబడినది. దీనికి విపరీతముగ పం.మధుసూదన ఓఝా గారు సర్వథా అపూర్వము మరియు ఏకాంతత రహస్య పూర్ణము అయిన బుద్ధి యోగ సిద్ధాంతమును స్థాపించిరి.

గీతా ప్రతిపాదిత బుద్ధి యోగము వైరాగ్య - జ్ఞాన - ఐశ్వర్య - ధర్మ భేదములచే నాలుగు భాగము లందు విభక్తమయినది. వీని ప్రాప్తి ఉపాయములను తెల్పే విద్యలు నాలుగు. వైరాగ్య విద్య మొదటిది. ఇదియే రాజర్షి విద్యా అనబడుచున్నది. ఈ విద్యను అభ్యసించడము వలన బుద్ధి నుండి రాగద్వేష మూల ఆసక్తి నివృత్తి యగును. వైరాగ్య బుద్ధి యోగము బుద్ధి యందు ఉదయించును. ఇదియే ప్రస్తుత గ్రంథము యొక్క విషయము అయి ఉన్నది.

1. **ప్రథమోపదేశము :-** అస్తి హి దేహభృత్యవ్యయాత్మని జన్మ - మరణ ద్వంద్వాభావః

2. **ద్వితీయోపదేశము :-** అస్తి హి దేహ భృత్యవ్యయాత్మని సుఖ-దుఃఖ ద్వంద్వస్య సంయోగ జత్వే నాగమాపాయిత్వమ్, తస్మాత్ సమ దుఃఖ - సుఖాను భావినాం భూతాత్మనామవ్యయాత్మ సాధర్మ్య లాభా దమృతత్వ సంపత్తిః

3. **తృతీయోపదేశము :-**

   (క) అస్థి హి దేహభృత్యవ్యయాత్మని సదసద్వంద్వే అసతః శరీరాదే; కార్యస్య సత్వమ్। సతస్తు కారణస్యాత్మనోఽ సత్త్వ మనుపపన్నమితి విజ్ఞాన సిద్ధాంతః।

   (ఖ) తస్మాదస్య వికుర్వాణ వినశ్వర శరీర యోగినోఽ ప్యాత్మనో నిర్వికారత్వా దవినాశిత్వాచ్ఛాను శోకానౌచిత్యమ్।

4. చతుర్థోపదేశము :-

(క) అపిచైతస్య వినశ్వర శరీరయోగినోఽ ప్యవ్యయస్య జన్మ మృత్యు ద్వంద్వ రహితత్వేన హ్యనాసంభవాదనం శోకానౌ చిత్యమ్ ।

(ఖ) అపి చైతస్మిన్నవ్యయే - మహాతోఽ క్షరాత్మనో మూర్తియోనిత్వ స్వాభావ్యచ్ఛరీర విధరణ పరిత్యాగ లక్షణయో జన్మ మరణయోః మౌనః పునికత్వనియమాదను శోకానౌచిత్యమ్ ।

5. పంచమోపదేశము :-

అపిచైతస్యావ్యయాత్మనః పంచభూతగుణాననుస్పృష్టత్వేన వినాశాసంభవా దనుశోకానౌ చిత్యమ్।

6. షష్ఠోపదేశము :-

జన్మమరణవతి భోక్తరి కర్మాత్మని జన్మమరణ ద్వంద్వస్య ప్రవాహనిత్యత్వాద పరిహార్యత్వాచ్ఛ శోకానౌచిత్యమ్।

7. సప్తమోపదేశము :-

నిత్యానిత్యయో రసంగ సండిగనోః సంబంధస్యానిర్వచనీయత్వాత్ ఆశ్చర్యమయత్వే2పి ఆత్మావద్యత్వ సిద్ధాంతాత్ శోకనౌ చిత్యమ్ ।

రాజర్షి విద్యాయాం ద్వితీయోపనిషత్
(సప్తోపదేశీ)

1. ప్రథమోపదేశః :-

కర్మ సంన్యాస లక్షణ జ్ఞాన యోగాపేక్షయా ఫలాసక్తి త్యగోపాధిక బుద్ధి యోగ ప్రాశస్త్యమ్।

2. ద్వితీయోపదేశః :-

కామ్య కర్మ యోగస్య బుద్ధియోగ విక్షేపకత్వేన బుద్ధి యోగ విఘాతకత్వాదనిష్టత్వమ్

3. తృతీయోపదేశః :-

కర్మయోగస్య ఫలాసక్తి త్యాగోపాధిక బుద్ధియోగాత్మకత్వేనాభ్యుపపత్తౌ శ్రేయస్కరత్వమ్

4. చతుర్థోపదేశః :-

మోహవ్యతి తీర్ణాయాః స్థిత ప్రజ్ఞతయా బుద్ధి యోగ సిద్ధ్యుపాయత్వమ్ । అజ్ఞానామృత జ్ఞాన జనితాయ ఉత్థాప్రాకాంక్షయా మనిసి నిర్వేదస్య బుద్ధియోగ సిద్ధ్యుపాయత్వమ్.

5. పంచమోపదేశః :-

వైరాగ్య లక్షణ బుద్ధియోగ స్వరూప సంపత్తి రూపాయాః స్థిత ప్రజ్ఞతాయః షడ్ లక్షణాని।

6. షష్ఠోపదేశః :-

బుద్ధియోగ ప్రతిబంధక ధర్మాః

7. **సప్తమోపదేశః :-**

రాగద్వేష జనిత వాసనామయ కషాయ నాశే బుద్ధి ప్రసాదాద్ విమల బుద్ధి లక్షణస్య బుద్ధి యోగస్య బ్రాహ్మీ స్థితి హేతుత్వమ్ ।

నవ విధ కృష్ణులు

(1) అమృతసత్యము; (2) బ్రహ్మ సత్యము; (3) ప్రజాపతి సత్యము అను త్రిసత్యము దివ్య కృష్ణుడు.

అమృత సత్యము :- (1) పరాత్పర కృష్ణుడు; (2) పురుష కృష్ణుడు

బ్రహ్మ సత్యము :- (3) స్వయంభూ కృష్ణుడు, (4) పరమేష్ఠి కృష్ణుడు; (5) చాక్షుష కృష్ణుడు (సూర్య) (6) వైహాయస కృష్ణుడు (చంద్ర); (7) విశ్వంబర కృష్ణుడు (పృధ్వి)

ప్రజాపతి సత్యము :- (8) ఈశ్వర కృష్ణుడు, (9) జీవకృష్ణుడు.

శారీరిక విజ్ఞాన భాష్యమ్

ప్రథమ భాగము

బ్రహ్మ సూత్రములకు సంబంధించి శ్రీ శంకర, శ్రీ రామానుజ మరియు శ్రీ వల్లభాది ప్రసిద్ధ ఆచార్యుల భాష్యము యొక్క సంక్షిప్త వివేచన గావించుచూ అక్కడక్కడ వైజ్ఞానిక రీత్యా తమ సిద్ధాంతమును కూడ నిరూపణ గావించిరి.

అన్ని విద్యలకు మూలము బ్రహ్మ విద్య. దేని నుండి జగత్తు ఉత్పన్నమగుచున్నదో అదే బ్రహ్మ. అదే పరమేశ్వరుడు. వేదము విజ్ఞానమయము. విజ్ఞానమే సమస్త జగత్తునకు కారణము.

అక్షర పురుషుని పరావర బ్రహ్మ అందురు. ఆ పరావరుని దర్శనము అయిన పిదప హృదయమునకు చెందిన అన్ని సంశయములు (గ్రంథులు) తొలగి, అన్ని సందేహములు నష్టము అవుతాయి మరియు ద్రష్ట యొక్క సమస్త కర్మలు క్షీణిస్తాయి.

అవ్యయ ప్రాప్తి పరాత్పర ప్రాప్తికి ఉపాయము. విజ్ఞానాత్మ నేత్రముల ద్వారా రూపములను చూసి నేత్రములందు విరాజిల్లు చుండును. పరమేశ్వరుడే నేత్రముల లోపల గల పురుషుని రూపము నందు ఉపదిష్టమయి ఉండును.

పృధివీ జల తేజ వాయు ఆకాశము లందు పంచాత్మక యోగగుణము లందు ఉత్థిత మరియు ప్రవృత్త మయ్యే విధానము వలన యోగికి యోగాగ్నిమయ శరీరము ఉపలబ్దమగుచున్నది. వానికి రోగము రాదు. వృద్దావస్థ ఉండదు. మృత్యువు దగ్గరకు కూడ రాదు.

శూద్రులకు యజ్ఞ యాగాది కర్మల అనుష్ఠానము నందు మరియు మధు విద్యాది విద్యల అధ్యయనమునకు అధికారము లేదు.

"భయాదస్యాగ్నిస్థపతి భయాత్ తపతి సూర్యః ।

భయాదింద్రశ్చ వాయుశ్చ మృత్యుర్ధావతి పంచమః " – (కఠశ్రుతి)

భయమునకు హేతువు (కారణము) శాస్తా.

కంపన కారణముచే భయము (బ్రహ్మ జగత్ యొక్క శాసకుడు)

ఆయువే ప్రాణము లేదా ప్రాణమే ఆయువు. ఎప్పటి వరకూ ఈ శరీరము నందు ప్రాణము నివసించునో అప్పటి వరకు ఆయువు కలదు.

ద్వితీయ భాగము

"శారీరక విజ్ఞానమ్" నామక గ్రంథము భగవాన్ వేదవ్యాసుని ద్వారా ప్రణీతమయిన వేదాంత సూత్రములకు శ్రీ మధుసూదన ఓఝా గారి ద్వారా గావించబడిన వ్యాఖ్యానము.

అగ్నికి, అగ్ని నుంచి వెలువడే విస్ఫులింగానికి (నిప్పురవ్వలకు) గల సంబంధము వంటిదే ఈశ్వరునకు జీవునకు గల సంబంధము ఈ విషయమును దృష్టిలో ఉంచుకొని వేదాంత సూత్రములకు చెందిన మొదటి రెండు అధ్యాయములందు ఈశ్వరుని నిరూపణ కలదు. మరియు చివరి రెండు అధ్యాయము లందు జీవుని సంబంధించిన వివేచన గావించబడినది.

నిర్గుణ ఆత్మజ్ఞానముచే పరాముక్తి నిరూపణ కలదు. సగుణ ఈశ్వరుని ఉపాసనతో అపరాముక్తి వివరణ కలదు. సంసార యాత్రా స్వరూప కర్మగతి వివేచన కలదు. పైన మరియు క్రింద (ఊర్ధ్వ-అధో) లోకములందు ఆరోహణ మరియు అవరోహణ రూపమందు ప్రేత్యభావ వర్ణన కలదు. తృతీయ అధ్యాయము తృతీయ పాదము నంద ఉపాసనా యొక్క నిరూపణ కలదు. సగుణ బ్రహ్మ విద్యను ఉపాసనా అందురు. సగుణ బ్రహ్మ సమస్త గుణములతో పరిపూర్ణమయినది మరియు అంగీ రూపములో ఉపాస్యమగు చున్నది. దానినే ఈశ్వరుడు అందరు. ఈశ్వరుని ఒక్కొక్క అంగము యొక్క నిరూపణ కలదు. సగుణ బ్రహ్మవిద్య అంగ విద్యా రూపము నందు నిరూపించబడినది. ఆ అంగవిద్యల పేర్లు :-

ఈశ్వరుని ఒక్కొక్క అంగమునకు చెందిన విద్యలు.

1. శాండిల్య విద్యా
2. ప్రతర్ధన విద్యా
3. బాలాకి విద్యా
4. జాబాల విద్యా
5. ఉపకోశల విద్యా
6. మధు విద్యా
7. పరిసర విద్యా
8. సంవర్గ విద్యా
9. దైవస్మర విద్యా
10. సామవిద్యా
11. సామగతి విద్యా
12. పంచాగ్ని విద్యా
13. షోడశకళావిద్యా
14. భూమా విద్యా
15. వసుధానీకోశ విద్యా
16. పంచకోశ విద్యా
17. ఆనందమయవిద్యా
18. అక్షరవిద్యా
19. సప్త విద్యా
20. యజ్ఞ విద్యా
21. ఆత్మ విద్యా
22. ఆత్మగతి విద్యా
23. ప్రాణ విద్యా
24. ప్రాణ సంవాద విద్యా
25. మనోవిద్యా
26. బ్రహ్మ విద్యా
27. ఉక్థ విద్యా
28. సద్ విద్యా
29. ప్రాజాపత్య విద్యా
30. ఓంకార విద్యా
31. ఉద్గీథ విద్యా
32. బ్రహ్మసత్యవిద్యా
33. దేవసత్య విద్యా
34. వైశ్వానర విద్యా
35. దహర విద్యా
36. గాయత్రి విద్యా
37. పురుష విద్యా
38. ఉత్క్రాంతి విద్యా

ఈ విద్యలకు గల భేదాభేదము కర్మపరకము లేదా ఉపాసనా పరకమయినది.

చతుర్థ అధ్యాయము నందు జీవుని విశుద్ధి యొక్క ఔపచారిక క్రమము నిరూపితమయినది. నిర్గుణోపాసనా విద్యా స్వరూపము, భక్తి యోగ ప్రకారము మరియు నిర్గుణోపాసనా ఫలము ప్రదర్శించబడినవి. చతుర్థ అధ్యాయ ద్వితీయ పాదమునందు ఉత్క్రాంతి క్రమము నిరూపించబడినది. ఉత్క్రాంతి అనగా దేహము నుండి విడిగా అగుట. **శంకరాచార్య వారి అనుసారము విద్యచే నాశితమయిన కర్మల దేహపాత అనంతరము ముక్తి తెల్పబడినది. శ్రీ రామానుజాచార్య వారి మతము నందు సూర్య మండలమును భేదనము గావించుటయే ముక్తిగ చెప్పబడినది.** ఈ ప్రసంగమునందే క్రమముక్తి కూడ నిరూపించ బడినది. తృతీయ పాదము నందు ఆత్మగతులు తెల్పబడినవి. వీని యందు దేవయాన మరియు పితృయాన మార్గముల వివరణనిస్తూ భగవాన్ బాదరాయణ (వ్యాసమహర్షి) శ్రీ రామానుజాచార్య మరియు ఆచార్య జైమినీ మతముల ఉపస్థాపన గావించబడినది. చతుర్థ అధ్యాయము నందు కైవల్య ముక్తి మరియు పరాముక్తి మొదలయిన ముక్తి భేదముల ఆచార్యుల మత భేదమును ఇస్తూ వివరణ గావించబడినది.

ఈ ప్రకారము వేదాంత సూత్రములపై శ్రీ ఓర్ఝూ గారి వ్యాఖ్యానాత్మక వివరణ యొక్క అత్యంత సంక్షిప్త రూపరేఖా ఇక్కడ ప్రస్తుతించబడినది.

ఆచారహీన వ్యక్తులను వేదము కూడ పవిత్రము గావించదు. సదాచార విహీనులకు కర్మయందు అధికారము ఉండదు. కర్మయే ఆచరణ ద్వారా ఉపలక్షిత అనుశయ స్వరూపము యగుచూ యోనుల (జన్మల) ప్రాప్తికి కారణమగుచున్నది.

పరమాత్మ స్వరూపమే ముక్తి యందు జీవునకు తన స్వరూపముగ తయారవుచున్నది.

ఏ 'ధీర' పురుషుడు తన చక్షువును లోపలివైపునకు ఆవృతము గావించునో అతను అమృత కామన కలిగిన ప్రత్యగాత్మను చూచును.

ఇది జ్యేష్ఠబ్రహ్మ. ఇది అపరబ్రహ్మ. ఈ యజు రసమే ఉపనిషత్తు. తృప్తియే దీనికి గతి. ఆనందమే విజ్ఞానాత్మ. **దేవతలందరూ ఆనందాత్మమయులు.** ఇదియే ఆ దేవతలకు

చెందిన విద్యా అని ఏ మనుష్యుడు దీనిని తెలుసుకొనునో అతను మనుష్యుడు కాడు. దేవతల యందు ఒకరుగా అయిపోవును.

ఏవిధముగా అశ్వము తన వెంట్రుకలను దులిపివేయునో, దూరము గావించునో, అదేవిధముగా బ్రహ్మ వేత్త తన పాపములను తొలగించుకొనును. చంద్రుడు రాహువు నుండి విడిపించుకొని ముక్తుడగునట్లు, అదేవిధముగా ముక్తుడగును. ఆ కృతాత్మ తన అకృత శరీరమును విడిచి, నిరంజన పరమ సామ్యము యొక్క ప్రాప్తిని పొంది బ్రహ్మాలోకము నందు జన్మించును. "నసపునరావర్తతే".

"ఆహార శుద్ధియందే సత్త్వశుద్ధి ఉంటుంది".

అన్ని వేదాంతముల లక్ష్యము బ్రహ్మను తెలుసుకొనుటయే. నిర్గుణ బ్రహ్మ ఉపాసకుని జ్ఞానీ అందురు. సగుణ బ్రహ్మ ఉపాసకుని భక్త అందురు.

సంపరాయ శబ్ద విభాగము సమ, పర, అయ. దీని అర్థము సమ అనగా సమ్యక్ రూపముతో, పర అనగా పరబ్రహ్మ పురుషోత్తముని యొక్క 'అయ' అనగా జ్ఞానము. దేనిచే సంపరాయ యొక్క అర్థము యగునో అది భక్తి మార్గము.

సంపరాయ శబ్దమునకు సంప్రదాయ శబ్దముతో సంబంధము కలిగి ఉండవచ్చును.

శారీరక విమర్శ:- ఈ స్వతంత్ర గ్రంథము నందు 16 ప్రకరణములు కలవు. వాని యందు అనేక గూఢ విషయములు ఎంతో విస్పష్టముగా తెల్పబడినవి. జగత్తుకు కారణము దైవ, రజ, ఆప, ప్రజాపతి మరియు బ్రహ్మ మొదలగు భిన్న మయినవి రెండు చూపబడినవి. బ్రహ్మ శబ్దార్థమును అనేక మారులు నిరూపణ చేసి బ్రహ్మ మీమాంసా యందు ఆత్మ రూప బ్రహ్మ మరియు శాస్త్ర రూప బ్రహ్మ రెండింటి మీమాంసా కలదు. ఈ విషయము మహత్వపూర్ణముగ తెల్పబడినది. వేదము ఏ వస్తువు అయి ఉన్నది? అనెడి రహస్యము తెల్పబడినది. అయిదు ప్రకారముల వేదాధ్యయనముచే విప్ర, ఋషి, దేవమొదలగు ఉపాధి ప్రాప్తి వర్ణన కలదు. అధర్వ, ఋక్, యజుః, సామ శాఖలు ఏవిధముగా అయినవో చెప్పబడినది. శివ మరియు శివ హృదయారూఢ శక్తి యొక్క ఉపాసనా తత్త్వము కూడ

బృహజ్జాబాలోపనిషత్ ప్రమాణములచే వివరించబడినది. శబ్దమయ వేదము యొక్క ప్రాదుర్భావ వర్ణన కలదు. వేద ప్రాదుర్భావ సంబంధమున అప్రధాన మరియు 42 అవాంతర మతముల సప్రమాణ వర్ణన కలదు. వాని యందు అనాది వేదవాదీ మీమాంసకుల నుండి ఆధునిక వివరణ కలదు. ఆంగ్లేయుల మతము ఆంగ్రేజీ భాషలో ఇవ్వబడినది.

ఉపనిషత్ పద తాత్పర్యము కలదు. దర్శనశాస్త్రభేదము లందు 6 దర్శనములు, 18 దర్శనములు, 36 దర్శనములు మొదలగునవి విస్తార పూర్వకముగా కలదు. బ్రహ్మ మీమాంసా శాస్త్రము యొక్క విషయ ప్రదర్శన కలదు. గీతా శాస్త్రము ఒక విజ్ఞాన మరియు అన్నిటి కన్నా విశేష మహాత్త్వ శాస్త్రము. దర్శన శాస్త్రము నందు మతభేదములు ఎందుకు కలవు? అనునది తెల్పబడినది. ఆత్మకు ఏడు సంఖ్యల విస్తృత వివరణ కలదు. ఏ ఏ దర్శనము లందు ఏ సంఖ్య నిరూపిత మయినదో కూడ తెల్పబడినది.

ఈశ్వర నిరూపణము ఎంతో విశిష్ట రూపముతో గావించబడినది. జీవ, ఈశ్వరుల భేదాభేద స్పష్టతర వివేచన మరియు స్వతంత్ర రూపముతో శారీరక దర్శన విషయములపై ఆలోచనాత్మక ప్రకాశనము గావించిరి. దాని సార సంకలనము వైజ్ఞానిక దృష్టితో చేయబడినది. మరియు సులభముగా తెలియుట కొరకు రంగుల మరియు సాదా అనేక చిత్రములు కూడ ఇవ్వబడినవి. ఈ గ్రంథ సారాంశము మ.మ.పం. శ్రీ గిరిధర శర్మా చతుర్వేదీజీ లిఖించిరి. దీని వలన గ్రంథ మహత్వము చక్కగా తెలియగలదు.

విశుద్ధావ్యయుడు, ఈశ్వరావ్యయుడు, జీవావ్యయుడు అని అవ్యయుడు మూడు విధములు.

వేదములు, ఉపనిషత్తులు, దర్శనములు, మీమాంసా, గీతా అను అయిదు ఆత్మలను నిరూపించు ఆత్మ శాస్త్రములు.

బ్రహ్మ మీమాంసా శాస్త్రము గీతా శాస్త్రము.

శాబ్దిక వేదము శాస్త్రము. ఆగ్నేయ వేదము విజ్ఞానము. శాస్త్ర వేదము పౌరుషేయము. విజ్ఞాన వేదము అపౌరుషేయము.

అగ్నేఋగ్వేదః వాయోయజుర్వేదః ఆదిత్యస్యసామవేద ఇతి బ్రాహ్మణ గ్రంథము నందు మూడు పర్వములు – (1) విధికాండమ్, (2) అరణ్యకాండమ్; (3) ఉపనిషత్ కాండము.

నిగూఢ ధర్మములను యోగజ దృష్ట్యా సాక్షాత్కరించుకోవడం దృష్టివిద్యా!

వేదో నారాయణః సాక్షాత్ స్వయంభూరితి శుశ్రుమ్.

చాతుర్వర్ణ్య త్రయోవేదా చత్వారశ్చాశ్రమః పృథక్ ।
భూతం భవ్యం భవిష్యంచ సర్వం వేదాత్ప్రసిద్యతి ॥

సౌర బ్రహ్మాండమయ జగద్విజ్ఞానమే వేదము అను నామము గల శాస్త్రము ఋషి వచనము వేదము.

ఉపనిషచ్ఛాస్త్రనిరుక్తిః

వేదాంతా ఉపనిషదః । షోడశోపనిషదాం పరిషంఖ్యానమ్

1.	కౌషీతకమ్	ఋ	7.	తైత్తిరీ యకమ్	కృ	13.	గర్భ	అ
2.	ఐతరేయకమ్	ఋ	8.	కాఠకమ్	కృ	14.	ప్రశ్న పైప్పలాదః	
3.	ఛాందోగ్యమ్	సా	9.	మైత్రాయణీ యకమ్	సా	15.	ముండక	అ
4.	తలవకారః	సా	10.	శ్వేతాశ్వ తరమ్	కృ	16.	మాండూక్యమ్	అ
5.	వాజస నేయకమ్	య	11.	ఆత్మా	అ			
6.	బృహదార ణ్యకమ్	య	12.	బ్రహ్మా	అ			

శత సంఖ్యా ఉపనిషద్ తాలికా (పట్టిక)

1. అథర్వశిరా
2. అథర్వశిఖా
3. అమృతనాద
4. అమృత బిందు
5. నాద బిందు
6. ధ్యానబిందు
7. తేజోబిందు
8. బ్రహ్మబిందు
9. బ్రహ్మ విద్యా
10. బ్రహ్మ
11. అద్వైత
12. కౌవల్య
13. యోగతత్త్వ
14. యోగశిఖా
15. ఆశ్రమ
16. సంన్యాస
17. సర్వసార
18. హంసః
19. పరమహంసః
20. ఆత్మా
21. క్షురికా
22. చులికా
23. వజ్రసూచికా
24. గరుడా
25. వైతధ్య
26. అలాతశాంతి
27. నీలరుద్ర
28. కాలాగ్నిరుద్ర
29. జాబాల
30. బృహజ్జబాల
31. నారాయణ
32. మహానారాయణ
33. బృహన్నరాయణ
34. గర్భ
35. పిండ
36. మైత్రీ
37. ప్రాణాగ్నిహోత్ర
38. వరాహ
39. కలిసంతరణ
40. అవధూత
41. నృసింహపూర్వతపన
42. నృసింహోత్తర తపన
43. రామపూర్వతాపనీ
44. రామోత్తర తాపనీ
45. గోపాలపూర్వతాపని
46. గోపాలోత్తరతాపనీ
47. రామరహస్య
48. సరస్వతీరహస్య
49. శుక్ర రహస్య
50. నారదపరివ్రాజక
51. పరమహంసపరివ్రాజక
52. బిక్షు
53. తురీయాతీత
54. ముక్తికా
55. అధ్యాత్మ
56. తారసార
57. తారక
58. నిరాలంబ
59. పంచబ్రహ్మ
60. అధ్వయమ్
61. సూర్య
62. పాశుపత
63. గణపతి
64. కృష్ణ
65. హయగ్రీవ
66. త్రిపురా
67. అన్నపూర్ణా
68. సీతా
69. సావిత్రి
70. వాసుదేవ
71. దత్తాత్రేయ
72. ఆరుణిః
73. మైత్రామణీ
74. యాజ్ఞవల్క్య
75. శాత్యాయనీ

76. ముద్గల
77. త్రిశిఖబ్రాహ్మణ
78. మండలబ్రాహ్మణ
79. పైంగల
80. శాండిల్య
81. దక్షిణామూర్తి
82. స్కంధః
83. శారీరకమ్
84. ఏకాక్షరః
85.హృదయయోగః
86. రుద్రాక్ష
87.యోగచూడామణి
88. కుండలినీ
89. అక్షి
90. సుబాల మంత్రికా
91. బహువృచమ్
92. సౌభాగ్యమ్
93. నిర్వాణ
94. ఆవక్ర కండికా
95. సారభః
96. అక్షమాలికా
97. దేవీభావనా బ్రహ్మ
98. జాబాల
99. కఠరుద్రః
100.ప్రబోధః

జ్ఞాన తంత్రాయతన శిరోమండలాంతర్గత సహస్రార పద్మయోని ఆనంద విజ్ఞాన మనో లక్ష్మణ జ్ఞాన తంత్రాధ్యక్ష శిరో గుహాత్మా ద్రష్టవ్యః

అష్టోత్తర శతోపనిషదాం (108) పరిసంఖ్యానమ్

ఋగ్వేదము	శుక్ల యజుర్వేదము	కృష్ణ యజుర్వేదము	సామవేదము	అధర్వవేదము
10	19	32	16	31
1. ఐతరేయ	1. ఈశావాస్య	1. కఠవల్లీ	1. తలవకారః	1. బ్రహ్మముండక
2. కౌషీతకీ	2. బృహదారణ్య	2. తైత్తిరీయక	2. ఛాందోగ్య	2. ముండక
3. నాదబిందు	3. జాబాల	3. బ్రహ్మ	3. ఆరుణి	3. మాండూక్య
4. ఆత్మప్రబోధ	4. హంస	4. కైవల్య	4. మైత్రాయణీ	4. అధర్వశిరః
5. నిర్వాణ	5. పరమహంస	5. శ్వేతాశ్వతర	5. మైత్రేయీ	5. అధర్వశిఖా
6. ముద్గల	6. సుబాలమంత్రికా	6. గర్జ	6. వజ్రసూచికా	6. బృహజ్జాబాల
7. అక్షమాలా	7. నిరాలంబ	7. నారాయణ	7. యోగచూడమణి	7. నృసింహతాపినీ
8. త్రిపురా	8. త్రిశిఖే	8. అమృతబిందు	8. వాసుదేవ	8. నారదపరివ్రాజక
9. సౌభాగ్య	9. బ్రాహ్మణమండల	9. అమృతనాద	9. మహాత్	9. సీతా
10. బహువృచ	10. బ్రహ్మణద్వయ	10. కాలాగ్నిరుద్ర	10. సన్యాస	10. సరభ
	11. తారక	11. క్షురికా	11. కక	11. మహానారాయణ
	12. పైంగల	12. సర్వసార	12. కుండికా	12. రామరహస్య
	13. భిక్షు	13. శుక్ల రహస్య	13. సావిత్రి	13. రామతాపనీ
	14. తురీయాతీత	14. తేజోబిందు	14. రుద్రాక్ష	14. శాండిల్య
	15. అధ్యాత్మ	15. ధ్యానబిందు	15. జాబాల దర్శన	15. పరమహంసపరివ్రాజక
	16. తారసార	16. బ్రహ్మవిద్యా	16. జాబాలి	16. అన్నపూర్ణా
	17. యాజ్ఞవల్క్య	17. యోగతత్త్వ		17. సూర్య
	18. శాఠ్యాయనీ	18. దక్షిణామూర్తి		18. ఆత్మ
	19. ముక్తికా	19. స్కంధ		19. పాశుపత
		20. శారీరక		20. పరబ్రహ్మ
		21. యోగశిఖా		21. త్రిపురాతపన
		22. ఏకాక్షర		22. దేవీ
		23. అక్షి		23. భావనా
		24. అవధూత		24. బ్రహ్మజాబాల
		25. కఠరుద్ర		25. గణపతి
		26. హృదయయోగ		26. మహావాక్య
		27. కుండలినీ		27. గోపాలతపన
		28. పంచబ్రహ్మ		28. కృష్ణ
		29. ప్రాణాగ్ని హోత్ర		29. హయగ్రీవ
		30. వరాహ		30. దత్తాత్రేయ
		31. సరస్వతీరహస్య		31. గారుడ

ఋగ్వేదము	=	10
శు. యజుర్వేదము	=	19
కృ. యజుర్వేదము	=	32
సామవేదము	=	16
అధర్వవేదము	=	31
		108

శ్రీరామ ఉవాచ :-

ఇదం శాస్త్రం మయాదిష్టం గుహ్యమష్టోత్తరం శతమ్ ।
జ్ఞానతోఽ జ్ఞానతోవాపి పఠతాం బంధ మోచకమ్ ॥

(4) విజ్ఞాన ప్రవేశికా

1. **విజ్ఞాన విద్యుత్:–** వైదిక విజ్ఞానము నందు ప్రవేశించు వారి భోద సౌకర్యము కొరకు వైదిక పరిభాషా పదజాలము సులభముగా తెల్పబడినది.

"ఏకం వా ఇదం విభభూవ సర్వం"

"సర్వం ఖల్విదం బ్రహ్మ"

"ఏకమేవా ద్వితీయం బ్రహ్మ"

"ఐతదాత్మ్య మిదం సర్వం"

"చతుష్టయం వా ఇదం సర్వమ్" – ఈ సర్వము నాల్గింటితో కూడినది.

1.పురము; 2. పురుషుడు; 3. పరాత్పరుడు; 4. నిర్విశేషుడు

త్రిపురుషైక పురుషః

1. క్షర పురుషుడు:– (1) కారణ శరీరమ్; (2) సూక్ష్మ శరీరమ్; (3) స్థూల శరీరమ్; (4) ప్రజా వర్గము; (5) విత్త వర్గము – 5 కళలు

2. అక్షర పురుషుడు:– (1) బ్రహ్మ; (2) విష్ణు; (3) ఇంద్ర; (4) అగ్ని; (5) సోమ – పంచకళలు.

3. అవ్యయ పురుషుడు :– (1) ఆనంద; (2) విజ్ఞాన; (3) మనః; (4) ప్రాణ (5) వాక్–పంచ కళలు.

పరాత్పర కళ ఒకటి. 5+5+5+1 = 16 "షోడశకళంవా ఇదం సర్వమ్". అమితమును మితముగావించునదే 'మాయా'.

ఆనందము రస ప్రధానము ... "ఆనందో రస ప్రధానః".

ఏ విధముగా ప్రవహించే నదులు నామ రూపములను విడచి సముద్రము నందు విలీనమగునో అదే విధముగా జ్ఞానీ పురుషుడు నామ రూపములు నుండి విముక్తుడయి దివ్య పరాత్పర పురుషుని పొందుచున్నాడు.

శాశ్వతో ధర్మః పరాత్పరః ఐకాంతికో2య మానందో నిర్విశేషః

విజ్ఞాన విద్యుత్ – డా. ఊర్మిళాశర్మా

"విద్యాతురాణాం న సుఖం న నిద్రా"

పం. మధుసూదన ఓఝా గారు తమ వేద విజ్ఞాన కిరణముల రూపము నందు నేటికినీ అమరులయి ఉండిరి.

వైదిక వాఙ్మయమునకు నాలుగు భాగములు కలవు (1) సంహితా; (2) బ్రాహ్మణము; (3) ఆరణ్యకము; (4) ఉపనిషత్తు.

ప్రాణమయ ప్రతికృతి మాండలిక జ్ఞానము అయి ఉన్నది.

సత్త్వరజస్తమో గుణములతో కూడిన త్రిగుణాత్మికామాయకు దైవీమాయా, ఆసురీమాయా అని రెండు రూపములు కలవు. దైవీమాయా విద్యా, ఆసురీమాయ అవిద్యా. మొదటిది త్రిపాదమృతము. రెండవది మృత్యు రూపము. రెండునూ ఒక చోట కలిసి ఉండుట అన్నదియే యోగమాయా రూపము.

పం.మధుసూదన ఓఝా వారి వేద విజ్ఞానమును అనుసరించి అహోరాత్రము నాలుగు భాగములలో విభక్త మయినది. బ్రహ్మ అహో రాత్రము, దైవ అహోరాత్రము, పైత్ర ఆహోరాత్రము మరియు మానుష అహోరాత్రము. వీని యందు మానుష అహోరాత్రమే మన ద్వారా భోగించబడే కాలము.

"చంద్రోవై సర్వేషాం దేవా నామాత్మా". "సోమోవై దేవానాం హవిః" సోముడు చంద్రుడు. సోముము సృష్టి యొక్క రహస్యము.

ప్రాణమే అగ్ని యొక్క సూక్ష్మతమ రూపము అగుచున్నది.

అన్నమును అశితి అందురు. ఇదియే సంతుష్టి. ఇదియే ఆ రస తత్త్వము. దీనినే "ఊర్క్" అందురు. ఈ ఊర్క్ ప్రాణము తదుపరి అర్క ప్రాణముగా మారి పూర్వ

స్వరూపమును త్యాగము గావించును. (విడిచిపెట్టును). అర్క ప్రాణము ఉక్థ ప్రాణమునందు లయమగుచుండుట అన్ని పదార్థముల లోనూ అనవరతము జరుగుతూ ఉండును.

"ప్రకృష్ట జాయతే సా ప్రజా" – ప్రజా శబ్దార్థమ్

అవిద్యా అస్మిత రాగ ద్వేష అభినివేశములనబడు అయిదు క్లేశములు కర్మ జన్య భోగముల బీజములు. అనగా కారణమయి ఉన్నవి. ఈ అయిదు బీజములతో కూడిన కారణ శరీరమునందు అగ్ని–వాయు – ఆదిత్య – చంద్రమా – వరుణ అనబడు అయిదుగురు ఆగ్నీసోమాత్మక దేవతలు నివసించుచుందురు. ఇదియే సూక్ష్మ శరీరము అనబడుచున్నది. ఈ సూక్ష్మ శరీరముతో ఎప్పుడయితే పంచ భూతములు (పృథివి, జలము, అగ్ని (తేజము), వాయు, ఆకాశము) సంయుక్తమగునో అప్పుడు స్థూల శరీరము సంపన్నమగును

అగ్నివలన వేరు వేరు రూపములను చూడ గలుగుచుండుటచే పశ్యత్వ కారణముగా అగ్నిని పశువు అందురు. "పశ్యంతీతిపశుః"

శాంతి లక్షణ దివ్య భావము బ్రహ్మ
ఉత్సాహలక్షణ వీర భావము క్షత్రమ్
ఆత్మ రక్షణాద్ పరాత్మానాశ్రయతే తద్ వీర్యమ్ విత్ (వైశ్య)
క్షుద్ర వీర్య ప్రాణీ శూద్రః సర్వవీర్య స్తంభన లక్షణమ్ మృతవీర్యమ్ (ధర్మము)

శూద్ర పదము నిమ్న జాతికి చెందినది కాదు. భౌతిక సంభూతి యొక్క నామము 'శూద్ర' ఉన్నది.

మహానాత్మ, ప్రజ్ఞానాత్మ, ప్రాణాత్మ, భూతాత్మ. ఈనాలుగు ఆత్మలందు జ్యోతిని ఆధానము గావించుచుచూ జీవించే ఆయువును నిర్దారణ చేయునది విజ్ఞానాత్మయే.

మనస్సు మూడు రకములు – చేతనాయుక్త, శ్వాసశక్తియుక్త మరియు అనుభూతియుక్త.

హృదయము నందు ఆకాశనామక ద్రవ్యము కలదు. దీని యందు విశుద్ధ ప్రకాశ రూప, అవినాశీ మనోమయబ్రహ్మ నివసించు చుండును. రెండు దవడల మధ్య స్థానము నుడి ముందుకు కేశముల మూలమున బ్రహ్మ రంధ్రము ఉండును. దానిపై శిరస్సుకు చెందిన రెండు కపాలముల భేదనము గావించుచూ వెడలే సుషుమ్నా నాడి కలదు. దీనిని ఇంద్రయోని అందురు. ఇదియే బ్రహ్మ ప్రాప్తి యొక్క ద్వారము. అది ఆకాశముతో సదృశమయిన శరీరము కల్గి ఉన్నది. ఆత్మా యొక్క సత్తాను ద్యోతితముగావించునది. శమ తత్త్వముతో కూడిన ఈ బ్రహ్మ అమృత స్వరూపము అయి ఉన్నది.

గయలో పిండదానము చేయుట వలన మృత వ్యక్తికి మోక్షము ప్రాప్తించునని తెల్పబడినది.

హంసాత్మకు వాయు విశేష యోని రూపము నందు ఏమూష నామక వాయువు నందు క్రొత్త జన్మకలుగును. ఈ వాయువు మృత్యురూపీ వాయువు నందు విలీనమగును.

“జయోతిషాం జ్యోతి” –

పరత్వము యొక్క అభిప్రాయము సర్వవ్యాపకత.

నిష్కామ కర్మ నాచరించు జ్ఞానీ మనుష్యుడు సుకృత – దుష్కృత కర్మ సముద్రమును దాటి మోక్షము పొందును.

విజ్ఞాన విద్యుత్ వ్యాఖ్య వేద మార్గము నందలి అంధకారమును నిరంతరము తొలగించును.

2. బ్రహ్మ విజ్ఞాన ప్రవేశికా :– బ్రహ్మ విజ్ఞాన ప్రారంభిక పరిభాషా హిందీలో తెల్పబడినది. నిర్విశేష, పరాత్పర, అవ్యయ, అక్షర, క్షర మరియు జీవ షోడశీ మొదలగు విషయములను గురించి ఎంతో లిఖించబడినది.

3. బ్రహ్మ విజ్ఞానము :- అనేక సంశయములను దూరము గావించుచూ సృష్టి విషయమున మత భేదముల నిరూపణ మరియు నిరాకరణ గావించబడినది. పరమేశ్వర, ఈశ్వర, జీవుల పరస్పర సంబంధము. సుఖ-దుఃఖ, జన్మ-మృత్యుకారణము, ఆత్మ-ముక్తి భేదము, యజ్ఞ, తప, దాన, ఉపాసనా రహస్యాది అనేక విషయములకు చెందిన సంశయములకు సమాధాన పూర్వకముగ ఎంతో విశదరూపముతో వైజ్ఞానిక వివేచన గావించబడినది. దాని వలన బ్రహ్మ విజ్ఞాన విషయము చక్కగా తెలుసుకొనవచ్చును. ఈ గ్రంథము హిందీ భాషలో ఉండుట వలన ఎంతో ఉపయోగకరమయినది.

విద్యా మరియు తపస్సుచే అంతర్దర్శి లేదా ఆత్మదర్శియై, సర్వజ్ఞుడయిన ఈశ్వరునితో సమానము కావచ్చును.

ఈ శరీరము నందు రెండు మనసులు పనిచేయుచున్నవి. అవి (1) జీవునిది; (2) ఈశ్వరునిది.

మన ఆత్మ యందు పరమాత్మ ధర్మములను ప్రవేశముగావించుటకు ఉపాయము పేరే ఉపాసనా.

గండకీ నదీ తీరము నందలి సాలగ్రామము సాక్షాత్తు ఈశ్వరుని ప్రతీకయే. దీని ఆరాధన వలన మనసు శుద్ధిని పొంది జ్ఞానము వికసించి ముక్తి లభించును.

మన జీవాత్మ ఈశ్వరుని యందు ఎంత భక్తితో ఆత్మ సమర్పణ గావిస్తే, అంత వరకే ఈశ్వరుని యందు లయము కాగలదు. జీవాత్మ ఈశ్వరునందు ఆత్మ సమర్పణ గావించుటయే ఉపాసన ప్రవృత్తి కర్మ ప్రధానము. నివృత్తి జ్ఞాన ప్రధానము. స్థూల శరీరము నష్టము చెందుటవలన మృత్యువు. సూక్ష్మ శరీరము నష్టము చెందుట వలన సాలోక్య - సామీప్య - సారూప్య - సాయుజ్య ముక్తిచే ఈశ్వర ప్రాప్తి. కారణ శరీరము నష్టము చెందుట వలన పరమేశ్వర ప్రాప్తి సంభవించును.

ఏదేని ఉపాయముచే బీజచితికి చెందిన ఆవరణ కూడ ఆత్మ నుండి దూరమయి తొలగినచో, ఆ ఆత్మ **ఆవరణ రహితమై వ్యాపకతను చెందగలదు.** పరిచ్ఛిన్నత లేకుండుటచే జీవ, ఈశ్వర అని తెల్పక, 'పరమేశ్వర' అందురు. సంసారమునకు చెందిన బీజరూప బీజచితి నష్టమగుటతో దేవ సృష్టి, భూత సృష్టి కూడ ఆ ఆత్మయందు లేకుండుటచే ఆ ఆత్మకు బంధనము మరల ఎప్పుడూ ఉండదు. దీనినే అపవర్గ మోక్షము అందురు.

గతికి కారణము కర్మ మరియు కామన. కర్మ రహిత జీవుని ప్రాణమునకు లోక – లోకాంతర గతి ఉండకనే, **ఆత్మకు సీమా బంధి లేదా పరిచ్ఛేదము కాగానే, అక్కడి కక్కడ సర్వత్ర వ్యాపించి బ్రహ్మ యందు లీనము అగును. దీనినే సద్యోముక్తి అందురు.** వీనికి దేవయాన పితృయాన మార్గములు ఉండవు.

(2) జీవాత్మ ఈశ్వరుని ఉపాసనచే నెమ్మదిగా శుద్ధమై సాలోక్య, సామీప్య, సారూప్య, సాయుజ్యములను పొంది క్రమముగా ఈశ్వరతను సంపాదించుటను క్రమముక్తి అందురు. ఈశ్వరుని ఉపాసన కూడ ఒక విధమయిన కర్మయే. అది విద్యకు అనుకూలమయి విద్యను పెంపొందించుచూ ఉండుట వలన జీవాత్మ స్వచ్ఛమయి ఈశ్వరుని యందు లీనము కాగలదు. దానికి గతి దేవయానము. అది మొదటి అగ్నియందు, పిదప వాయువు నందు, మరల ఆదిత్యునందు, మరల చంద్రమాయందు, మరల విద్యుత్తునందు జేరి **అశోక మహిమ** లోకము లోనికి వెళ్ళుచున్నది. తదనంతరము **బ్రహ్మ లోకమునందు** చేరుచున్నది. అక్కడకు జేరుటతో మరల పునరావృత్తి ఉండదు.

3. యజ్ఞాది కర్మ దేవలోక ప్రాప్తి యందు నిమిత్తమగుచున్నది. ఏ కర్మల బలముచే దేవయాన మార్గమున స్వర్గమును చేరి మరియు పూర్ణ ఐశ్వర్యమును పొందుటచే ప్రాకామ్య సిద్ధి కలుగుచున్నదో అనగా ఇచ్ఛానుసారము సుఖము లభించును గాని ముక్తి కలుగదు. స్వర్గ సుఖములను అనుభవించిన పిదప మరల భూమిపై జన్మ కలుగుచున్నది.

4. విద్యా కర్మలు గావించినచో, ఆ జీవాత్మ పితృయాన మార్గమున ప్రయాణించి ప్రథమముగ పితృ లోకము నందు చేరుచున్నది. అక్కడ సుఖ భోగములను అనుభవించి, కర్మ క్షయము కాగానే మరల పృథివి పై జన్మ తీసుకొనుచున్నది.

5. విద్యా పతనీయ కర్మల వలన వేరు వేరుగా (విడి విడిగా) యుక్త మగుచున్నచో ఆ జీవాత్మ పితృలోకములోనికి వెళ్ళి, ఎనభైనాలుగు (84) నరకలోకములందు కర్మానుసారము ఎన్ని నరకములందో దుఃఖము భోగించిన (అనుభవించిన) తరువాత పృథివి పై జన్మ గ్రహించును.

6. ఎవని కర్మ మరియు విద్యా రెండునూ విడి విడి భావముతో కొంచెము ప్రభావమును కలిగి ఉండవో, ఆ దశ యందు కూడ శుక్ల మార్గము లేదా దేవయానము మరియు కృష్ణ మార్గము అనగా పితృయానము రెండింటినీ చెందక జీవాత్మకు ఊర్ధ్వగతి కలుగదు. కేవలము చంద్రమాకు క్రిందకు చిరకాలము అంతరిక్షము నందు గంధర్వ దేహముతో ఉండుచుండును. లేదా పృథివి యందు ఈగలు, దోమలు, మొదలగు చిన్న జంతువులు ఇలా ఇక్కడే పుడుతూ, మరణిస్తూ ఉండును.

బ్రహ్మగాయత్రీ :- గాయతి మరియు త్రాయతి ఇతి గాయత్రీ, అనగా తయారు చేయునది, రక్షించునది అని అర్థము. ఆనందముతోనే జీవులు ఉత్పన్నము చెందుచున్నవి. ఆనందముతోనే రక్షింపబడి వాని జీవన సత్తా తయారగుచున్నది. కావుననే **ఆనందమునకు అనగా జగత్ వ్యాపక భూమా రసమునకు గాయత్రి అని చెప్పుదురు, ఆ భూమా రసము బ్రహ్మ అయిఉన్నది. కావుననే గాయత్రీ కూడ బ్రహ్మ అయినది.**

పృథ్వీ రూప వాక్ ను కూడ గాయత్రీ అందురు.

బ్రహ్మగాయత్రీ ను సదా ధ్యానించుట వలన జీవాత్మ పరమాత్మతో సందానము కలిగి ఉండి ముక్తి ద్వారము సహజ మగును.

బ్రహ్మ గాయత్రీ శాండిల్య విద్యా.

విద్యా శబ్దముచే నిర్వికల్పజ్ఞానము, సవికల్ప జ్ఞానము, వస్తు జ్ఞానము మూడింటినీ భావించవచ్చును.

సూర్యుని నుండి దైవిక అన్నము వచ్చుచుండుటయే 'ఆయాహి' , 'ఆయు' శబ్ధముతో తెల్పబడినది.

మరణించిన తరువాత కూడ ఆత్మ మూడు స్థూల శరీరములను మూడు సూక్ష్మ శరీరాలను, రెండు కారణ శరీరాలను కలిగి ఉండి, భిన్న భిన్న లోకము లందు గతి కలిగి మరియు జన్మ గ్రహించే సమయములో ఈ శరీరములతో పాటు జీవ ఆత్మ నాల్గవ ప్రకారముగల స్థూల శరీరము నందు ప్రవేశించును.
స్వయంభూకు చెందిన మనలోని శాంతాత్మ ఆనంద స్వరూపము. ప్రాణప్రధాన తత్త్వములను 'దేవతా' అందురు.

పితరులకు ముక్తిని కలిగించుటయే పుత్రుల యొక్క ముఖ్య పుత్ర ధర్మము. ఇది శ్రద్ధా సూత్రముతో శ్రాద్ధముతో సంబంధము కలిగి ఉన్నది.

సత్త్వ, రజ, స్తమో గుణములు మూడింటి వర్ణనము సాంఖ్య శాస్త్రము నందు, పురాణములందు, మనుస్మృతి యందు కలదు.

ఇంద్రియ జన్య జ్ఞానమును ప్రత్యయము అందురు.

అగ్నియందు సోమము వేయుటను 'సవనము' అందురు. ప్రాతః మధ్యాహ్న సాయం సవనములు.

విజ్ఞానమయక్షేత్రజ్ఞ ఆత్మను 'స్వ' అందురు. దాని యందు ప్రజ్ఞాన ఆత్మ లయము చెందుటను స్వ+ఆప్యాయ్ = స్వాప్యాయ్ అందురు. దీని నుండి స్వాప్– స్వప్న శబ్దము ఉత్పత్తి చెందినది.

ప్రజ్ఞానాత్మ చంద్రమా నుండి స్త్రీ, పురుష శుక్ర, శోణితములతో తయారయిన పిండములోనికి ప్రవేశించి జన్మ గ్రహించును. ఈ ప్రజ్ఞానాత్మ లోకాంతర చారీ ఈ శరీరము లోనికి ఆగంతుకము అయినది.

ఈ ప్రజ్ఞానాత్మ వచ్చిన తరువాత సూర్య రస, వాయు రస, మరియు విద్యుత్ ఈ మూడింటి సంయోగముతో ఈ శరీరమునకు చెందిన సంపూర్ణ భూతానుశయములను గ్రహించి, ఆ అనుశయములతో శరీరము నిర్మించగా ఒక నవీన ఆత్మ ఉత్పన్నమగుచున్నది. దీనినే 'హంసాత్మా' అందురు.

విజ్ఞానమయ ఆత్మ హృదయము నందు ఉండుచూ, సర్వాంగ శరీరము నందు తన కిరణములను వ్యాపింపజేయును. **విజ్ఞానమయ ఆత్మ హృదయమును విడిచి పెట్టుటయే మృత్యువు అనబడును.**

విజ్ఞాన ఆత్మ హృదయాకాశము లోపలగల ఒక సూక్ష్మ దహర పుండరీక నామక బ్రహ్మపురీ అనబడు ఆకాశము నందు చర్మమును స్పర్శింపకుండా నిరాలంబముగ విశ్రాంతి గొనును. దీనినే సుషుప్తి – నిద్ర అందురు.

విద్య వలన ఆత్మకు బ్రహ్మగతి యగును. బ్రహ్మ వైపునకు వెళ్ళుచూ పరమ శాంతిని పొందును. ఆత్మయందలి కషాయము దూరమై, ఆత్మ శుద్ధ స్వరూపములోనికి వచ్చును.

మహాపురుషుల ప్రబల విజ్ఞానాత్మ ఒక్క క్షణము నందే దుర్బలుని ప్రకృతిని పరివర్తనము గావించును.

పరబ్రహ్మ పథము నిరాకార బ్రహ్మ యందు నిరాకరముగ లీనము అగును. అపరబ్రహ్మ పథము నందు సాకార బ్రహ్మయందు సాలోక్య, సామీప్య, సారూప్య, సాయుజ్య క్రమ భేదముతో సాకారముగ బ్రహ్మయందు లీనమగును. సంసార యాత్ర నుండి విముక్తి పొందును.

హంసాత్మ భూతాత్మ యొక్క రూపాంతరము.

స్థూల శరీరమును ఆకృతి, సూక్ష్మ శరీరమును ప్రకృతి, కారణ శరీరమును అహంకృతి అందురు.

భూతాత్మకు గల పది గతులు :- (1) సంసారగతి; (2) అతిముక్తి; (3) అతిమృత్యు; (4) పంచత్వ; (5)బ్రాహ్మీ; (6) దైవీ; (7) పౌత్రీ; (8) నారకీ, (9) అగతి; (10) **సమవలయ.**

జన్మ మృత్యువుల ద్వారా ఒక యోని శరీరము నుండి మరియొక యోని శరీరము లోనికి **నియతితో సంసరణము (ప్రవేశము) చెందుటయే సంసారము.**

విద్య ఆత్మ యొక్క స్వరూపము, **కర్మ ఆగంతుక ఆవరణము.**

తన శరీర రూపీ మృత్యు భాగముతో అమృతభాగమునకు ఒక హృద్గంధి బంధనము అవిద్యా సూత్రముతో ఉత్పన్నము చెందుతూ, విచ్ఛిన్నము చెందుతూ ఉంటుంది. ఈ అమృత మృత్యు భాగముల పరస్పర బంధనము విచ్ఛిన్నము అగుటనే మృత్యువు లేదా దేహాంతము అందురు.

పృధివికి చెందిన భౌతిక శరీరము పృధివి పైనే ఉంటుంది. కేవల అనుశయము తీసుకొని చంద్రమాలోనికి వెళ్ళుచున్నది. అక్కడ కూడ సోమమునకు చెందిన అనుశయ భాగముతో చంద్రమా యొక్క రసము సమ్మిళితమై ఒక సౌమిక శరీరము నిర్మించబడుచున్నది. ఆ శరీరముతో చంద్రమా యందు కొంచెము సమయము వరకు జీవన నిర్వాహము గావించుచున్నది. ఆ శరీరము కూడ చంద్రమా నుండి మరొక ప్రదేశమునకు వెళ్ళజాలదు. ఈ కారణముగ మరొక లోకమునకు వెళ్ళే సమయమున ఆ శరీరమును విడచి కేవల అనుశయమును తీసుకొని సూర్య లేదా పృధివి లోనికి వచ్చు చున్నది. సూర్యునందు కూడ అక్కడ అనుశయ కారణముచే సూర్యునితో మిశ్రితమయి సౌర శరీరము తయారగుచున్నది. ఆ శరీరముతో కొంచెము సమయము వరకు సూర్యునందు ఉండుచున్నది. కాని, సూర్యునుండి మరొక లోకము లోనికి వెళ్ళే

సమయమున ఆ శరీరమును అక్కడే విడచి, కేవలము అక్కడి అనుశయమను తీసుకొని వెళ్ళుచున్నది. ఇదే **కర్మబంధన చక్రమందు పరిభ్రమణ యొక్క క్రమము అయి ఉన్నది.** మరియు ఈ భిన్న భిన్న మూడు శరీరములు ఈ మూడు లోకములందు జీవించి ఉండుటకు స్థితికి కారణము అయి ఉన్నది.

పంచభూతముల అనుశయముతో తయారుగనది యాతనా శరీరము –

ప్రజ్ఞాచే చేతనా తయారగుచున్నది. మరియు వైశ్వాసర అగ్ని సంబంధముతో పంచభూతముల అనుశయము కూడ ఉండుచున్నది.**పంచభూతముల ఒక స్తర పోగుపడి జమా అగుటచే అదే ఆ వైశ్వానర లేదా ప్రజ్ఞాత్మా యొక్క శరీరము అగుచున్నది. ఈ శరీరమును యాతనా (కష్టముల) శరీరము లేదా భోగ శరీరము అందురు.** ఈ భోగ శరీరముతో నరక యాతన (కష్టములను) అనుభవించునది కావున యాతనా శరీరము అందురు.

మృత్యువు తరువాత ఇంద్రియజన్యజ్ఞానము:–

స్మరణ కాలీన జ్ఞానమును అనుసరించి ఆ సమయమున అనగా పృధివిని విడిచిన తరువాత చంద్రమాకు చేరుకొనే వరకు కొంచెము కొంచెము ఇంద్రియ జన్య జ్ఞానము ఉత్పన్నము అగుచూ ఉంటుంది. మృత్యువు తరువాత బాహ్యా జగత్తు నందు శబ్ద, స్పర్శాది విషయముల సంయోగము యదార్థముగ స్పష్టముగా ఉండనందున మనసుకు చెందిన ఆ సంస్కారములు తీసుకొని స్మరణ మాత్ర జ్ఞానము ఉంటుంది. పూర్ణ జ్ఞానము ఉండదు. యదార్థజ్ఞానము లేకుండుటచే మలిన జ్ఞానము ఉండును.

నిద్రలో ప్రాణము పోయినచో కృష్ణ మార్గము :–

సుషుప్తి దశ యందు ప్రజ్ఞానాత్మను తీసుకొని విజ్ఞానాత్మ పురీతతీ నాడి యందు ప్రవేశించిన సమయమున ప్రాణము ఉత్క్రాంతి చెందినచో కృష్ణమార్గము కలుగును.

సూర్యుని వైపునకు శుక్ల మార్గములో వెళ్ళే (పయనించే) ఆత్మకు సూర్యుడు అంతిమస్థానము. చివరలో పరమానంద మోక్షము లభించును. కృష్ణ మార్గములోపయనించే ఆత్మకు అంతిమ స్థానము సూర్య ప్రకాశము లభించని ఘోర అంధకారమయము. నరకము, దుఃఖము లభించును.

ప్రాణి యొక్క యిచ్ఛపై (కోరిక) ఆధారపడిన కర్మలను 'కామము' అందురు.

పితృ స్వర్గము మూడు విధములు :- ఉదన్వతీ, పీలుమతీ మరియు ప్రద్యౌ. వీనిలో ప్రద్యౌ అన్నిటికన్నా ఉత్తమమయినది.

ఎవరి కామనలు ఆత్మ శక్తిని గుర్తించిన కారణంగా నష్టము చెంది నశిస్తాయో వాని కామనలు ఆత్మయందే పూర్తి గావింపబడుటచే ఆత్మ యందే విలీయమానమగును. అటువంటి ఆత్మకు గతి (గమనము) లేకుండా, అక్కడనే**"సమవలయముక్తి"**ని పొందును.

అగ్నిచయన యజ్ఞము మినహాగా, మిగిలిన అన్ని యజ్ఞముల వలన ముక్తి లభించదు. కాని, కేవల స్వర్గము ప్రాప్తించును.

విజ్ఞానమయ ఆత్మకు (బుద్ధి యుక్త ఆత్మకు) ప్రజ్ఞాన మయ ఆత్మ (మనో యుక్త ఆత్మ) యొక్క ప్రబల పాతక కర్మల ప్రభావముచే ఆఘాతము కల్గుచున్నది. యజ్ఞముల వలన మనుష్యునిలో దైవ సంస్కారములు ప్రబలమై, దైవాంశ ఏర్పడి సూర్యుని వైపునకు ప్రయాణించుట పరమ స్వాభావికము అగును. ఇదియే యజ్ఞ రహస్యము.

యజ్ఞ బలము నష్టము కాగా, ఆత్మ పృథివి వైపునకు భూతానుశయమై అవతరించి మరల జన్మను పొందును. ఇదియే సోమయజ్ఞ రహస్యము.

వైశ్వానర శబ్ధము :-

పృథివీ కేంద్రము నుండి పాదాల ద్వారా చేరే అంగిరా అగ్ని ద్యౌ (సూర్య) లోకము నుండి బ్రహ్మ రంధ్రం ద్వారా ప్రవేశించే ఆదిత్య అగ్ని శరీరము నందు ఘర్షణ చెందుటచే వైశ్వానర అగ్ని ఉత్పత్తి చెందును. లోకమును విశ్వమనియు, దానిని అధిష్ఠించిన నాయకుని 'నర' అనియు అందురు. ఇదియే వైశ్వానర శబ్ధము.

పృధివి మీద శరీరము యొక్క సంబంధము తెగుటతోనే ఆత్మ ఉత్క్రమణము చెంది సూర్యుని నాక లోకము కంటె పరమయిన స్కంభ మందు చేరుచున్నది. అక్కడ మొదట విద్యుత్, తదుపరి వరుణ పిదప ఇంద్ర, పిదప ప్రజాపతి మరియు చివరిలో అంతమందు బ్రహ్మ ఈ అన్ని కామ ప్రలోకముల భేదములు ఏవయితే గలవో, వాని యందు యధేచ్ఛా విహారము గావించుచూ పరమానందమును పొందుచున్నది. ఇదియే **చయన యజ్ఞము** వలన **ముక్తి ప్రాప్తి** అయి ఉన్నది.

పితృ స్వర్గముల అధిష్ఠాత యముడు. ఇక్కడ సోమము అధికముగా ఉండుటచే యముడు దుఃఖ దాయికాదు. ధర్మరాజు. యజ్ఞదాన తపముల వలన భుక్తి, ముక్తి లభించును.

సమవలయ శబ్ధము :-

ఆత్మ సమవలయము నొందక గతి చెందుటకు కారణము ఆత్మయందు కామము, శుక్రము, అవిద్య నిండి ఉండుటయే సమ = ఒకే, అవ = విధముగా, లయ = అగుట – సమవలయ శబ్ధము.

(5) విజ్ఞాన మధుసూదన

1. బ్రహ్మ చతుష్పదీ :- ఈ గ్రంథము నందు 1. ప్రజాపతి, 2. విరాట్, 3. ఆత్మా, 4. ఆత్మగతి ఈ నాల్గింటి యొక్క సువిశద వైజ్ఞానిక వివేచన కలదు. వీనిని యథావిధిగా అధ్యయనము చేయుట వలన వైదిక విజ్ఞానము నందలి అనేక సంశయములు తెలియగలవు. ఉపనిషత్తు లందు ఆఖ్యాయికా రూపమున మరియు ఉపదేశ రూపము నందు అనేక చోట్ల చతుష్పాద బ్రహ్మా యొక్క నిరూపణ కలదు. దానిపై ఆధారపడి బ్రహ్మకు నాలుగు పాదములు (దశలు, స్థితులు) కల్పన గావించబడి ఈ బ్రహ్మ చతుష్పదీ రచన గావించబడినది. నిర్గుణ, నిర్విశేష రస తత్త్వముతో ఆరంభమయి సంసారమునకు చెందిన వర్తమాన స్థితి వరకు నాలుగు ప్రకారముల అవస్థ భావించబడినది. మరియు దాని పూర్తి వివరణనిచ్చి షోడశ కళాపురుషుని ఈ గ్రంథము నందు ప్రదర్శించడమయినది. దీని భూమికా సూక్ష్మ రూపములో హిందీ భాష యందు మ.మ.పం. శ్రీ గిరిధర శర్మా చతుర్వేదీ గారు లిఖించిరి. దీని వలన గ్రంథ విషయము పూర్ణ దిగ్దర్శనము కాగలదు.

నిర్గుణ, నిర్విశేష రస తత్త్వముతో ఆరంభించి సంసారమునకు చెందిన వర్తమాన స్థితి వరకు నాలుగు ప్రకారముల అవస్థా భావించబడినది. 1. గూఢోత్మా, 2. శిపివిష్ట; 3. అధియజ్ఞ; 4. విరాట్. ఈ అవస్థలే ఒకటి రెండు పాదములుగ భావించబడినది.

నిర్గుణ నిర్విశేషముతో ఆరంభమయి కేవలము శక్తుల యొక్క వికాసము ఎక్కడ వరకు ఉంటుందో అది 'గూఢోత్మా' నామక ప్రథమ పాదము యొక్క సీమ అయి ఉన్నది. సృష్టి అయినప్పటికినీ ఇంద్రియ గ్రహణ యోగ్య స్థూలతా ఎక్కడ వరకూ ఉండదో అది రెండవ పాదము అయి ఉన్నది. ఈ సూక్ష్మ భాగము శేప (గుప్త స్థానము) మాదిరిగా వేష్ఠిత (అప్రకాశిత లేదా కప్పబడి) మయి ఉండుటచే, దీనిని 'శిపివిష్ట' నామముతో అందురు. ఇక్కడ శక్తుల యొక్క విజృంభణయే కలదు. శక్తుల యొక్క భూతముల యొక్క సంమిశ్రణ రూప యజ్ఞము మూడవ పాదము 'అధియజ్ఞ' అయి ఉన్నది. మరియు స్థూలత ఏర్పడడంతో వర్తమాన స్థితి రూప విరాట్ నాల్గవ పాదము అయి ఉన్నది.

బ్రహ్మ చతుష్పదీ గ్రంథ విషయ సూచికా :-

అథ విరాట్ పరిచ్ఛేదః :-

అథ ఈశ్వర దర్శనం

జీవదర్శనం

అథాత్మ - పరిచ్ఛేద :

ఆత్మ పరిచ్ఛేదే పంచాత్మ సంస్థా

గతి విద్యా

- ఇతి -

బ్రహ్మమ్ – సిద్ధాంతము:– బ్రహ్మ సిద్ధాంత గ్రంథ ప్రతిపాద్య విషయము సర్వ మూల కారణమయిన బ్రహ్మ యొక్క స్వరూపము తెల్పబడినది. మూలము నందు అది నిర్విశేషము. అదే పరాత్పరమై నిరంజన మగుచూ మరల అదే పరమాత్మ సృష్టి ఇచ్ఛ (కోరిక) చే సాంజనము. సకల స్వరూపధారణము గావించు చున్నది. అదే మరల వ్యతిక్రమము నందు నిరంజన పరాత్పరమయి నిర్విశేషముగ శేషించుచున్నది.

దర్శనముల ఉద్దేశ్యము జగత్తునకు మూలకారణమును అన్వేషించుట.

సాంఖ్యము జ్ఞానము మరియు యోగము దాని కర్మ.

రసబలములు రెండునూ ఒకే తత్త్వమునకు రెండు అంతర్నిహిత ధర్మములు.

ఆనందమయాధికరణము నందు బ్రహ్మకు రెండు రూపములు తెల్పబడినవి. ఒకటి నామ రూప భేదోపాధి విశిష్టము మరియు రెండవది దానికి విపరీతము సర్వోపాధి వివర్జితము.

కర్మదోషావృత్త దృష్టి మండలము ఆ వ్యాపక బ్రహ్మను శీఘ్రముగా ప్రయత్నము లేకుండా దర్శించనీయడము లేదు.

క్రియయే ధారావాహికమయి గుణ రూపతను పొందుచూ ఉన్నది. రసము నందు గుణములు ఉత్పత్తి చెందుటలేదు.

బ్రహ్మాశ్రిత బలము, బలముచే కంపము, కంపముచే ఫల స్వరూప విశేషము అనగా సంసారము కలుగుచున్నవి. రసము నిత్యము. బలము లేదా కర్మయే మరణ ధర్మమును కలిగి ఉన్నది.

నిశ్చల ఆకాశము నందు వాయువు మాదిరిగానే అన్ని భూతములు ఈశ్వరుని యందు ఆశ్రితమయి ఉన్నవి. ఆ ఈశ్వరుడు తన యందు గల అన్ని భూతములను పోషించుచూ 'భూతభృద్' అని పిలువబడుచున్నాడు.

ప్రాణ శక్తియే ఋషి, పితృ, దేవ, మను, గంధర్వ రూపము లో విభజింపబడుచున్నది.

కారణ శరీర నాశము కేవలము జ్ఞానము వలననే కలుగును. దాని వియోగమే ముక్తియై ఉన్నది.

'ఆ' ఉపసర్గ లభతే అను దాని అర్థము స్పర్శ జగత్తు బ్రహ్మ నుండి లభించినది. కావున జగత్తులకు బ్రహ్మ ఆలంబనము.

ప్రకర్ష కరోతి హి ప్రకృతిః, ప్రకర్ష యందు తారతమ్య తరతమ భేదము కలదు.

సూర్య మండల రసము 'బుద్ధి'. చంద్ర మండల రసము మనస్సు. పృధివీ మండల రసము శరీరము, ఇంద్రియములు.

'అం' అనగా అశనాయా, యిచ్ఛా లేదా కాంక్షచే 'త్మా' సర్వత్ర వ్యాపించునది అని 'ఆత్మ' శబ్ధమునకు గల అర్థము. అశనాయాకు ఆధారము రసము గావున శుద్ధరసము నందే ఆత్మ శబ్ధప్రయోగము జరుగను.

ఆత్మానందము, రసానందము శాంతి రూపము. తను ఒక స్థానములో స్థిరముగా ఉంటూ, దూరముగా ఉన్న వస్తువులను కిరణముల ద్వారా దర్శింప జేయునది. ద్యోతనము గావించునది 'జ్యోతి'. దీనినే 'నౌ' అందురు. నవధాజ్యోతి "నవదుర్గ".

భూత మాత్ర భూమికి అన్నము అయిన విధముగనే, దేవత సూర్యునకు అన్నము. మనుష్యులందు శరీరము భూతమయము. ఇంద్రియములు దేవమయములు. మనిషి రెండింటిచే బద్ధుడు.

బ్రహ్మ రూపిణీ ప్రతిష్ఠ వలననే మొత్తము జగమంతయూ ప్రతిష్ఠితమయి ఉన్నది.

మనసు కన్నా సంకల్పక చిత్తము గొప్పది. దాని కన్నా జ్ఞాన విజ్ఞానములు గొప్పవి.

రసము యొక్క పరిణామము 'తృప్తి'. దీని వలన విజ్ఞానము, ఆనందము కలుగుచున్నవి.

ఆనంద రూప రసబ్రహ్మ సర్వవ్యాపకము. బలకారణముగా సఖండ మయినప్పటికినీ, రస కారణముగ అఖండము.

భయ కారణము అజ్ఞానము. విజ్ఞానమును 'అభయ' మందురు. కాని, జ్ఞానము అజ్ఞానావృతమై మోహవశము అగుటయే 'భయ' కారణమని శ్రీ పం.మధుసూదన ఓఝా గారు తెలిపిరి.

విజ్ఞాన సిద్ధికై అవశ్యము ప్రయత్నము గావించ వలయును. రస ప్రధాన ప్రతిపత్తి శాస్త్రము వేదాంతము. బల ప్రభోధమే 'బుద్ధి' అని చెప్పబడినది. ప్రబోధ కారణముగనే భోద్ – భౌద్ద్ –బుద్ధి అయినది.

ఇష్ అనగా అన్నము. ఇష్ (అన్నము) భోగ్యమును గ్రహించు ప్రవృత్తి ఇచ్ఛా ('ఇచ్ఛా' శబ్దము యొక్క వ్యుత్పత్తి అర్థము)

బలమును ధరించి ఉండుటయే ధృతి.

పరమాత్మ యందు నిహితమయి ఉండు శ్రద్ధ ద్రవాత్మ –ద్రవరూపము కావున దీని నుండి జలము (అప్) ఉత్పన్నమగును)

సంస్కృతి శబ్ధము :- విశ్వమే సమబ్రహ్మ యొక్క కృతి సంస్కృతి.

మనసు ద్వారా పరమాత్మ యందు గావించబడే ఆత్మ సమర్పణయే యోగము. ఇదే ఉపాసనా.

కర్మ సాంతనికము. అనగా థారా ప్రవాహము. ఇదియే సంతానము కర్మ రహిత తత్త్వమునే కైవల్యము లేదా మోక్షము అందురు.

'అశ్వత్థ' అనగా జగత్ అని బృహదారణ్యకము నందు తెల్పబడినది.

బ్రహ్మ విద్యా ప్రభావముచే యజ్ఞ విద్య ప్రాప్తించును.

2. బ్రహ్మ వినయః గ్రంథము :-

అనిరుక్త ప్రజాపతి నిర్విశేష బ్రహ్మ. నిరుక్త ప్రజాపతి ఈ విశ్వము.

దిగ్దేశ కాల బంధనములోనికి రావడమే ఈ ప్రజాపతి యొక్క నిరుక్త భావము. వీటి నుండి అపరిచ్ఛిన్నమయి ఉండునపుడు వానినే అఖండ, నిష్కారణ మరియు అనిరుక్త అందురు.

ఒక భావము నుండి అనేక భావముల ఉదయము విశ్వము అని చెప్పబడుచున్నది.

సూర్యోదయము ఎక్కడ నుండి అవుచున్నదో, ఎక్కడ అస్తమించు చున్నదో అది దేవ సృష్టి ధర్మము. నిత్యము.

నామ రూప కర్మలు మూడునూ కలిపి 'అభ్వ' అందురు.

ఆకాశ రూప ఆనందము లేనిచో ఇక్కడ ఎవరు జీవించి ఉండగలరు? అనగా జీవించలేరని అర్థము.

సత్తా, విజ్ఞాన, ఆనందములనబడు మూడు తత్త్వముల కలయికచే బ్రహ్మ ప్రతీతి కలుగుచున్నది. ఒకే రసము వృక్షము యొక్క మూలము, మధ్య, ఊర్ధ్వ భాగము లందు ఎలా వ్యాపించి ఉన్నదో, అదే విధముగా బ్రహ్మ ఈ విశ్వమునందు వ్యాపించి యుండెను. బ్రహ్మ యొక్క సూత్ర రూపము నందు ఈ విశ్వము కలదు.

ఈ మొత్తము విశ్వము మృత్యువు యొక్క బంధనము నందు కలదు. గతి వంతమయిన విశ్వమందు గతితో పాటు విచ్ఛేద సంబంధము కలదు.

మహిమా బల ప్రభావముచే రసము ఉత్తరోత్తర విశేష బలములను ధారణ గావించును.

అమిత రసము నందు మిత భావము మాత్రా లేదా మాయా అందురు. దీనినే 'ప్రభా' లేదా ఆవరణము అనియు అందురు.

'మాయ' ఉదయించుటయే అవిద్యా. మరియు తొలగుటయే విద్యా. విద్యా ముక్తి యొక్కయు, అవిద్యా సృష్టి యొక్కయు రూపము. తత్త్వము యొక్క ముకుళిత భావ సంజ్ఞ చిత్తము. వికసిత భావ సంజ్ఞ చేతన.

అవ్యయ, అక్షర, క్షర భేదముతో ఉన్న మూడు ప్రకారముల ఛందస్సును భా, ప్రభా, ప్రతిభా అని కూడ అందురు. ఛందము మితి భావమునకు గల పేరు.

తన వయము యొక్క శక్తి తోను, వయోనాదము యొక్క శక్తి తోను మరల జన్మను గ్రహించుట విశ్వము యొక్క నియమము.

అత్తి ధర్మము భక్షణ శీలత లేదా అశనాయా పరోక్షభాష యందు అత్రి అని తెల్పబడినది.

యజ్ఞము రెండు విధములు. ఆహితి మరియు ఆహుతి. ఆహితి అనగా ఆధానము, చితి. అనగా ఒక బలముపై మరొక బలము వచ్చి చేరును. సోమము అగ్నికి అన్నము అగుట ఆహుతి.

ఆహవనీయ అగ్నిపై ఆధారపడి వసు, రుద్ర, ఆదిత్యులు, దక్షిణాగ్నిపై ఆధారపడి పితరులు, గార్హపత్య అగ్నిపై ఆధారపడి పశువులు, మనుష్యులు నివసించు చుందురు.

బిందువుకు నాలుగు వైపులా ఏర్పడే వృత్తాకార మండలము నాదము యొక్క రూపము. బిందువు కేంద్రము (నాభి) తోను, ప్రథి (అంచు) తో నాదము సమానమయినవి.

వస్తువును 'త్ర' అనగా రక్షించునది మాత్రా). వ్యవస్థిత మాత్రా ప్రకృతమందు వస్తు జనక మగుటచే జాతి అనబడుచున్నది. మాత్రా వ్యవస్థ వలననే వస్తువులు భిన్న భిన్న రూపముతో ఉత్పన్నము చెందుచున్నవి.

మాత్రల వలన నిష్పన్నమయిన గురులఘు వ్యవస్థతో ఏ వస్తువు భిన్నమగుచున్నదో, దానిని వృత్తము అందురు. వస్తు స్థితి యందు గురు లఘు వ్యవస్థ నియతస్థానము లందు అవస్థితమయిన మాత్రల పైననే నిర్భరమయి (ఆధారపడి) ఉన్నది. స్వర విశేష సమష్టి మాత్రా జాతి యందు కారణమయి ఉన్నది. అదే విధముగ స్వర విశేష వ్యష్టి మాత్రా వృత్తమందు కారణమగుచున్నది.

ఛందస్సు ఆర్థిక మరియు వాచిక భేదముతో రెండు విధములు. ప్రస్తుతము వాచిక ఛందముల నిరూపణ చేయబడుచున్నది. ఈ వాచిక ఛందము లందు అనేక వర్ణములతో నిష్పన్నమయిన శరీరము కలిగిన వాణీ యొక్క అభినయము అయిన పిదప ఏదో ఒక ప్రకారముగ మర్యాదతో బద్ధమయిన ఛందములకు ఆధార భూతమయిన భూమికా అనుభవ మగుచున్నది. ఏ భూమికా యొక్క స్వరూపము వర్ణముల పరివర్తన అయిన పిదప కూడ నష్టమగుట లేదో మరియు ఆ మర్యాదానాశము అయిన పిదప ఆ భూమికా నాశము అగుచున్నది. ఆ అనిర్వచనీయ వర్ణ భూమికా లేదా మర్యాదయే 'ఛందము' (ఛందస్సు) అనబడుచున్నది.

అక్షర సంఖ్యతో నియతమయిన వాక్‌ను ఛందము లేదా గురు లఘు రూపముతో నియతమయిన వాక్‌ను వృత్తము అందురు. గాయత్రి మొదలగు వైదిక ఛందస్సులను 'అక్షర ఛందము' అందురు.

పదనిరూపణ :-

పద్యము నందు విశ్రామ స్థానమును 'పదము' అందురు. అది మూడు రకములు – పాదఖండము, పాదము మరియు దళము. ఏ ప్రకారము అయిననూ విశ్రామము

అయినచో, దానిని 'పాద ఖండము' అందురు. ఎక్కడ పాద ఖండముతో సంబంధము లేకుండా అధిక విశ్రామము అగుచున్నదో, దానిని పాదము అందురు. ఎక్కడ పాదముతో సంబంధము లేకుండా, అధిక విశ్రామము అగుచున్నదో దానిని 'దళము' అందురు. ఎక్కడ ఈ విశ్రామస్థానములతో సంబంధము లేకుండా, సర్వాధిక విశ్రామము అగునో, ఆ విశ్రామస్థానము చతుష్పదీ (నాలుగు పాదములు కలిగిన) శ్లోకము లేదా పద్య శబ్దముతో వ్యవహరింపబడుచున్నది.

అవష్టంభ నిరూపణ :-

అవష్టంభ, విష్టంభ, యమ, యతి, విరతి, విరామ, విశ్రామ, విచ్ఛేద, తృటి శబ్ధములు సమానార్థకములు అయి వున్నవి.

అవష్టంభ న్యూనతా లేదా ఆధిక్యత (హెచ్చు తగ్గులు) తారతమ్యముచే అయిదు ప్రకారములుగ కలదు. (1) అయతి; (2) యతి; (3) విరతి; (4) విచ్ఛేద; (5) అవసాయ.

గతి విశేషముచే నడిచే గుఱ్ఱము ఆగి ఆగి చరణములను (పాదములను) సంచాలనము చేయుచున్నది. గతి రూపతను కలుగజేసే ఈ అవష్టంభమును 'అయతి' అందురు. నడుస్తూ ఉన్న గుఱ్ఱమును కళ్ళెముతో నియంత్రణ గావించ వచ్చును. దాని వలన గుఱ్ఱము నిమ్న ప్రదేశములందు క్రింద పడదు. కాని, దాని గతియు ఆగదు. ఈ అవష్టంభమును 'యతి' అందురు. సమాచారమును తీసుకొని వెళ్ళే మనుష్యుడు గుఱ్ఱముపై కూర్చొని వెళ్ళుచూ, ఏ పురుషునకు సందేశము ఇవ్వవలెనో, ఆ పురుషుని వద్దకు చేరి ఆ సందేశము నిచ్చి, తిరిగి వచ్చిన తరువాత గుఱ్ఱము నుండి దిగక మరియు భవిష్యత్ ఏమిటా (ముందు ఏమి చేయాలా) అని ఆలోచిస్తూ ఉండునో, ఈ అవష్టంభమును 'విరతి' అందురు. గుఱ్ఱపు సవారీ చేస్తూ, పరుగిడుతూ కూడ మార్గము నందు కలిసిన మిత్రుని వద్దకు చేరి, కొంచెము విశ్రామము తీసుకొని మరియు వార్తాలాపముతో చిత్త

వినోదము గావించి, మరల తన మార్గమున పయనించును. ఈ అవష్టంభమును 'విచ్ఛేదము' అందురు. ఏవిధముగా గుఱ్ఱపు సవారి గమ్యస్థానమునకు చేరిపోయి ఆగిపోయి ఉండునో, ఆ అవష్టంభమును 'అవసాయ' మందురు.

'సురాసుర శిరోరత్న నిగృష్ట చరణారవిందః శివః సర్వధా సంసారాఖిలకేశ నాశనః
"భవబంధే క్లేశ నాశాయ నారాయణ చరణ సరోజ ద్వంద్వ మానంద కందమ్"

'యతి'కి ముందు, వెనుక గల వర్ణములందు సంధి కాగలదు. మరియు సమాసము కూడ కాగలదు.

వర్ణములు :– సంస్కృత భాషా ఛందము లందు సానుస్వార, సవిసర్గ, మరియు ఆ, ఈ, ఊ, ఏ, ఐ, ఓ, ఔ అనునవి గురువు గానే భావించ బడుచున్నవి.

మాత్రా – వర్ణ స్వరూపమును సీమితముగావించు తత్త్వము 'మాత్రా'.

గణము :– సమూహ విశేషమునకు కల్పిత గణ సంజ్ఞ ఇవ్వబడినది. 'మ' గణ, 'న' గణాది గణముల ద్వారా ఛందము యొక్క నిర్వచనము దగ్గరగా తెలియగలదు. వర్ణగణము, మాత్రాగణము భేదముచే గణము రెండు రకములు.

గతి :– కాలకృత, యతి కృత, నాదకృత మరియు ప్రదేశకృత భేదముచే నాలుగు ప్రకారములుగ కలదు.

కాలకృత గతిని వృత్తి అందురు. అది ధృతా, మధ్యా, విలంబితా భేదముతో మూడు విధములు అయి ఉన్నది.

జలధరమాలా, వాసంతీ, రుచిరా, భ్రమర విలసితా, మొదలగు ఛందోభేదము ధృతా వృత్తికి చెందినది. భుజంగ ప్రయాత, శార్దూలవిక్రీడితాది ఛందములందు మధ్యావృత్తి కలదు. చర్చరీ చామర వసంత తిలకా నిశిపాలకాది యందు విలంబితావృత్తి కలదు. మాలతీ మొదలగు ఛందములందు ధృత మధ్యావృత్తి యున్నది.

రెండవది యతి కృత గతి. దీనినే లయ అందురు. దుఃస్థిత వర్ణాది ప్రయోగము వలన ఆ లయకు వ్యాఘాతము అగుటచే ఛంద సౌష్ఠవము యొక్క వినాశన మగుచున్నది. ఆ లయ ప్రత్యేక ఛందము నందు వర్ణ, మాత్రా, అవష్టంభ భేదముతో భిన్న భిన్నము అగుచున్నది.

గతి కి చెందిన అంగభూత అవష్టంభము కూడ అణుధృత – ధృత, ధృవిరామ – లఘు – లవిరామ– గురు – ప్లుత భేదముచే సప్తవిధమయి ఉన్నది.

మూడవది నాద కృత గతిని ధ్వని అందురు. భిన్న భిన్న ఛందముల అభినయమందు కొన్ని వర్ణముల ఉచ్ఛ స్వరతా, కొన్ని నీచస్వరతా లేదా సమతా ఉండును. ఇక్కడ నాద కారణముగా గతి భేదము అగుటచే దీనిని ధ్వని అందురు.

సమయ నిరూపణ :– సమయ, సంకేత, పరిభాషా, సంజ్ఞా అనునవి సమానార్థక శబ్దములు. సమయ–లోక తంత్ర సిద్ధ, సాధారణ తంత్ర సిద్ధ, ప్రతి తంత్ర సిద్ధ భేదముచే మూడు ప్రకారములుగ కలదు.

ఛందోగణితము :– ఛందస్వరూపములను పూర్ణ రూపముతో తెలుసుకొనుట కొరకు ప్రస్తారక్రియ ఆవశ్యకమయి ఉన్నది. మరియు ప్రస్తార శుద్ధి కొరకు నష్ట, ఉద్దిష్ఠ, శలాకా, పతాకా, మేరు మరియు మర్కటీ యొక్క జ్ఞానము ఆవశ్యకమయి ఉన్నది. వీని యందు ప్రస్తార, మేరు మరియు మర్కటీ సంగృహీత అర్థమును తెలియజేయును ఉద్దిష్ఠ, శలాకా, పతాకా ఏకైక అర్థమును సిద్ధిగావించును. ప్రస్తార, నష్ట, ఉద్దిష్ఠ, శలాకా, పతాకా, మేరు మరియు మర్కటీ ఈ ఏడింటిని (7) "ప్రత్యయము" అందురు. ఈ ప్రత్యయముల యొక్క నిరూపణ 'ఛందోగణిత' అధికారము నందు గావించబడినది.

ఛందః పదముల స్వరూపము యొక్క ఉల్లేఖనము న్యాసము అనబడును. గౌణవృత్తిచే ఛందః పదముల ఉల్లిఖిత స్వరూపమును కూడా న్యాసము అందురు. ఏదేని ఒక న్యాసమును ప్రస్తావించిన పిదప మూడు క్రియల ద్వారా పరన్యాస కల్పన గావించి

పూర్వన్యాసమునకు క్రింద పరన్యాసమును ఉల్లేఖించుట (ప్రస్తావించుట) న్యాస క్రమముగా చెప్పబడుచున్నది. న్యాసము లందు ఫణ ఆకృతి కలిగిన రేఖ (ऽ) గురు అక్షరము యొక్కయు, దండ ఆకృతి కలిగిన తిన్ననైన నిలువు రేఖ (।) లఘు అక్షరము యొక్క చిహ్నము అయి ఉన్నవి.

మేరు నిరూపణ :- పర్వతాకారముచే దీని ఉల్లేఖన ఉండుటయే స్వరూప సామ్య కారణముగ 'మేరు' అనబడుచున్నది. లేదా లోక విన్యాసముల ప్రమాణ సూత్రము ఎక్కడ సంనివిష్ఠమయి ఉన్నదో, దానిని లోక మందు 'మేరు' అందురు. అదే విధముగా ప్రస్తార విన్యాసముల యొక్క ప్రమాణ సూత్రము ఎక్కడ సంనివిష్ఠమయి ఉన్నదో, దానికి మేరు సాధర్మ్య కారణముచే 'మేరు' అనబడుచున్నది.

మర్కటీ - సాలెపురుగు నిరూపణ :-

ఊర్ణనాభికీటము సాలెపురుగును మర్కటీ (మకడీ - హిందీ) అందురు. దానిచే నిర్మితమయిన చక్ర జాలముతో సమానమయిన ఈ మర్కటీ ప్రత్యయము యొక్క ఉల్లేఖనమగుటచే ఈ ప్రత్యయమునకు మర్కటీ చక్రజాల సంజ్ఞా ఇవ్వబడినది.

అధ్వయోగ

ద్విగుణిత ప్రస్తార సంఖ్య యందు ఒక సంఖ్య తక్కువ ఇవ్వడము వలన అవశిష్ట సంఖ్యా ఆ ప్రస్తారము యొక్క 'అధ్వా' అని చెప్పబడుచున్నది. గురు లఘు అక్షరముల శ్రేణి (వరుస) ఉత్తరాధర భావముచే వ్రాయడము వలన ఎంత ప్రదేశము యొక్క వ్యాప్తి అగుచున్నదో ఆ అక్షర వ్యాప్తి భూమిని వ్యవహారము కొరకు 'అంగుళ' శబ్దముతో చెప్పుదురు.

శలాకా

1, 6, 15, 20, 15, 6, 1 ఈ ప్రకారము ఈ రూపముతో సప్త అవయవములతో కూడిన షడక్షర శలాకా అనబడుచున్నది.

ఖండమేరు

మాత్రామేరు యే ఎప్పుడయితే వామ లేదా దక్షిణ భాగమందు లేకున్నచో దానిని ఖండమేరు వందురు.

ఛందోనిరుక్తి

యజ్ఞశాస్త్రము ఛంద శాస్త్రము లేనిచో అపర్యాప్తము

"ఏ పురుషుడు ఋషి ఛంద దేవతా బ్రాహ్మణ జ్ఞాన రహితముగ మంత్రము ద్వారా యజ్ఞము చేయునో మరియు మంత్రము పఠించునో అతను స్థాణువు అయిపోవును. (అనగా రాయి లేదా శిల వంటి జన్మములు) గోయి లేదా గర్తము నందు పడిపోవును లేదా మరణించును మరియు పాపీ అగును. అందువలన ప్రత్యేక మంత్రము నందు ఋషి ఛందము మొదలగు వాని జ్ఞానము కలిగి ఉండవలయును." ఆవిధముగా శ్రుతి (వేదము) తెల్పుచుననది.

గాయత్రీ మొదలయిన ఛందముల జ్ఞానము లేకుండా ఎవరు అధ్యయనము చేయుదురో, అనువచనము లేదా జపము చేయుదురో, హవనము గావించుదురో, యజ్ఞము చేయుదురో వాని జ్ఞానము (బ్రహ్మ) నిర్వీర్యయు అయిపోవుచున్నది. అటువంటి వారు శీఘ్రమే పతన గర్త (గొయ్యి) యందు పడిపోవుదురు. స్థాణుత్వమును పొందుదురు లేదా పాపీ అగుదురు. మరియు ఎవరు ఋషి ఛంద దేవతాదులను గురించి తెలుసుకొని మంత్రములను అధ్యయనము చేయుదురో, వారి బ్రహ్మ (జ్ఞానము) బలము కలిగినదై మరియు మంత్రముల యొక్క అర్థమును కూడ తెలుసుకున్నచో వాని వీర్యము (ధర్మము) బలవత్తర మగుచున్నది. వారు జప హవన లేదా యజ్ఞ ఫలమును కలిగి ఉందురు. ఈ ప్రకారము ఛంద శాస్త్రము వలన ఎన్నో ప్రయోజనములు కలవు. ఛంద శాస్త్రము యజ్ఞ శాస్త్రమునకు ఉపకారకము.

ఛంద శాస్త్రము వాద్య – నృత్య – నాట్య శాస్త్రములకు ఉపకారకము అయి ఉన్నది.

‘శిల్పం ఛందః’ అను శృతి శిల్పమును ఛందమనియే అనుచున్నది. ఏ సంపూర్ణ చర మరియు అచర జగత్తు కనపడుచున్నదో, అది విశ్వకర్మ యొక్క శిల్పము అయి ఉన్నది.

గాయత్రీ మొదలయిన ఛందములు పురుషుని ఆచ్ఛాదితము గావించి పాపకర్మ నుండి నివారించు చున్నవి.

తైత్తరీయ శృతి యందు కూడ అగ్ని చయనమందు చీయమాన అగ్ని యొక్క సంతాపము ఛాదక మగుట వలన దీనికి ఛందస్త్వము చెప్పబడినది.

ఛాందోగ్యోపనిషత్ నందు కూడ తెల్పబడినది ఏమనగా ‘దేవతా అపమృత్యు భయముతో భయభీతులయిన వారిని గాయత్ర్యాది ఛందములతో వారిని ఆచ్ఛాదితము గావించి, అపమృత్యు, నివారణ చేయును. అందుచే ఛందస్సునకు అపమృత్యు వారణాత్మక ప్రయోజనము కూడ కలదు. ప్రాచీన కాలము నందు అసురులచే పరాజితులయిన దేవతలు గాయత్రీ మొదలగు వానిచే తమ శరీరమును ఆచ్ఛాదితము చేసుకొని అసురులపై విజయమును పొందిరి. ఇదియే ఛందముల ఛందస్త్వము. వృద్ధ పరాశర వచనము కూడా తెలియజేయునదేమనగా ఛందములచే ఆచ్ఛాదిత శరీరము కలిగిన వ్యక్తి శత్రువులను జయించి, విజయము పొందును. ఇది ఛంద శాస్త్ర ప్రయోజనము.

ఛందశ్శాస్త్రము లేకున్నచో ప్రసంగములందు స్వేచ్ఛాచారిత అధికమయి, మర్యాదా రహిత మగుటచే ఫల స్వరూపముగ అనర్థములు కలుగగలవు లేదా ప్రాప్తించ గలవు.

ఛందశ్శాస్త్రము యొక్క ఆవశ్యకత కేవలము వైదిక ఛందస్సుల జ్ఞానము కొరకే గాక, లౌకిక ఛందస్సుల స్వరూప జ్ఞానము కొరకు కూడ అయి ఉన్నది. ఘటమును ప్రత్యక్షము గావించుకొనుటకు తెరువబడిన నేత్రము తదతిరిక్త ఇతర వస్తువులను కూడ ఏవిధముగా చూచునో అదే ప్రకారము వైదిక ఛందముల కొరకు అపేక్షితమయిన ఛందః శాస్త్రము లౌకిక ఛందో విషయక జ్ఞాతవ్య జ్ఞానము కూడ కలుగ జేయుచున్నది.

కావ్య ప్రయోజనము లందు సర్వోత్కృష్ట ప్రయోజనము రసోద్భోద (రసోద్భవము) అని తెల్పబడినది. అది మంచి ఛందస్సుతో కూడిన కావ్యము వలననే కుదురుతుంది. అపచ్ఛందోయుక్త కావ్యము రసమునకు విఘాతకమయి ఉన్నది.

పంచాంగతావాదము

పద్యచ్ఛందోవేదమునకు సంబంధించి శిక్షా గణిత నిరుక్తి వ్యాకరణ మరియు కల్పము ఈ అయిదు అంగములు తెల్పబడినవి. కాని ఛందోరూప ఆరవ అంగము వలన షడంగాత్మకమని భావించవలయును. సంసారము (ప్రపంచము) నందలి అన్ని వస్తువులు మర్యాదాబంధ రూప ఛందముతో బద్ధమయినవి. అన్ని వస్తువులందు ఛందము అనుస్యూతమయి ఉన్నది. అంతేగాక ఛందము కూడ ఛందముతో అనుస్యూతమయి ఉన్నది. ఛందస్సును బ్రహ్మ వ్యాపకతగా అనగా సర్వవ్యాపకత్వముగా తెలుసుకొన వలయును. ఛందములను మర్యాదయందు ఉంచునది అధ్వయోగము.

ఛందస్తత్వవాదము

"అగ్నిమీడే పురోహితం యజ్ఞస్య దేవమ్ఋత్విజమ్ ।
హోతారం రత్నధాతమమ్ ॥" ఈ మంత్రము ఛందస్సు అయి ఉన్నది.

'పథివీ గాయత్రీ' 'అగ్ని ర్గాయత్రీ', 'బ్రహ్మ వర్చసం వైగాయత్రమ్' 'బ్రహ్మ గాయత్రమ్', 'బ్రాహ్మణోగాయత్రః' 'చతుర్వింశత్యక్షరా వాగ్ గాయత్రీ' ఈ శృతి వచనములందు పృధివీ, అగ్ని, బ్రహ్మ వర్చస, బ్రహ్మ, బ్రాహ్మణ మరియు (24) ఇరవై నాలుగు అక్షరముల వాక్కు గాయత్రీ అని తెల్పబడినది. ఛందస్సు అనగా సంస్కారమను అర్థము కూడా కలదు.

సూర్యసప్త ఛందోరథము :– ఉత్తరము వైపునకు బృహత్సామను కలిగి మరియు దక్షిణము వైపు రథంతర సామ కలిగిన విరాట్‌యే సూర్య రథము అని తెలియుచున్నది. సర్వ దక్షిణము నందు గాయత్రీతో ఆరంభమయి సర్వోత్తరమందు జగతీ ఛందము వరకూ సప్త (ఏడు) ఛందములు ఉండుటచే ఛందో మర్యాదా అభిప్రాయముతో సూర్య

రథము సప్త చక్రగ చెప్పబడుచున్నది. దక్షిణమున గాయత్రీ ఉత్తరమున జగతీ రెండు ఛందములు ఉండుటచే రెండు చక్రములు కలిగిన రథముగా, కాలచక్ర పరివర్తన అభిప్రాయముతో ఏక చక్ర రథముగా తెల్పబడుచున్నది.

ఛందోవ్యాకరణము :-

ఛందః కల్పము

ఛందః కల్పము నందు అభినయ కర్మ, దోషము, మర్మచింతా, కవికర్పటీక రచనా మరియు ఛందోమాలా అనబడు అయిదు విషయములు కలవు.

వైదిక కోశము :- ఈ కోశము ఒక విధముగా నిఘంటువు నందు వచ్చే శబ్ధములను ప్రకరణ రూపముతో విభక్తము గావించిన పద్యమయ కోశము. దీనికి ఉత్తరార్ధము నందు బృహత్ ద్వేతా యొక్క దైవత ప్రకరణము కూడ సంగృహీతము గావించబడినది. దీని ప్రకాశనము శాకే (శక సం॥ము కావచ్చును) 1828 నందు జరిగినది.

ప్రస్తుతము పం. అనంత శర్మా గారి ద్వారా సంపాదితమయిన ఈ కోశము వైదిక యంత్రాలయ, అజ్మీరు నందు మరల ముద్రిత మయినది. వైదిక కోశ విషయానుక్రమము–

దైవత వర్గము -

(1) త్రిలోకీస్థా దేవతా, (2) భూమిష్ఠా దేవతాః; (3) అంతరిక్షస్థా దేవతాః; (4) దివిష్ఠా దేవతాః

మనుష్య వర్గము :-

(1) మనుష్యః; (2) మేధావీ; (3) స్తోతా, (4) ఋత్విక్; (5) అధ్యక్షః, (6) చౌరః; (7) అపత్యమ్

దివ్య వర్గము -

(1) ద్యావాపృధివ్యౌ; (2) పృధ్వీ; (3) హిరణ్యమ్; (4) అంతరిక్షమ్; (5) దిశః; (6) కిరణాః; (7) దినమ్; (8) ఉషాః, (9) రాత్రిః; (10) మేఘః; (11) జలమ్; (12) నదీ; (13) అశ్వాః,

ధర్మ వర్గము :-

(1) మహాన్; (2) క్షుద్రః; (3) బాహుః; (4) సమీపః; (15) దూరః; (6) పురాణః; (17) నవీనః, (8)అంతర్హితః; (9) సుందరః; (10) రూపమ్; (11) హస్తౌ, (12) అంగులయః; (13) కర్మ; (14) యజ్ఞః (15) సత్యమ్; (16) వాక్; (17) ప్రజ్ఞా; (18) సుఖమ్; (19) బలమ్; (20) క్రోధః, (21) వజ్రమ్; (22) యుద్ధమ్, (23) ధనమ్; (24) గౌః; (25) అన్నమ్; (26) గహమ్; (27) కూపః (28) ప్రజ్వలనమ్; (29) శీఘ్రః

క్రియావర్గము :-

(1) గతిః; (2) వ్యాప్తిః; (3) ఈశనమ్; (14) అధ్యేషణమ్; (5) అర్చా; (6) పరిచర్యా, (7) యాచనా; (8) ఈక్షణమ్; (9) ఇచ్ఛా, (10) దానమ్; (11) భోజనమ్; (12) ప్రజ్వలనమ్; (13) క్రోధనమ్, (14) హవనమ్; (15) శయనమ్

ఉపసర్గ వర్గము :-

ఉపసర్గ సంగ్రాహః నిపాత సంగ్రహశ్చ

ఏకపదిక వర్గము :-

(1) ద్వాషష్ఠిపదాని, (2) చతురశీతి పదాని; (3) ద్వాత్రింశ శతపదాని

ఏకపదికార్థ వర్గము :-

(1) ద్వాషష్ఠి పదానామర్థాః (2) చతురశీతి పదానామర్థాః; (3) ద్వాత్రింశ శత పదానామర్థాః (4) దశానవగమోదాహరణాని; (5) ద్విపదైకార్థ సంగ్రహః

అనేకార్థ వర్గము :-

(1) ద్వ్యర్థ సాధారణ పదాని, (2) అనేకార్ధ శబ్దాః (3) అనేకార్థ ధాతవః

బృహద్దేవతా వర్గము :-

(1) ప్రధాన దేవతా విచారః; (2) అగ్ని భక్తయః (3) ఇంద్ర భక్తయః (4) సూర్య భక్తయః; (5) అగ్ని నామాని పంచ. (6) ఇంద్ర నామాని షడ్ వింశతిః (7) సూర్య నామాని నవ; (8) వర్గ సంగ్రహః కవి పరిచయశ్చ

ఇతి శుభమ్

ఓం తత్ సత్

ఋగ్యజుః సామభిస్తత్వం నిర్దిశన్ సర్వతః సుఖమ్ ।
ప్రవర్తయన్ జ్ఞాన రూపీ భగవాన్మే ప్రసీదతు ॥

వేదమంత్ర స్తుతాః సర్వా నిర్దిష్యంతే2థ దేవతాః ।
సోమపాస్తు త్రయత్రింశత్ త్రయస్త్రింశద సోమపాః ॥

ఆగిత్యా వసవో రుద్రా విశ్వేదేవ గణావపి
ప్రజాపతి వషట్కారౌ వాశ్వినౌ వేతి సోమపాః ॥

పదనిరుక్తము :- ఈ గ్రంథము నందు నామ, ఆఖ్యాత, ఉపసర్గ మరియు నిపాత ఈ నాలుగు ప్రకారముల పదముల వివేచన కలదు. దీనితో పాటు జాతి శబ్ద, గుణ శబ్ద, క్రియా శబ్ద మరియు యదృచ్ఛా శబ్దముతో పూర్వాచార్యులు ద్వారా భావించబడిన నాలుగు ప్రకారముల శబ్దములలో నుండి యదృచ్ఛాశబ్ధము నిరాకరించబడినది. పైన తెల్పబడిన పదముల వివేచన గావించుచూ కొంత నవీన దృష్టికోణము కూడ ప్రస్తుతము గావించబడినది. ఈ గ్రంథ సంపాదనము స్వామీ సురజన దాస్‌గారు గావించిరి.

ప్రకాశనము పం. ప్రద్యుమ్న శర్మా ఓఝూ గారు విక్రమ సం॥ము 2009 నందు అనగా 1952 అంగ్ల సం॥ము నందు గావించిరి.

వ్యాకరణ వినోద :- ఈ గ్రంథము నందు 1. సమాస ప్రకరణము; 2. తద్ధిత ప్రకరణము; 3. సనాద్యంత ప్రక్రియా; 4. కృత్య ప్రక్రియా; 5. నామధాతు మరియు; 6. అవ్యయప్రకరణము అను ఆరు ప్రకరణములు కలవు. ఈ గ్రంథము నందు వ్యాకరణ నియమముల యొక్క ఉపపత్తి పూర్వక నిరూపణ చేయబడినది. వ్యాకరణ శాస్త్రమును సూత్రములు లేకుండా తెలుసుకొనే అద్భుత విద్వత్వాపూర్ణ ప్రయాస గావించబడినది. ఈ గ్రంథమునకు చెందిన తద్ధిత మరియు కృదంత ప్రకరణము అపూర్ణముగానే ఉన్నది. ఈ గ్రంథము వలన పూజ్య పం. మధుసూదన ఓఝూ వారి వ్యాపక భాషాశాస్త్రీయ దృష్టి యొక్క పరిచయము లభించుచున్నది. వ్యాకరణ నియమములను నిర్దేశముగావించుటకు వెనుక ఏ కారణము ఉన్నది? దీని దార్శనిక వివేచన సర్వదా నవీనము అయి ఉన్నది. వ్యాకరణ శాస్త్రము నందు అభిరుచి కలిగిన వారి కొరకు ఈ గ్రంథము నిశ్చయముగ అపూర్వ సామాగ్రీ అందించగలదు. ఈ గ్రంథము యొక్క మూల పాండు లిపి భిన్న భిన్న స్థానములందు వేరు వేరు వ్యక్తుల వద్ద యున్నది. దాని ఆచూకే (సమాచారము) తీయడము మరియు ఒకటి గావించి పాఠ నిర్ధారణ చేయడము ఎంతో పరిశ్రమ సాధ్య కార్యము అయినది. కాని, కేంద్రీయ సంస్కృత విద్యా పీఠ్, జయపుర్‌కు చెందిన ఉపాచార్య డా. హింద్ కేసరీ గారు మరియు వారి నిర్దేశన మందు శోధనగావించిన శ్రీ మహేంద్ర కుమార శర్మాగారు ఎన్నో మాసములు పరిశ్రమ గావించి ఈ కార్యమును పూర్తిగావించిరి.

(2) జ్యోతిశ్చక్రధర :– ఈ మహాగ్రంథము నందు అయిదు (5) అంతర్గత గ్రంథములు కలవు. అవి

(1) తారా విజ్ఞాన

(2) గోళ విజ్ఞాన

(3) హోరా విజ్ఞాన

(4) కాదంబినీ – సౌదామినీ

(5) లక్షణ విజ్ఞాన

కాదంబినీ – ఈ గ్రంథము నందు క్రమముగా 1. గర్భాధ్యాయము; 2. ద్వాదశ మాసికాధ్యాయము; 3.నిమిత్తాధ్యాయము; మరియు 4. శకునాధ్యాయము–తత్కాలధ్యాయ. ఈ నాలుగు అధ్యాయములు కలవు. వీనియందు వర్ష సంబంధమయిన అన్ని విషయములు హిందీ భాషానువాద సహితము స్పష్ట రూపముతో తెలియజేయబడినవి. వర్షమునకు చెందిన గర్భధారణ 12 (పన్నెండు) మాసములందు ప్రత్యేక దినము యొక్క లక్షణము మరియు యోగ, గర్భ మొదలయిన మంచి శకునములు ఉన్నప్పటికినీ వర్షములు కురియక పోవుటకు కారణము మరియు అనేక ప్రకారముల ప్రశ్నలు మరియు పరీక్షలతో శీఘ్రముగా (వెంటనే) వర్షము కురియక పోవుట ఇటువంటి ఎన్నో విషయములు వ్రాయబడినవి. భిన్న భిన్న దేశములకు చెందిన సుభిక్ష దుర్భిక్ష మొదలయిన వాని విషయములు కూడ వ్రాయబడినవి. ద్వార పరిజ్ఞాపక చక్రము మరియు సముద్ర చక్రము మొదలగు ఎన్నో కోష్ఠముల ద్వారా కూడ విషయముల సులభముగా తెలియజేయబడినవి. ప్రసంగ వశమున భూకంపము, ఉల్కాపాతము మొదలగు అనేక విషయములకు కారణములు తెల్పబడినవి. కాదంబినీ ప్రథమావృత్తి విక్రమ సం॥ము 1994 నందు జరిగినది. ద్వితీయా వృత్తి సంపాదకత్వము, ప్రకాశనము పం.పద్యుమ్న శర్మా ఓర్ఝా గారు విక్రమ సం॥ము 1999 నందు గావించిరి.

కాదంబినీ – భూమికా

అన్నాద్భవంతి భూతాని, పర్జన్యాదన్న సంభవః ।
యజ్ఞాద్భవతి పర్జన్యో, యజ్ఞః కర్మ సముద్భవః ॥

అన్నము వలన భూత – ప్రాణులు జీవించుచున్నవి. అన్నము పర్జన్యము (వర్షము) నుండి ఉత్పన్నము చెందుచున్నది. పర్జన్యము యజ్ఞము నుండి ఉత్పన్నమగుచున్నది. ఈ యజ్ఞము కర్మచే సముద్భూత మగుచున్నది.

అగ్నిమయ సూర్యునందు ఆ స్వరూప రక్షక పరమేష్ఠీ సోమము అనవరతము ఆహుతమగుచున్నది. ఇందువలననే సూర్యుని 'అగ్ని హోత్రము' అందురు. మరియు ప్రకాశ మండలమును 'సంవత్సర యజ్ఞము' అందురు. సమిత్యేకీభావే – సమ్ = ఏకత్ర వసన్ సరతీతి సంవత్సరః 'సర్వత్రశ్చరతీతి సంవత్సరః' అందురు.

మన ఆధ్యాత్మిక యజ్ఞము పార్థివ ప్రాణప్రధానతచే మర్త్యభావాను గృహీతమయి ఉన్నది. ఆధ్యాత్మిక ప్రాణ దేవతలను ఆవైధయజ్ఞము ద్వారా ఆది దైవిక ప్రాణ దేవతలతో సంధానము గావించి, అమృత భావమును పొందుటయే కర్మ ప్రధాన భౌతిక యజ్ఞము యొక్క ఫలము.

సోమమును మరియు వాయువును మనము కంటితో చూడలేము. దీనికి కారణము వాని యందు అత్రి ప్రాణము లేక పోవుటయే.

సోమము యొక్క అవస్థావిశేష నామము జలము.

స్వయంభూ బ్రహ్మాగ్ని రూప ప్రాణము నుండి మొట్టమొదట జలము యొక్క సృష్టి జరిగినది. పరమేష్ఠీ విష్ణు మండలోద్భవ గంగాజలము నందు 'అంభః' అను జలము పరమ పవిత్రమయినది అధికముగా కలదు.

అశ్వినీ నుండి చిత్రా వరకూ దేవ మండలము. దీనియందు ఉత్పన్నమయిన ప్రాణి దైవీ సంపత్తును కలిగి ఉంటుంది. విశాఖ నుండి భరణీ వరకు అసుర మండలము కలదు. దీని యందు అసుర ప్రధానత ఉంటుంది. దీని యందు ఉత్పన్నమయిన ప్రాణి అసుర సంపత్తి ప్రధానతచే మారణోచ్చాటనాది తంత్రోక్త క్రూర కర్మ, క్రూర కార్యము ఈ మండలము నందు గావించబడుతూ ఉంటుంది.

యజ్ఞ జన్య దైవాత్మ యొక్క స్వరూపమును యధాతథముగా పొందుటకు యజ్ఞ యాగాది దైవిక కార్యము ఈ దైవ మండలము నందే గావించవలెను. కావున యజమాని యజ్ఞారంభము నందు

"అశ్వినోర్బాహుభ్యాం పూష్ణో హస్తాభ్యాం త్వాం22 దదేనార్యసి "

ఈ మంత్రమును చదివి దేవమండలమును ధ్యానము లోనికి తెచ్చుకొనును.

(5) (4) (3)

మొత్తము నక్షత్రములు 1. తారా నక్షత్ర, 2. తారా వ్యూహ నక్షత్ర, 3. స్వదేశ నక్షత్ర, 4. గతి నక్షత్ర మరియు 5. సాంపాతిక నక్షత్ర భేదములచే అయిదు ప్రకారములుగ కలవు.

ఏ నక్షత్రముపై వసంత సంపాతమగునో దాని నుండి ప్రారంభించి, ప్రతి దినము ఎంత చంద్రగతి అగుచున్నదో అంత దూర ప్రదేశమును సాంపాతిక నక్షత్రము లందురు. అవి 28 కలవు.

నక్షత్రములకు సంబంధించిన తొమ్మిది వీధులను తొమ్మిది నాడీ వృత్తములు అందురు అవి –

1. భరణీ, కృత్తికా, స్వాతి – నాగవీధీ
2. రోహిణి, మృగశిరా, ఆర్ద్రా – గజవీధీ
3. పునర్వసు, పుష్య, ఆశ్లేష – ఐరావతవీధీ
4. మఘా, పూర్వాఫల్గుణీ, ఉత్తరాఫల్గుణీ – వృషవీధీ
5. పూర్వాభాద్ర, ఉత్తరాభాద్రా, రేవతీ, అశ్వినీ – గోవీధీ
6. శ్రవణ, ధనిష్ఠా, శతభిషా – జరద్గవవీధీ
7. అనురాధా, జ్యేష్ఠా, మూలా – మృగవీధీ
8. హస్త, చిత్రా, విశాఖా – అజవీధీ
9. పూర్వాషాఢ, ఉత్తరాషాడా – వైశ్వానరవీధీ

క్రాంతి వృత్తమునకు చెందిన ఉత్తర భాగము నందు 42 అంశల అంతరిక్షము ధర్మ శాస్త్ర పురాణాదులందు వర్ణింపబడిన "దేవయాన" మార్గము అయి ఉన్నది. ఈ

మార్గమునకు ముందే సప్తర్షి మండల స్థితి కలదు. సప్తర్షి మండలము ఉత్తరీయ ధృవము నుండి 24 అంశల అంతరము నందు పరిభ్రమించు చున్నది.

వృష్ఠి (వర్ష) – విద్యా సంబంధీ నిమిత్త శాస్త్రము నందు ప్రవేశించుటకు పూర్వము గ్రహా, నక్షత్రాదుల స్థితిని గురించి తెలుసుకొనుట ఎంతో ఆవశ్యకము.

ఈ పుస్తకము నాచే వ్రాయబడిన "పర్జన్యశాస్త్రము" యొక్క ఒక భాగము. దీనికి పేరు "కాదంబినీ" అనబడినది. అనగా "మేఘమాలా". ఇది నిమిత్త శాస్త్రము. (పం.మధుసూదన శర్మా ఓఝూ గారు)

"అష్టమాస ధృతం గర్భం భాస్కరస్య గభస్తిభిః
రసం సర్వసముద్రాణాం ద్యౌః ప్రసూతే రసాయనమ్" ॥ ఇతి (వాల్మీకి)

ప్రకృతిని పరీక్షించే ఏ శ్రద్దేయ ఆచార్య చరణులు సిద్ధాంతమును నిశ్చితము గావించిరో, వారి నిర్దిష్ఠ మార్గమున పయనించుట వలన మనుష్యులు తమ అభీష్టమును శీఘ్రమే పొందగలరు. అందువలన గ్రంథ కారులు (పం. మధుసూదన ఓఝూ గారు) వృష్ఠి విద్యాకు సంబంధించిన ఆచార్యులు శివ, బృహస్పతి, గర్గ, వసిష్ఠ, కాశ్యప, భృగు, సహదేవ, వరాహమిహిర మరియు పరాశర ప్రభృతులను స్మరణ గావించుచుండిరి.

వృష్ఠి యోనిః

అగ్నౌ ప్రస్థాహుతిః సమ్యగాదిత్య ముపతిష్ఠతే ।
ఆదిత్యాజ్జాయతే వృష్ఠి వృష్ఠే రన్నం తతః ప్రజాః ॥ (మను)

'మాస' శబ్ధమునకు గల అర్థము చంద్రమా. చంద్రుడు పూర్ణ కళలతో వికసించిన తిథి పూర్ణ మాసము, పౌర్ణమి గాని మాసము అనగా నెల పూర్తి అయినదని కాదు.

వాయువు మూడు రకములు. 1. భావక; 2. స్థాపక; 3. జ్ఞాపక. మొదటి వాయువు వలన మేఘములు ఏర్పడును. రెండవదాని వలన మేఘములు ఆకాశము నందు నిలిచి ఉండును. మూడవ దాని వలన వర్షము కురిసే జ్ఞానము కలుగును.

ఆకాశ, నక్షత్ర, గ్రహముల యోగముచే ఏ మేఘములు ఉత్పన్నము చెందునో, ఆ మేఘములను 'బ్రహ్మజ' అందురు.

కేతువు నందు రకములు - (1) చలకేతుః; (2) జలకేతుః; (3) ఊర్మిః; (4) శీత-కేతవః (5) భటకేతుః ; (6) భవకేతుః; (7) ఔద్దాలకః; (8) శ్వేతకేతుః; (9) కకేతుశ్చ; (10) పద్మకేతుః; (11) కాశ్యపః; శ్వేతకేతు; (12) ఆవర్తకేతుః; (13) రశ్మికేతుః; (14) వాసాకేతుః; (15) కుముదకేతుః; (16) కపాల కిరణః; (17) మణికేతుః; (18) కలికిరణః రౌద్రకేతుః (కిరణః); (19) సంవర్తకేతుః; (20) ధృవ కేతుః; (21) అమృతజాః

దుష్టకేతు ఫలమ్. ఇతి కేతవః

రాహువు పృథివికి సంబంధించిన ఏ తమోమయీ ఛాయా కలదో అదే రాహువు అయి ఉన్నది.

పంతొమ్మిది (19) జాతులకు చెందిన ఒక వెయ్యి కేతువుల సంఖ్యా క్రమము పట్టికలో ఇవ్వబడినది.

నెంబరు	పేరు	సంఖ్యా	నెం.	పేరు	సంఖ్యా
1.	కిరణకేతు	25	11.	కనక	60
2.	ఆగ్నేయ	25	12.	విచక	65
3.	మృత్యుద	25	13.	అరుణ	77
4.	పార్థివ	22	14.	విశ్వరూప	120
5.	సౌమ్య	3	15.	గణక	8
6.	బ్రహ్మదండ	1	16.	బ్రహ్మజ	204
7.	విసర్పక	84	17.	కంక	32
8.	తస్కర	51	18.	కబంధ	96
9.	కౌంకుమ	60	19.	విపుల	9
10.	కీలక	33			**1000**

వర్షమును సూచించే నిమిత్త శకునములు పార్థివ, అంతరిక్ష, దివ్య మరియు మిశ్ర అని నాలుగు రకములు.

ధను, మీన, కన్యా, మిధున మరియు వృషభరాశి యందు శని ఉన్నచో దుష్ట మనియు, తులా, వృశ్చిక రాశులందున్నచో అతి దుష్టమనియు అందురు.

రుద్రయామళ నామక గ్రంథము ననుసరించి భరణీమరియు శ్రవణ నక్షత్రమందు శని ప్రవేశించినచో వర్షము కలుగదు.

వేదజ వృష్టి తెలుసుకొనుటకు సముద్ర, తుంబురు, కాల, పాత, సంఘట్ట మరియు నాడీ – ఈ ఆరింటిని చక్రవేద అందురు.

నిమిత్త శాస్త్రము నందు నిష్ణాత మనుష్యుడు నిమిత్త జ్ఞాన రూప మూడవ నేత్రముచే త్రినేత్ర అయి మహాదేవుని మాదిరిగా సర్వత్ర సమాధరణీయమగుచుండును.

------ :o: ------

మత్స్యదేశము జయపుర ప్రాంత సగభాగము

(3) ఆత్మ సంస్కార కల్పము నందు అంతర్గత గ్రంథములు ఈవిధముగా కలవు.

1. శుద్ధి విజ్ఞాన పంజికా
2. ధర్మ విజ్ఞాన పంజికా
3. వ్రత పంజికా
4. వ్యవహార వ్యవస్థాపికా

వీటి యందు అయిదు, అయిదు గ్రంథములు కలవు
20+3+23= అంతర్గత గ్రంథములు కలవు.
వీనికి నామ నిర్దేశము జరుగలేదు

5. శ్రాద్ధ పరిష్కార – మూడు గ్రంథములు .
6. పితృ సమీక్షా
7. అశౌచ పంజికా
8. ధర్మ పరీక్షా పంజికా

1. పితృసమీక్ష :- ఈ గ్రంథము నందు పితృత్వము యొక్క వైజ్ఞానిక వివేచన గావించబడినది. మరియు పితరుల యందలి భేదములు తెల్పబడినవి. ప్రకరణాగతముగ శ్రాద్ధ విషయము కూడ సంక్షిప్తముగ తెలియజేయబడినది. ఈ గ్రంథ సంపాదనము పం. నవల కిషోర్ శర్మా కాంకర్‌జీ ద్వారా గావించబడినది. మరియు ప్రకాశనము 1937 ఆంగ్ల సం॥ము నందు జరిగినది. 1991 ఆంగ్ల సం॥మున పం. దేవదత్తజీ చతుర్వేదీ గారి ద్వారా గావించబడి భాషాటీకా (తాత్పర్య) సహితముగ పం. మధుసూదన ఓఝా శోధ ప్రక్రోష్ఠ, సంస్కృత విభాగము, జోద్‌పుర్ విశ్వ విద్యాలయము, జోద్‌పుర్ నుండి మరల ప్రకాశితమయినది. దీని సంపాదనము డా.ఎ.ఎస్.రామనాథన్ మరియు డా. పద్మధర పాఠక్ గారు గావించిరి.

విషయ సూచీ

"ధర్మస్య తత్త్వం నిహితం గుహాయామ్", "ధర్మస్య సూక్ష్మాగతిః"

1. బ్రహ్మ సుబ్రహ్మణోర్యోగాదాత్మ ప్రాణ పశుభిస్త్రైధాతవ్యః ప్రజాపతిః
2. అమృత సత్య యజ్ఞ భేదాదాత్మ త్రైవిధ్యమ్.
3. మనోమయ ప్రాణ గర్భిణే వాగేవైతదమృతం నామాక్షరం బ్రహ్మ
4. అక్షరాదేవ త్రయీ విద్యా పూర్వికా సర్వవిధా సృష్టిః
5. అక్షరస్య పురుషత్వ నిరుక్తిః
6. ఋషి మంత్ర నామ్నోః ప్రణవాచోర్యజుః శబ్దః ।
7. యజుర్బ్రహ్మ సంబంధినామగ్నీ సోమీయాణాం భావానాం బ్రహ్మ సత్యత్వమ్
8. సుబ్రహ్మ సంబంధి నామగ్నీ సోమీయాణాం భావానాం దేవ సత్యత్వమ్
9. బ్రహ్మ సత్య దేవ సత్యా రబ్ధానాం జీవ శరీరాణామ్ ఋషి పితృ దేవ మయత్వమ్
10. బ్రహ్మ సత్య దేవ సత్యారబ్ధానాం జీవానాం బ్రహ్మదైవ భేదాత్ సంస్కార దైవవిధ్యమ్.
11. లోక భేదాత్ త్రిధా భిన్నానాం పితౄణాం ప్రకృతి భేదాత్ పునస్త్రివిధ్యమ్
12. ఋత సత్య భేదాభ్యాం పితృసృడ్ బ్రహ్మణోర్ద్వైరూప్యమ్
13. ఋత సత్యమయస్యత్వేకస్యైవాక్షరస్య వృత్తి భేదేన త్రైవిద్యాత్ త్ర్యక్షర హృదయత్వమ్
14. ఋత వశాత్ సత్యేనాభిప్రధినామక భావద్వయోపపత్తిః
15. ఋత సత్య రూపయోః సోమాగ్నో రక్షరవైశేష్యాద్ వైలక్షణ్యమ్
    – యజుః యత్ వాయుః ప్రాణాః ఋషి ః
    జూ ఆకాశః వాక్ మంత్రః
16. అగ్ని రూప త్రైవిధ్యమ్ । సోమరూపత్రైవిద్యమ్
17. అగ్నీసోమాభ్యాం సయుగ్భ్యాం సృష్టి విశేష సిద్ధం రూపం యమః
18. అగ్ని యమ సోమానాం పితృదేవత్వమ్
19. యామ్యస్యైక విద్యాదాగ్నేయ సౌమ్యయోస్తు త్రైవిద్యాత్ పితౄణాం సాప్త విద్యమ్

20. అగ్నీ సోమయోః పితృదేవయోర్జాబాలోక్తా స్వరూపనిరుక్తిః
21. వసు రుద్రాదిత్య భేదా దర్కాగ్ని త్రైవిద్యే వసుభేదాః ।
22. రుద్ర భేదాః
23. ఆదిత్య భేదాః
24. వివస్వదాదిత్య ప్రజని తేషు మనుయమ మృత్యుషు మను నిరుక్తిః
25. యమ నిరుక్తిః
26. సోమ నిరుక్తిః
27. అగ్నియమ సోమానాం పితృభిః సహయోగిత్వమ్
28. దేవజనకానాం పితౄణాం ఋషి జనితత్వమ్
29. అధ సప్త విధానాం దివ్య పితౄణాం నిరుక్తి ప్రారంభః
30. అధ ఋతు పితౄణాం నిరుక్తి ప్రారంభః
31. అధ ప్రేత పితౄణాం నిరుక్తి ప్రారంభః । పార్వణాః ప్రేతపితరః పార్వణాః
32. ప్రేత పితౄణాం విజ్ఞానమ్
33. గోత్ర సంతానః
34. సపిండీకరణమ్
35. శ్రాద్ధమ్
36. గయా పిండదానము

పితృ సమీక్షా గ్రంథము నందలి కొన్ని విషయములు

అచింత్య శక్తిని, అమేయమును మోపన యోగ్యము గావించిన కారణముగ 'మాయా' అందురు.

హృదయ మందలి మను ప్రాణముచే గ్రథితమై (బంధింపబడి) వ్యాన వాయువు ప్రాణాపాన గతి ప్రవర్తకమయి వైశ్వానర అగ్నిని ఉత్పన్నము గావించును. దీని బలముచే ప్రాణి జీవించును. మను ప్రాణము విశేషముగ మనుష్యనందు ఉండుటచే 'మనుజ' అనబడెను.

యమ ప్రాణమునకు పదునాలుగు (14) భేదములు కలవు. మృత్యువు వాని యందు ఒకటి అయి ఉన్నది. అన్న సోమము అయిదు ప్రకారములుగ కలదు. (1) రాజా; (2) వాజః; (3) గ్రహః; (4) పశు మరియు (5) హవిః

రాజా నామక సోమముతో రాజసూయము, వాజతో వాజపేయము, గ్రహతో సవయాగము, పశుతో పశుయాగము మరియు హవితో ఇష్టియాగము చేయబడుచున్నది.

పదార్థముల యందలి భూతాసక్తి వలన ముక్తి లభించదు.

ఈ లోకములోనికి తిరిగి వచ్చే ఏ మార్గము కలదో, దాని నిరూపణ కూడ ప్రాచీన ఉపనిషత్తులందు "పంచాగ్ని విద్యా" అను పేరుతో గావించబడినది.

స్త్రీ సంగీ గృహస్థుని శుక్రము స్త్రీ శరీరము లోనికి పోయి క్షీణించును. ఎందుచేతననగా వారు అథోరేతస్సులయి ఉండిరి. మనస్వీ, యోగి, యతి చింతన శీలురయి, నిరంతర ఆత్మ చింతన యందు ఉండుటచే వారి రేతస్సు ఊర్ధ్వగామియై మస్తిష్కము నందు ఉండును. సపిండీకరణము నందు ఆరు తరముల వారి అంశములు క్రింద పుత్రుల లోనికి రాగా, ఏడవ తరము పితరుడు ఊర్ధ్వ గామియై మోక్షము పొందును.

గయ యందు శ్రాద్ధము చేయుట వలన అసంగజాతికి చెందిన 'గయ' నామక విశిష్ట ప్రాణి బలముచే భూతాత్మా ఏదయితే తన కర్మ బంధనములందు బంధింపబడి ఉన్నదో, అది ఆ బంధనము నందు విడిపోయి 'ముక్తి' ని పొందుచున్నది. గయా శ్రాద్ధ రూప ఈ పితృఋణమోచన కర్మ అన్నిటి కంటె శ్రేష్ఠము అయినది.

సర్వధర్మోపపన్నం నిరుక్తమ్ । నిర్ధర్మకమనిరుక్తమ్

అమృతసత్య యజ్ఞ భేదాదాత్మ త్రైవిద్యమ్ – ప్రకృతి రోహిత్య పురుష కైవల్య లక్షణ విశుద్ధాత్మ అమృతము.

కంపన రూప బలము యొక్క ఘనతయే ప్రాణము అనబడును. వేద విజ్ఞాన అనుశీలన గావించుట వలన **ఋషి ఋణము** నుండి ముక్తి లభించు చున్నది. జీవన కాలము నందు ప్రతి దినము యజ్ఞము చేయు చుండుట వలన **దేవతల ఋణము** తీరు చున్నది. (ఇక్కడ యజ్ఞము యొక్క అర్థము అగ్ని హోత్రము అనియే గాక, విజ్ఞాన సంబంధ వ్యాపకతా విషయముల ప్రసంగము కూడ జ్ఞాన యజ్ఞము) సంతానోత్పత్తి ద్వారా పితరుల ఋణము నుండి ముక్తి లభించుచున్నది. బ్రహ్మ సముద్భూత బ్రాహ్మణ అని బ్రాహ్మణ శబ్దమునకు అర్థము. బ్రహ్మ సంస్కారములతో సంస్కృతుడయిన మానవుడు ఋషి సమానుడై ఋషి తత్త్వము పొందును.

బర్మా శబ్దము బ్రహ్మ నుండి ఏర్పడినది.

ఆత్మ పోషణార్థము ఆహారము తీసుకువచ్చే ప్రాణము 'హరి' జగత్తునందు అన్నిటికి ఇస్తూ, అన్నిటి నుంచీ తీసుకుంటూ ఉండే తత్త్వము 'ఆదదానాయంతి' అను వ్యుత్పత్తిచే 'ఆదిత్య' అనబడుచున్నది.

యముని యొక్క నిర్వచనము

వివస్వాన్ రూప ప్రాణ గర్భము నందు ప్రవిష్టమయిన విశ్వామిత్ర నామక బృహతీ రూప ఇంద్ర ప్రాణము ఎప్పుడు సమ్మిళితము అగుచున్నదో, అప్పుడు మను ప్రాణము సంపన్నము అగుచున్నది. దానియందు ప్రవేశించిన అగ్ని 'యమ' అగుచున్నది. ఇదే విధముగా, మృత్యువు వరుణ రూపము అయి ఉన్నది. అది ఎప్పుడయితే దాని యందు ప్రవిష్ట మగుచున్నదో (ప్రవేశించు చున్నదో) అప్పుడు దాని పేరు మృత్యువు అగుచున్నది. కార్య రూపము నందు ఇంద్ర, అగ్ని మరియు వరుణ ఈ మూడును భిన్న భిన్నములయినవి. వీటి అన్నిటి యందు వివస్వాన్ నామక ప్రాణము సమాన రూపముతో ఉండుటచే వీటన్నింటినీ 'వైవస్వత' అందురు. వాని యందు యమకు వైవస్వత భావము తాండ్యశ్రుతి యందు (1/5/18) "యమం వైవస్వతమ్" అని తెల్పబడి 'యమ' కు వివస్వాన్ నుండి ఉత్పత్తి స్పష్టముగా తెలియజేయబడినది.

స్మృతి యందు 14 రకముల 'యమ' చెప్పబడినది :-

యమ ప్రాణము పదునాలుగు రకములు :-

1. ధర్మరాజ, 2. యమ, 3. మృత్యు, 4. సర్వభూతక్షయ, 5. అంతక, 6. కాల, 7. వైవస్వత, 8. వ్రధ్న, 9. పరమేష్ఠీ, 10. వృకోదర, 11. నీల, 12. ఔదుంబర, 13. చిత్ర మరియు 14. చిత్రగుప్త. ఇవి యముని రూపములుగా తెల్పబడినవి. ఇవి అన్నియు వాయు రూపము అయి ఉన్నవి. మరియు అగ్ని యందు అయ్యే ప్రాకృతిక సోమము యొక్క ఆహుతి ఏదయితే జీవన ప్రవాహ సంపాదికము అయి ఉన్నదో, దానిని ఆ ప్రవాహమును నిలిపి వేయుచున్నది.

అగ్ని, యమ, సోమ, తత్త్వములకు పితరులతో సహా యోగము కలదు.

సప్త దివ్య పితరులు :-

1. భృగు ప్రాణ ప్రధానత కలిగిన అగ్నిష్వాత్త నామక పితరులు.
2. అంగిరాప్రాణ ప్రధానత కలిగిన బర్హిషద్ పితరులు.
3. సోమసద పితరులు అత్రి వర్గమునకు చెందినవారు.
4. హవిర్భుక్ నామక పితరులు అంగిరస మరియు పౌలహ అనువారు.
5. ఆజ్యమును త్రాగే పౌలస్త్య, కర్ధములు.
6. సోమమును త్రాగే (గ్రహించే) కావ్య, వైరాజ పితరులు
7. సుకాలీ వాశిష్ట అనబడువారు.

పార్వాణ పితరులు నాందీముఖులకు అధోభాగమున ఉండి, పర్వకాలము అనగా అమావాస్య మొదలయిన సమయమున సమాహుతమయి ఇవ్వబడిన హవిష్యాదులను గ్రహించుదురు.

తనువు నుంచి ఉత్పన్నము చెందుట వలన 'తనయుడు'. పితృ ఋణ మోచనము నాలుగు విధములు - (1) ప్రజారూప సంతానోత్పత్తి గావించుట (వివాహ మర్యాదతో);

(2) సపిండీకరణము – మరణించిన తరువాత చేసే ద్వాదశాహ. (అనగా పన్నెండు రోజుల కర్మలు. 13వ రోజు శుద్ధి); (3) శ్రాద్ధ ప్రక్రియ; (4) గయాపిండదానము.

"శ్రతోహీదం ధాన మతః శ్రద్ధాశబ్దః" – శ్రతయనగా సత్య భావము.

భూతాత్మకు ఆధారమయిన నవీన మహాన్ ఆత్మ ఏదయితే కలదో. దాని ఉద్ధరణకు గయ యందు పింద దానము చెప్పబడినది. మహాన్ ఆత్మతో బంధము తెగి, భూతాత్మ నిరాధార మగును. అది కర్మ బంధనమును త్యజించి విముక్తి పొందును. కర్మలచే జనించిన కర్మ పిండము కూడ క్షీణించును.

ఎవరికి పుత్రులు ఉండరో, వారికి ఏదో ఒక ప్రయత్నము ద్వారా పుత్రులను ఉత్పన్నము గావించవలెను. (అనగా దత్తక, మానస) పుత్రులు. పిండదాన మరియు జలదాన రూప కర్మ కొరకు మరియు మరణాంతరము నామ సంకీర్తన కొరకు పుత్రోత్పత్తి ఆవశ్యకము అయి ఉన్నది.

ఇతి మధుసూదన విద్యావాచస్పతి ప్రనీత 'పితృసమీక్షా' సంపూర్ణా!

2. అశౌచ – పంజికా :– ఈ గ్రంథము నందు పది (10) అధ్యాయములు కలవు. వాని యందు 'అశౌచ' మన్నది ఏ వస్తువయి ఉన్నది. కుటుంబ సభ్యులకు మాత్రమే ఎందుకు ప్రాప్తించు చున్నది. ఎవరెవరికి ఎంతెంత ఉంటుంది మరియు నియత దినములే (కొన్ని రోజులు మాత్రమే) ఎందుకు ఉంటుంది? మొదలగు విషయములు తెల్పబడినవి. సాపిండ్యమును వైజ్ఞానిక రీతిలో వివరించడమయినది. జన్మ అశౌచము, మృతాశౌచము మాత్రమే కాకుండా ఇతర దోషముల వలన కలిగే అశౌచము కూడ ప్రతిపాదన చేయబడినది. అశౌచ నిమిత్తము ఉపస్థితమయినప్పటికీ (అశౌచము వచ్చినప్పటికీ) ఎటువంటి వ్యక్తులకు అశౌచము ఉండదు, దీని నిరూపణ కలదు. అశౌచ విషయము నందు ఎన్నో విషయములు తెలియజేయుచూ, వానికి అక్కడక్కడ మాన చిత్రములు మరియు కోష్ఠముల ద్వారా ప్రదర్శించబడినవి. ఈ గ్రంథ ప్రథమావృత్తి విక్రమ సం॥ము

1975 నందు అనగా 1918 ఆంగ్ల సం॥ము నందు అయినది. ప్రకాశనము పం.శ్రీ సూర్య నారాయణ ఆచార్య గారు గావించిరి. ద్వితీయా వృత్తి విక్రమ సం॥ము 2008 అనగా 1951 ఆంగ్ల సం॥ము నందు స్వామి సురజనదాస్ గారి సంపాదకత్వము నందు అయినది. గ్రంథ ప్రకాశనము పం. ప్రద్యుమ్న శర్మా ఓఝా గారు గావించిరి.

3. ధర్మ పరీక్షా పంజికా :– ఈ లఘు గ్రంథము నందు సూక్ష్మ రూపముతో సంస్కృత మరియు హిందీ భాషలందు ధర్మ విషయములను గురించి తెలియజేయబడెను. దీని సంపాదనము మరియు ప్రకాశనము పం.ప్రద్యుమ్న శర్మా ఓఝా గారే 1948 ఆంగ్ల సం॥ము నందు గావించిరి.

గ్రంథ విషయములు :–

విద్యావాచస్పతి శ్రీ మన్మధుసూదన శర్మణా ।
పరీక్షా పంజికా ద్వారా ధర్మ తత్త్వం సమీక్షతే ॥

మూలం ఫలం స్వరూపం చ విభక్తిం చ నియామకమ్ ।
యాథా తద్యేన విజ్ఞాయ ధర్మ కుర్యాత్ పరీక్షితమ్ ॥

1. మేల రహస్యము :– జ్ఞానానుగృహీతా ఫలవతీక్రియా ధర్మమూలమ్. జ్ఞానం వేదః అనుగ్రహస్తాదాత్మ్యమ్.

2. ఫలరహస్యము, 3. స్వరూప రహస్యము, 4. విభక్తి రహస్యము, 5. నియామక రహస్యము.

ధర్మము యొక్క వాస్తవిక స్వరూపము సంస్కారము. సంస్కారము అనగా దోషములను తొలగించి మంచి గుణములను ఆధనముగావించే ప్రక్రియ. స్థూల, సూక్ష్మ, కారణ శరీరములు మూడునూ సంస్కరింపబడవలసి ఉన్నది. సంస్కారముల ముఖ్య ఉద్దేశ్యము ఆత్మా. అన్ని సంస్కారములు ఆత్మ సంస్కారములు మరియు ఆత్మ యొక్క ధర్మములు అయి ఉన్నవి. ఇవి రెండు రకములు.

1. ప్రవృత్తి మార్గ ధర్మములు – మూడు శరీరములకు చెందిన ధర్మములు

2. నివృత్తి మార్గ ధర్మములు – ఆత్మను పరమాత్మతో సంబంధము కుదుర్చుటకు గాను ఎన్ని దోషములు ఉన్నవో అన్నిటిని నివృత్తి చేసే ధర్మములు.

ఒకే పరమాత్మా వికాసము శుద్ధ సత్త్వము మరియు మలిన సత్త్వ రూప దోష కారణముచే రెండు రూపములందు భాసించు చున్నది. దాని ద్వారా ఒక దానిని పరమాత్మా, మరొక దానిని జీవాత్మ అందురు. ఒకే దానిని రెండుగా రూపములందు చూపించే ఆవరణ శక్తి పై ఉండడం అవిద్యా దోషము అయి ఉన్నది. దానిని నివృత్తి గావించుట వలన జీవాత్మా మరియు పరమాత్మాలు రెండునూ తమ అసలు స్వరూపము నందు ఒకటిగానే కనపడతాయి.

జీవాత్మ సంస్కారము క్రియా సంబంధమయినది. పరమాత్మా సంస్కారము జ్ఞాన సంబంధమయినది.

పాపము తొమ్మిది (9) విధములుగ కలదు. కావున ప్రాయశ్చిత్తము కూడ తొమ్మిది (9) రకములు అయి ఉన్నది. దైవ సంస్కార సంబంధము కారణ శరీరముతో కలదు. బ్రహ్మ సంస్కారముల సంబంధము సూక్ష్మ శరీరముతో కలదు. శుద్ధి సంస్కారముల సంబంధము విశేషించి స్థూల శరీరముతో కలదు.

నివృత్తి మార్గ సంస్కారములకు అధికారి యగుటకు విద్యా మరియు వ్రతము యొక్క ఆవశ్యకత కలదు. మరియు వ్రతము రెండు ప్రకారములుగ కలదు. 1. ఉపాసనావ్రతము, 2. తపోవ్రతము. విశ్వము నందలి వస్తువులలో అన్నిటియందు, విశేషించి విభూతి యోగములో తెల్పిన విధముగా కొన్నిటిలోఅధికముగాను పరమాత్మ భాసించు చుండుటచే – మనుష్యులలో బ్రాహ్మణ మరియు రాజా; పశువులలో గోవు, పక్షుల యందు గరుఢ, వృక్షములందు పిప్పల (రావి, అశ్వత్థ), గుల్మము లందు తులసి, గ్రాసము (గడ్డి) యందు కుశ (దర్భ), నదులందు గంగా. ఈవిధముగా అన్నియు ఈశ్వరుని అనేక రూపములు అయి ఉన్నవి.

4. పరిశిష్టానుగ్రహ – దీని యందు అయిదు అంతర్గత గ్రంథములు కలవు.

1. కౌషీతకోపనిషద్; 2. ఐతరేయోపనిషత్; 3. ప్రత్యన్త ప్రస్థాన మీమాంసా; 4. వేద ధర్మ వ్యాఖ్యాన; 5. వేదార్థభ్రమ నివారణ (హిందీభాషా)

<u>1. కౌషీతకోపనిషత్తు – 2. ఐతరేయోపనిషత్తు:–</u>

ఈ ప్రాచీన గ్రంథములు ఉత్తమ ప్రకారముగ సంపాదితము గావించబడినవి. దాని వలన వీని అర్థము చక్కగా తెలియగలదు.

కౌషితక – బ్రాహ్మణోపనిషత్ :–

కర్మ ప్రకరణాధార భూతస్య బ్రహ్మ ప్రకరణస్య దశగ్రంధాః

అధర్వవేదే – పిప్పలాదశాఖీయోపనిషదః।
శౌనక శాఖీయోపనిషదః।

ఋగ్వేదే – కౌషీతకీయోపనిషత్
ఐతరేయోపనిషత్

యజుర్వేద – మైత్రాయిణీయోపనిషత్
తైత్తరీయోపనిషత్
శ్వేతాశ్వతరోపనిషత్
వాజసనేయోపనిషత్

సామవేదే – తలవకారోపనిషత్
తాండ్యోపనిషత్

బ్రహ్మ విద్యా ప్రకరణ భూతే కౌషీతకోపనిషద్ గ్రంథే చత్వారో అధ్యాయాః

పర్యంక విద్యాధ్యాయే – దహరపుండరీకాఖ్యస్య బ్రహ్మలోకస్యనిరుక్తిః
తత్రగమనోపాయ భూతః శుక్లగతి సంజ్ఞోఽర్చిమార్గః।

ప్రాణ విద్యాధ్యాయే – అయాచిత గ్రామోపలాభ – ధనోపలాభోపాయోపాసనాః
। వశీకరణోపాయోపాసనా ।
నిత్యాగ్నిహోత్ర పాసనా ।
ఉత్కర్షలాభోపాయోపాసనా ।
దైనిక సంధ్యోపాసనా, మాసిక సంధ్యోపాసనా ।
స్త్రీ పుత్రాశీర్వాదోపాసనా ।
దైవ పరిమర విద్యా (శత్రు నిగ్రహోపాయోపాసనా)
ప్రాణ నిశ్శ్రేయసాదానమ్
పితా పుత్రీయం సంప్రదానమ్

ఇంద్రియ విద్యాధ్యాయే – ఇంద్ర పదార్థ విజ్ఞానావశ్యకతా, తత్స్వరూపకథనమ్, ప్రజ్ఞాత్మక ప్రాణానామేక భూయస్త్వయ్ । ప్రాణప్రాధాన్యమ్ ప్రజ్ఞా – ప్రాణయోరైక్య సమర్థనం. ప్రాణే సర్వాప్తిశ్చ । ప్రజ్ఞా మాత్రా– భూతమాత్రయో రన్యోన్యావినాభావ నిరుక్తిః ।
భూతమాత్రాణాం ప్రజ్ఞా మాత్రాసు, తాసాంచ ప్రాణే2నుస్యూతత్త్వమ్।

బ్రహ్మ విద్యాధ్యాయే – అజాత శత్రోః కాశీరాజస్య బాలాకి మునినా బ్రహ్మ తత్త్వే సంవాదః
అజాత శత్రుణా యాథార్థేన బ్రహ్మ స్వరూప నిరూపణమ్॥

- కౌషీతకీ ఉపనిషత్ ప్రారభ్యతే । -

స్వర్గస్య లోకస్య ద్వారం యశ్చంద్రమాః ।

స ఏత దేవయానం పంథానమాపద్య అగ్నిలోక మాగచ్ఛతి, స వాయులోకం, స ఆదిత్య లోకం, స వరుణ లోకం, స ఇంద్రలోకం, స ప్రజాపతి లోకం, స బ్రహ్మ లోకం

బ్రహ్మ గంధః ; బ్రహ్మ రసః; బ్రహ్మ తేజః; బ్రహ్మ యశః; ప్రాణోఽబ్రహ్మ

- ఇతి హ స్మాహ కౌషీతకిః ।

అథాతో దైవః స్మరః

ఏషాగతి విద్యా । మీమాంసా

ఏషా మార్గ విద్యా । తత్ర మీమాంసా

ఏషా ఇంద్ర విద్యా । తత్ర మీమాంసా

ఏషా జీవాత్మ విద్యా । తత్ర మీమాంసా

సైషా పరమాత్మ పరా జీవాత్మ విద్యా మీమాంసితా

ఐతరేయోపనిషత్

ఏష పంథాః । ఏతత్ కర్మ । ఏతద్ బ్రహ్మ । ఏతత్ సత్యమ్ ।

అథాతో రేతసః సృష్టిః

అధాతో విభూతయో2స్యపురుషస్య ।

తద్వాఇదం బృహాతీ సహస్రం సంపన్నం

(36,000)

పరిశిష్ఠానుగ్రహ మందు పం. మధుసూదన ఓఝా వారి మరొక గ్రంథ సూచీననుసరించి తొమ్మిది గ్రంథములు కలవు. అవి

1. శాస్త్ర పరిచయము
2. వేదార్థ భ్రమనివారణ

3. వేద ధర్మవ్యాఖ్యాన పంజికా
4. ప్రత్యన్త ప్రస్థాన – మీమాంసా (సముద్ర యాత్రానిర్ణయ్)
5. గోత్ర ప్రవర – పతాకా
6. జాతి పంజికా
7. సంప్రదాయ పంజికా
8. ఇంద్ర ధ్వజోత్థాపన – పద్ధతి
9. ధర్మ తత్త్వ సమీక్షా (ధర్మ సంబంధీ వ్యాఖ్యానము)

3. ప్రత్యన్త ప్రస్థాన మీమాంసా :– (సముద్ర యాత్రా నిర్ణయ్)

ఈ గ్రంథము నందు ఏ విధమయిన విలాయత యాత్రా శాస్త్ర విరుద్ధము కాదో, దాని నిర్ణయాత్మక వివేచన కలదు. దీని సంపాదనము మరియు ప్రకాశనము శ్రీ పద్మలోచన శర్మా ఓఝా గారు 1952 ఆంగ్ల సం॥ము నందు గావించిరి.

భారత వర్షము నుండి పాశ్చాత్య దేశములు (యూరప్) వంటివి ఒక దేశము నుండి మరొక దేశమునకు సముద్రము దాటి వెళ్ళడము సనాతన ధర్మావలంబీ అనగా సనాతన (ఆర్ష) ధర్మమును అనుసరించు వారందరూ నిషేధమని (వెళ్ళరాదని) భావించుదురు. ఏ ప్రకారము విలాయత యాత్రా శాస్త్ర విరుద్ధము కాదో, ఆ విషయమును లిఖించిరి.

ఆత్మా భూమిర్భువనం పవనః పవమాన పావకౌ గగనమ్ ।
రవి రితి యస్య హి తనవో దురితా దవతాదనారతం స శివః ॥

ప్రత్యన్త దేశం వ్రజతామార్యాణాం ధర్మ రక్షిణమ్ ।
ఇయం ప్రస్థాన మీమాంసా ధర్మాధర్మౌవివేచయేత్ ॥

జయపుర రాజ ప్రధాన పండిత శ్రీ మధుసూదన ఓఝా గారి నిర్ణయానుసారము స్వీకరించబడిన దేమనగా మహారాజా తమ ఇష్టదైవము అయిన శ్రీ గోపాలజీ పటమును ముందు ఉంచుకొని యాత్ర గావింప వచ్చును అని.

4. <u>వేద ధర్మ వ్యాఖ్యానము</u> :- వేద సంబంధిత విషయములను గురించి వైజ్ఞానిక రూపముతో మహత్వపూర్ణ విమర్శ చేయబడినది. దీని యందు అయిదు భాగములు కలవు. వీనిలో ప్రథమ భాగము లండన్ నందు యూరోపియన్ విద్వానుల ముందు ఓఝా గారు 1902 సం॥ము నందు ఉపన్యసించినది. పూర్వోక్త ప్రథమ భాగమునకు చెందిన వాని గురించే ఓఝా గారి ద్వారా ద్వితీయ భాగము వ్రాయబడినది. తృతీయ భాగము యొక్క అంశము పురాణ సమీక్షా లేఖ యందు వ్రాసిరి. కొంత భాగము సంస్కృత రత్నాకరము నందు కలదు. నాల్గవ భాగము ఇప్పటి వరకూ లభించలేదు. అయిదవ భాగము 1914 ఆంగ్ల సం॥ము నందు హరిద్వార్ ఋషికుల మందు సాహిత్య సమ్మేళన అవసరమున ఓఝా గారు ప్రసంగించినది. ఈ ప్రకారము వేద ధర్మ వ్యాఖ్యానము ఎంత ఎక్కడ నుండి లభిస్తే దానిని పం. ప్రద్యుమ్న శర్మా ఓఝా గారు గ్రంథాకార రూపము నందు సంకలితము గావించిరి. ఈ గ్రంథ సంపాదన మరియు ప్రకాశనము 1952 ఆంగ్ల సం॥ము నందు శ్రీ పద్మలోచన ఓఝా గారు గావించిరి.

ప్రస్తుతము డా. దయానంద భార్గవ గారి సంపాదకత్వములో డా. సత్యప్రకాశ దుబే ద్వారా ఈ గ్రంథ అనువాదము హిందీలో గావించబడినది.

5. <u>వేదార్థ భ్రమనివారణ</u> :- వేదమును కొందరు విద్యా గ్రంథముగా భావించుదురు. మరికొందరు ధర్మ గ్రంథముగా భావించుదురు. ఈ ప్రకారము వేదము గురించి వివిధ ప్రకారముల భ్రమ ఉత్పన్నమగుచుననది. వానిని ఈ గ్రంథమునందు విశద రూపముతో స్పష్టీకరణ గావించిరి.

(5)

:: ప్రకీర్ణక గ్రంథ సాహిత్యము ::

అమృత – బ్రహ్మ – శుక్రములను మూడు ఆత్మ వివర్తములను వివరించు తత్వములను ప్రకీర్ణక అందురు.

1. సంధ్యోపాసన రహస్యము.
2. వేదాంక
3. శ్రీ మధుసూదన ఓఝా చరితామృతము
4. దర్శనములందు వేదాంత దర్శనము యొక్క ముఖ్యతా
5. శబ్ద వికృతి హేతవః
6. ప్రయత్న సాఫల్యమ్
7. గ్రంథ సందర్భ శుద్ధి
8. సంక్షిప్త పరిచయము (హిందీ భాషా)
9. ధార్మిక వివేచన
10. కాంతా వియోగ శతకము

మరికొన్ని ఇతర పుస్తకములు

1. జయపుర నరేష్ ఇంగ్లాండు యాత్రా
2. ధార్మిక విజ్ఞానము

1. వేదాంక :– పం. మధుసూదన ఓఝా గారి డబ్బయి (70) సంవత్సరముల హీరక జయంతి (Diamond Jubilee) సందర్భముగ 'సంస్కృత – రత్నాకర' యొక్క వేదాంక నామక ఏ విశేషాంకము విక్రమ సం॥ము 1993 అనగా 1936 ఆంగ్ల సం॥ము నందు ప్రకాశితమయినదో దానియందు –

1. సప్తబ్రహ్మర్షి గోత్రాణి (శ్రీ సరస్వతీ మయూర వాహినీ)
2. బ్రహ్మాశ్వత్థ ఈశ్వర ః
3. పంచ పుండీర ప్రాజాపత్య బల్మా
4. కర్మాశ్వత్థః
5. స్వర్గ థరుణమ్

ఈ అయిదు విషయములను గురించి పం. మధుసూదన ఓఝా గారు చిత్రముల ద్వారా వైజ్ఞానిక రహస్యములను తెలియ జేసిరి. ఈ అయిదు చిత్రములు వారి హస్త కౌశలము అయి ఉన్నవి. మరియు వీనియందు "స్వర్గథరుణమ్" చిత్రము లోపల "విమాన ఏష దివో మధ్య ఆస్తే" ఇత్యాదిగా ఏవయితే వ్రాయబడి ఉన్నవో, అవి పం. మధుసూదన ఓఝా గారి హస్తాక్షరము యొక్క సాధారణ నమూనా అయి ఉన్నది. ఈ అంకము నందు వారి సంక్షిప్త జీవన చరిత్ర, సంస్కృతము మరియు హిందీ భాషలందు కలదు. ఇంతే గాక, గొప్ప గొప్ప ప్రతిష్ఠిత విద్వానుల చిత్రములు మరియు వైదిక విషయములపై సార గర్భిత లేఖ కూడ వ్రాయబడినది. పృష్ఠ సంఖ్యా 270 చిత్ర సంఖ్యా 25.

2. సంక్షిప్త పరిచయము :– నివేదన శీర్షక లేఖ ప్రారంభము నందు పం. ప్రద్యుమ్న ఓఝా గారు గ్రంథముల ప్రకాశనము మొదలగు వానికి సంబంధించి వ్రాసిరి. 'వక్తవ్య' శీర్షక లేఖ యందు పం. శ్రీ బదరీనాథ్‌జీ శాస్త్రీ ఎమ్.ఎ. గారు గ్రంథముల వైజ్ఞానిక మరియు ఐతిహాసిక అన్వేషనకు చెందిన మహత్తును చూపుచూ, వాని ప్రకాశన కార్య విషయ ప్రకారమును తెలియ జేసిరి. 'సంక్షిప్త పరిచయ ' శీర్షక లేఖ యందు పం. మధుసూదన ఓఝా గారి జీవన చరిత్రను మ.మ.పం. గిరిధర శర్మా చతుర్వేది గారు సంక్షేపముగ ప్రదర్శించిరి. పం. మధుసూదన ఓఝా గారికి ఈ అలౌకిక విద్య ఏవిధముగా ప్రాప్తించినది. వారు సంవత్సరముల తరబడి కఠోర పరిశ్రమ గావించి గహన విషయముల మహత్వపూర్ణ అన్వేషణను పుస్తకాకర రూపము నందు తమ హస్తములతో లిఖించిరి. ఇత్యాది ఎన్నో సారగర్భిత విషయములు వ్రాయబడినవి. కొన్ని ముఖ్యమయిన అభినందన పత్రములు, ఏవి అయితే సమయ సమయములందు అర్పించబడినవో, అవి కూడ

ఇవ్వబడినవి. పం. మధుసూదన ఓఝా గారి చిత్రములు మరియు వారి హస్త కళా నమూనా రూపము నందు రంగుల మరియు సాధారణ చిత్రములే గాక వారి గురువు, తండ్రి మొదలగు వారి (పం. శివకుమార్ మిశ్రాగారు (గురువు), తండ్రి పం. వైద్యనాథ్ ఓఝా గారు) చిత్రములు కూడ ఇవ్వబడినవి. మరియు ఏ ఏ చక్రవర్తులతో పం.మధుసూదన ఓఝా గారికి ఘనిష్ఠ సద్భావము కలదో, వారి చిత్రములు కూడ ఇవ్వబడినవి. ఈ పుస్తక ప్రకాశన కార్యము నందు ఏ మహానుభావుల హస్తము కలదో, వారి చిత్రములు కూడ కలవు. ఈ ప్రకారము గ్రంథము అనేక రంగుల మరియు సాదా చిత్రములతో సుసజ్జితమయినది.

చివరిలో ముద్రిత మరియు అముద్రిత గ్రంథముల సూచీ పత్రము విశద వివరణ సహితముగ స్పష్టముగ పేజీలతో పాటు చూపబడినది.

పం. మధుసూదన ఓఝా గారు మరియు వారి అన్ని గ్రంథములతో దీని వలన పూర్ణ పరిచయము ప్రాప్తించగలదు. దీనిచే వారి ఉత్కట పరిశ్రమ మరియు దాని ఫల స్వరూపముగ అలౌకిక వేద రహస్యోద్ఘాటన యొక్క మహాన్ కార్యము స్పష్టముగ తెలియగలదు.

3. ధార్మిక వివేచన :- ధర్మము మరియు కర్మ యొక్క స్వరూపము, స్రోతము, సంసారము నకు గల కారణతా, సుఖ దుఃఖ ఉపలబ్ధి మొదలగు అనేక ప్రకారముల వివేచన కలదు. చివరిలో ముక్తి మరియు ముక్తి సాధనములను ఎంతో స్పష్టముగా తెలియజేయబడినవి. హిందీ భాషలో ఉండుటచే ఈ గ్రంథము పరమోపయోగీ అయినది. దీనిని రచించిన వారు పం. ప్రద్యుమ్న ఓఝా గారు.

4. కాంతావియోగ శతకము :- పం. ప్రద్యుమ్న ఓఝా గారి ధర్మ పత్నీ వియోగ వర్ణన మిథిలా ముజఫర్‌పుర్ జిల్లాకు చెందిన జుజుఆడ్ గ్రామ వాసీ స్వ. పం. సోనేలాల్ ఝా సంస్కృత పద్యము లందు లిఖించిరి. మరియు దీని సంపాదనము ఆశుకవి పం. శ్రీ హరి శాస్త్రీగారు గావించిరి.

ఈ విధముగ ఇప్పటి వరకూ 56 గ్రంథములు ముద్రించబడినవి. ఇంకనూ మిగిలిన గ్రంథముల ముద్రణ కొనసాగుచున్నది.

5. సంధ్యోపాసన రహస్యము :- ఈ గ్రంథ ప్రారంభిక భాగమునందు గాయత్రీ మొదలగు వాని వైజ్ఞానిక రహస్యము ప్రతిపాదించబడినది. మహర్షి కులవైభవ గ్రంథమునకు చెందిన విశ్వామిత్ర ఋషి నిరూపణ పరక క్రోడ పత్రముల నుండి సంకలితము గావించబడినది. మరియు ఉత్తర భాగము పం.మధుసూదన ఓఝా వారి వేదాంక సమీక్షాంతర్గత తృతీయ 'ఆత్మ సంస్కార కల్ప' అవాంతర అయిదు గ్రంథముల నుండి 'శుద్ధివిజ్ఞాన పంజికా' గ్రంథము యొక్క ప్రథమ 'నిత్యాచార పంజీ" గ్రంథ ప్రకరణము విశేషమయినది. ఈ గ్రంథము నందు సంధ్యోపాసన విధి మరియు తత్ప్రతిపాదక ఋషి వచనముల సంగ్రహము కలదు. దీని సంపాదనము స్వామీ సురజనదాస్ గారు గావించిరి. ప్రకాశనము పం. ప్రద్యుమ్న శర్మా ఓఝా గారు విక్రమ సం॥ 2021 అనగా 1964 ఆంగ్ల సం॥ము నందు గావించిరి.

విశ్వామిత్ర ప్రాణ నిరూపణ

బ్రహ్మగాయత్రీ (శాండిల్య విద్యా)

సూర్య గాయత్రీ

చంద్ర గాయత్రీ

సంధ్యోపాసన వలన ఆయుష్షు, ఆరోగ్యము, బ్రహ్మ వర్చస్సు (తేజస్సు) వృద్ధి చెందును. రాక్షసులు గాయత్రీ అభిమంత్రిత జలము ద్వారా శాంతించుదురు.

6. శ్రీ మధుసూదన ఓఝా చరితామృతము :- మ.మ. పం. గిరిధర శర్మా చతుర్వేదీ గారి ద్వారా లిఖించబడిన ఈ పుస్తకము నందు విద్యావాచస్పతి పం. మధుసూదన ఓఝా గారి జీవన చరిత్రము ఇవ్వబడినది. ఈ జీవన చరిత్రమును రాజస్థాన్ పత్రిక ద్వారా ప్రకాశితము గావించబడినది.

7. దర్శనములందు వేదాంత దర్శనముల ముఖ్యతా :– పూజ్య పం. మధుసూదన ఓఝా గారి ద్వారా హిందీ లో వ్రాయబడిన ఈ నిబంధనమును కళ్యాణ్‌కు చెందిన ప్రాచీన అంకముల నుండి సంకలితము గావించడము అయినది.

8. శబ్ద వికృతి హేతవ :– దీనిని సంస్కృత రత్నాకరము యొక్క ప్రాచీన అంకముల నుండి సంకలితము గావించడమయినది.

9. ప్రయత్న సాఫల్యము :– సంస్కృత పద్య రచనా – దీనిని సంస్కృత రత్నాకరము నుండి సంకలితము గావించడమయినది.

10. గ్రంథ సందర్భ శుద్ధి :–సంస్కృత రత్నాకరము నుండి సంకలితము గావించబడిన ఇది సంస్కృత పద్య రచనకు చెందినది.

ఇవియే గాక, కొన్ని సంబంధము కలిగిన గ్రంథములు కలవు.

1. "జయపుర నరేష్ వారి ఇంగ్లాండు యాత్రా" (హిందీ భాషా)

భూత పూర్వ జయపుర మహారాజ శ్రీ 108 శ్రీ మాధవ సింహజీ పూజ్య పం.మధుసూదన ఓఝూ వారి ఆదేశానుసారము 1902 ఆంగ్ల సం॥ము నందు ఎడ్వర్డు సప్తమ వారి రాజ్యాభిషేక సందర్భమున ధార్మిక రీత్యా పం. ఓఝూ గారిని కూడ తీసుకొని ఏ ఇంగ్లాండు యాత్రను గావించిరో మరియు నాలుగు మాసములు అక్కడ ఉండిరో, దాని పూర్తి వివరణ ఇవ్వబడినది. ఏ ఓడ యందు వారు యాత్ర గావించిరో మరియు లండన్ నందు ఏ ప్రదేశము నందు ఉండిరో మొదలగు వాని చిత్రములు కూడ ఈ గ్రంథము నందు కలవు. జయపుర రాజ్యము తరపున విక్రమ సం॥ము 1979 అనగా 1922 ఆంగ్ల సం॥ము నందు ముద్రించబడి రాజ్య సంరక్షణము నందు ఉంచబడినది.

2. ధార్మిక విజ్ఞానము

జయపుర రాజ్యాంతర్గత సంభరనివాసీ పం. శ్రీ వృద్ధిచంద్రజీ ఆచార్య విక్రమ సం॥ము 2005 నందు 1948 ఆంగ్ల సం॥ము పూజ్య పం. మధుసూదన ఓఝూ వారి వైదిక విజ్ఞాన అన్వేషణ కార్యము పై ప్రకాశనము గావించుచూ, హిందూ సంస్కృతిపై ఎంతో విశేష వివేచన వ్రాసి పం.శ్రీ ప్రద్యుమ్న ఓఝూ గారికి సమర్పించిరి.

ఆగమ రహస్య ఖండము

ఆగమ రహస్య ఖండము నందు ఆరు (6) మహాగ్రంథములు వాని యందు మరల 120 గ్రంథములు కలవు.

1.	సిద్ధాంతాగమ రహస్యము	–	14 గ్రంథములు
2.	సంహితాగమ రహస్యము	–	18 గ్రంథములు
3.	డామరాగమ రహస్యము	–	8 గ్రంథములు
4.	యామలాగమ రహస్యము	–	10 గ్రంథములు
5.	కల్పాగమ రహస్యము	–	6 గ్రంథములు
6.	తంత్రాగమ రహస్యము	–	64 గ్రంథములు
			120 గ్రంథములు

-----: ఇతి శ్రీ :------

నిగమ – ఆగమ సహిత
వేద విజ్ఞాన సర్వస్వము

రచన :

వేదశాస్త్ర రహస్యోద్ఘాటక

విద్యావాచస్పతి బిరుదాంకితులు

జయపుర ఆస్థాన పండిత మధుసూదన ఓఝా

తెలుగు అనువాదము

ఆచార్య వాసుదేవ

ముద్రణ : 2021
100 ప్రతులు ;

భక్తితో,
గ్రంథ ముద్రణ గావించిన వారు
శ్రీమత్తిరుమల వేంకట మధుసూధనాచార్యులు
ఫోన్ : 8886363553

విజ్ఞప్తి

బీహారు ప్రాంతమందలి మిథిలకు జెందిన ముజప్ఫరు పురము జిల్లా యందున్న, 'గాఢా'యను గ్రామమున పండిత శ్రీ వైద్యనాథ ఓఝా యను వారికి, క్రీ.శ. సం॥ 1866 శ్రీకృష్ణ జన్మాష్టమినాడు, మృగశిరా నక్షత్రమున మధుసూదనుడను పేర జన్మించెను. అప్పటి జయపురాస్థాన విద్వాంసుడగు తన పెద్ద తండ్రి శ్రీ రాజీవలోచనుడను నాయనకు దత్తుడై, కొంతకాలము జయపురమున జదివిన పిదప, ఆ తండ్రి గతింపగా, శ్రీ కాశీయందు సర్వతంత్ర స్వతంత్రుడగు పండిత శ్రీ శివకుమార మిశ్ర యను గురువునొద్ద 'వేదవిద్య నుద్ధరించి తీరెద'నని ప్రతిన జేసి యాయన తన ప్రతిభ కన్ని యెడల నచ్చెరువడ జదివి, తానును, సర్వతంత్ర స్వతంత్రుడై జయపురాస్థాన ప్రధమ విద్వాంసుడుగ రాజుచే స్వీకరింపబడి, యతడన్నిటం, దన యడుగుజాడల వర్తింప, నెల్లయాస్థానముల మహారాజులును దన పాండితి కబ్బురపడి యాదర గౌరవములు జూప, మహామహులనిపించుకొన్న పెక్కురు పండితులు తనకు శిష్యులుగా వైదిక విజ్ఞాన విద్యారహస్యముల నుపదేశింపుచు, దీక్షతోనే బది సంవత్సరముల పాటు, ఆధ్యాత్మిక-ఆధిదైవిక-ఆధిభౌతిక దృష్టులతో సర్వవేద పురాణేతిహాస దర్శన శాస్త్రదులందలి విజ్ఞానమంతయు గ్రోడీకరించి, సంస్కృతమున, గద్య పద్య రూపములుగా లెక్కకు రెండు వందలకు మించిన, మతరాజకీయార్థిక సాంఘిక విజ్ఞాన శాస్త్రీయ గ్రంథములను రచించెను. 1902 సం॥న, ఎడ్వర్డు పట్టాభిషేకావసరమున శ్రీ రాజావారితో లండన్ నగరమున కరిగి, అచటివారి మన్ననలంది, వారికోరికపై వేదధర్మముం గూర్చి తమ సహజ ప్రావాహిక సంస్కృత భాషలో ఆక్స్‌ఫర్డు- కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయ పండితుల యెదుట నుపన్యసించి, వారందరు నత్యంతాశ్చర్య విస్మయ చిత్తముల తన్ను గౌరవింప మన్ననలందెను.

అచటి పండితులందు ముఖ్యులు, మాక్డొనాల్డు - బెండాలు - థామసు మొదలగువారుండిరి.

1905-1906 సంవత్సరములందు, కాశీ కాంగ్రెసు, కుంభమేళావసరముల ఆస్థానాధీశులందరి యనురోధముంబట్టి, 'భారతధర్మ మహామండల' సభల యందు, వైదిక విజ్ఞాన వస్తుసమీక్షలతో జరిగిన యాయన యుపన్యాసములకు మహా పండితులును, చకితులు, ముగ్ధులునైరి. వేయేల 1936 సంవత్సరమున నాయన సప్తతి సంవత్సర మహోత్సవ సందర్భముగా, జయపూరు, 'సంస్కృత రత్నాకర' పత్రిక వెలువర్చిన ప్రత్యేకాభినందన సంచిక యందా యీవిషయము లెల్ల సువిశదములుగా నరయగలరు.

పం. మధుసూదన ఓఝా 1939 సం॥లో పరమపదించిరి. ఆయన ఏక పుత్రుడు శ్రీ ప్రద్యుమ్న ఓఝా ఇంచుమించొక యిరువది గ్రంథములను ప్రచురింప గల్గెను. భారత దేశము ఎప్పటికేని తన పురాతన జగద్గురుత్వ వైభవమునకు, ఇతిహాస విచారణకు పం. మధుసూదన ఓఝా వారి వేద విజ్ఞాన గ్రంథములకై ఘట్టకుట్టి ప్రభాత న్యాయముగా ఆశ్రయింప వలసినదే. అంత వరకు ఏమన్ననూ చీకటి చిందులాటలే, అనగా అజ్ఞాన అందకారమే మిగులునని విజ్ఞులు, పెద్దలు అందరూ అంగీకరింతురు. కానీ "మనుష్యాణాం సహస్రేషు కశ్చిత్యతతి సిద్ధయే" అన్నదేని భారత దేశమున అగపడకుండుట శోచనీయము.

ఇట్లు

అనుశ్రుత వైజ్ఞానిక

చల్లా కృష్ణమూర్తి శాస్త్రి

ఆధునిక కాలమున జయపుర్ రాజస్థాన్ పత్రిక తరపున సంపాదకులు శ్రీమాన్ కపూర్ చంద్ కులేశ్ గారు పం. మధుసూదన ఓఝా గారి వేద విజ్ఞాన గ్రంథములను వారి శిష్యుల ద్వారా హిందీ అనువాదము గావించి ప్రచురించుట ఎంతో అభినందించదగిన విషయము. ఆంధ్ర దేశము నందు పశ్చిమ గోదావరి జిల్లా, దొడ్డిపట్ల సమీపమున గల మట్లపాలెము గ్రామమునకు జెందిన అనుశ్రుత వైజ్ఞానిక బ్రహ్మశ్రీ చల్లా కృష్ణమూర్తి శాస్త్రి గారు పం. మధుసూదన ఓఝా వారి దక్షిణాదికి జెందిన ఏకైక శిష్యులు శ్రీవారి వేద విజ్ఞానమును ఆంధ్రులకు దెలియజేయుటకై మూలానువాదము తోడను తత్త్వవివరణముల తోడనూ (1) గీతా విజ్ఞానము (5 భాగములు) (2) బ్రహ్మవిజ్ఞాన పరిచయము (3) ఈశావాస్య విజ్ఞానము (4) సాంగ వేద విజ్ఞానము (5) దేవదేవతాసుర యక్ష గంధర్వ రాక్షస విజ్ఞానము (6) పితృ సమీక్షా (7) ఆత్మ బ్రహ్మకర్మ విజ్ఞానము (8) కర్మయోగ విజ్ఞానము (9) వర్ణాశ్రమ సంస్కార విజ్ఞానము (10) గీతాచార్య విజ్ఞానము (11) బ్రహ్మ విజ్ఞానము ఇత్యాది గ్రంథములను రచించిరి.

ప్రతి మనిషి జన్మ మృత్యు రహస్యములను తెలుసుకొనుటకు శాశ్వతమైన శాంతి ఆనందమును పొందుటకు సమాజ శాంతికి, ప్రపంచ శాంతికి వేద విజ్ఞాన గ్రంథముల పరిశోధనము, భాద్యతా యుతమైన ధర్మాచరణమే శరణ్యము తప్ప మరొక మార్గము లేదని పెద్దలు శాస్త్రయుక్తముగా తెలియ జేసిరి.

ఇట్లు

భవదీయుడు

ఆచార్య వాసుదేవ



నిగమ విద్య

(1) బ్రహ్మ విజ్ఞానము

(3) పురాణ సమీక్షా

(4) వేదాంగ సమీక్షా

ఆగమ విద్య

(1) సిద్ధాంతాగమ రహస్యమ్

(2) సంహితాగమ రహస్యమ్

(3) డామరాగమ రహస్యమ్

(4) యామలాగమ రహస్యమ్

(5) కల్పాంగమ రహస్యమ్

(6) తంత్రాగమ రహస్యమ్